నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com


సంపుటి 11 | సంచిక 94

సోమవారం | 29 జనవరి 2018 | హైదరాబాద్ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, శుక్ల పక్ష తిథి : త్రయోదశి రా.12.30, ఆరుద్ర రా.9.56, వర్జ్యం ఉ.7.24 నుంచి 8.52 వరకు
రాహుకాలం: ఉ.7.30 నుంచి 9.00 వరకు; దుర్ముహూర్తం: మ.12.24 నుంచి 1.12 వరకు, తిరిగి మ.2.46 నుంచి 3.34 వరకు సూర్యోదయం : ఉ.6.53 గం; సూర్యాస్తమయం: సా. 6.06 గం.



ఆస్ట్రేలియా ఓపెన్ విజేత ఫెదరర్

20వ గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను గెలుచుకున్న స్విస్ దిగ్గజం

- క్రొయేషియాకు చెందిన మారిన్ సిలిచ్‌పై పోరాడి గెలిచిన రోజర్ ఫెదరర్
- ఐదు సెట్లు సాగిన పోరాటం
- 6-2, 6-7(5/7), 6-3, 3-6, 6-1తో గెలిచిన ఫెదరర్
- ట్రోఫీని అందుకున్న తరువాత ఫెదరర్ భావోద్వేగం
- తానో దిగ్గజం చేతిలో ఓడిపోయానన్న సిలిచ్
- ఫెదరర్ ఖాతాలోకి ఆరో ఆస్ట్రేలియన్ ఓపెన్

వివరాలు 12లో



జయదేవ్ ఉనద్కట్‌కు జాక్‌పాట్

ఐపిఎల్ వేలంలో రూ.11.20 కోట్లకు ఆర్ఆర్ సొంతం

- ఈ సీజన్‌లో అత్యధిక రేట్ పొందిన రెండో ఆటగాడుగా రికార్డు
- ఉనద్కట్ కోసం పోటీపడ్డ ఫ్రాంచైజీలు
- ముంబై, రాజస్థాన్ మధ్య సాగిన వేలం పోరు
- అత్యధిక ధరకు అమ్ముడుపోయిన ఆటగాడు బెన్ స్టోక్స్
- రాజస్థాన్ రాయల్స్ పరమైన ఉనద్కట్
- రెండో రోజు సాగిన ఐపీఎల్ 11వ సీజన్ ఆటగాళ్ల వేలం
- అమ్ముడుపోని పలువురు ప్లేయర్స్

వివరాలు 12లో

తిరుగులేని నారీ శక్తి



- మహిళలకు ప్రోత్సాహమిస్తాం
- మహిళలే మహారాణులు
- అవార్డుల విషయంలో ఎవరి సిఫార్సులూ చూడను
- అవార్డులు వాటంతట అవే వెతుక్కుంటూ వస్తాయి: నరేంద్ర మోడీ
- సేవ చేసేవారిని అవార్డులు వెతుక్కుంటూ వస్తాయి
- పద్మ పురస్కారాలను పారదర్శకం చేశాం
- అవినీతి మాజీ సీఎంలు జైళ్లలో ఉన్నారు
- 'మన్ కీ బాత్'లో ప్రధాని

న్యూఢిల్లీ : గడచిన మూడు సంవత్సరాలుగా 'పద్మ' పురస్కారాల ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకం చేశామని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. ఆదివారం ఆకాశవాణి మాధ్యమంగా 'మన్ కీ బాత్'లో ప్రసంగించిన మోడీ ప్రజలకు సేవ చేసే వ్యక్తులకు ఎవరి సిఫార్సులూ అవసరం లేకుండానే అవార్డులు వెతుక్కుంటూ వస్తాయని అన్నారు. ఈ సంవత్సరం పద్మ అవార్డులను చూసిన వారు ఎవరైనా ఈ విష యాన్ని అంగీకరించాల్సిందేనని అన్నారు. చాలా మంది సామాన్యులకు అవార్డులను దగ్గర చేశామని అన్నారు. పేర్లతో సంబంధం లేకుండా వారు చేసిన సేవలను చూసి మాత్రమే విజేతలను ఎంపిక చేశామని మోడీ తెలిపారు. కేరళలోని లక్ష్మీ కుట్టిని జ్ఞాపకం చేసుకుంటూ, ఓ చిన్న గుడిసెలో ఉండే ఆమె అడవుల్లోని 500 రకాల మొక్కలను గుర్తు పెట్టుకుని, వాటితో ఔషధాలు తయారు చేస్తున్నదని, ఆమెను గత ప్రభుత్వాలు గుర్తించలేకపోవడం సిగ్గు చేటని అన్నారు. ఇండియాలో నారీ శక్తి అపారమని, ఎన్నో రంగాల్లో మహిళలు తమ సత్తాను చాటుతున్నారని తెలిపారు. మహిళలను ప్రోత్సహిస్తే, వారు రాణించలేని రంగం ఏదీ లేదని తెలిపారు. మంగళవారం (30న) మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించుకోనున్నామని గుర్తు చేసిన ఆయన గాంధీ చూపిన స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని పిలుపు ఇచ్చారు. రిపబ్లిక్ దినోత్సవం నాడు భారత పదాతి దళాలు, ముఖ్యంగా బీఎస్ఎఫ్ జవాన్లను, యువ మహిళా రక్తం నిండిన సీమా భవానీ కంటింజంట్‌ను చూస్తుంటే తనకెంతో గర్వంగా అనిపించిందని తెలిపారు. నాసా ఆస్ట్రోనాట్ కల్పనా చావ్లాకు నివాళులు అర్పిస్తూ ప్రారంభమైన ఆయన ప్రసంగం, పలు అంశాలను స్పృశిస్తూ, 2018 సంవత్సరం ప్రతి ఒక్కరికీ మంచి చేయాలని కోరడంతో ముగిసింది. అవినీతికి పాల్పడిన వారు, నేరం రుజువైన మాజీ ముఖ్యమంత్రులు ప్రస్తుతం జైళ్లలో మగ్గుతున్నారని బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్

మిగతా 6లో

రాజకీయాలు చేయట్లేదు

- నేను రాజకీయ నాయకుడిని కాదు
- స్వేచ్ఛ పేరుతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడకూడదు
- సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్



విజయవాడ, సూర్య బ్యూరో : దేశంలోని పౌరులందరికి సమానత్వం వర్తింపచేయాలన్నది మన రాజ్యాం గంలోని కీలక అంశమని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జాస్తి చల మేశ్వర్ అన్నారు. విజయవా డలోని సిద్దార్థ కళాశాల అధ్వర్యంలో జరిగిన కంఠంనేని రవీంద్రరావు స్మారక ఉపన్యాసనికి ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యారు. రాజ్యంగంలోని రాజ్యాంగ ధర్మం, పౌరసమాజం అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా చలమేశ్వర్ మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్కరు అన్ని రకాలుగా సమానత్వం సాధించాలనేది రాజ్యంగ లక్ష్యమని.. అయితే మన దేశంలో ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. ఎన్నికల్లో డబ్బు కీలక అంశం కావడం, వారసత్వ రాజకీయాలు, అవినీతి పెరిగిపోయిన నేపథ్యంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. తనను ఒక రాజకీయ చెందినవాడిగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయమూర్తిగా పదవి చేపట్టిన వెంటనే రాజకీయాలతో సంబంధాలు వదులుకున్నానని స్పష్టం చేశారు. భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో ఏం మాట్లాడినా చెల్లుబాటు అవుతుందనుకోవడం సరికాదన్నారు.

బడ్జెట్ సమావేశాలకు ఆటంకాలు వద్దు



ఢిల్లీలో పార్లమెంట్ అఖిల పక్ష సమావేశం

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి అనంత్ కుమార్ అధ్యక్షతన ప్రారంభమైన అఖిల పక్ష సమావేశం జరిగింది. సోమవారం నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల నిర్వహణంపై సమవేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ,

మిగతా 6లో

10 రోజుల్లో విస్తరణ

ఫిబ్రవరి తొలి వారంలో కొత్త మంత్రులు

- ముహూర్తం ఫిబ్రవరి ఫస్ట్‌వీక్
- కేబినెట్‌లో మహిళకు ఛాన్స్..!
- ఎన్నికల కేబినెట్ ఏర్పాటుకు రంగం సిద్ధం
- ఒకరిద్దరికి ఉద్వాసన
- ఉద్వాసన అయినవారికి రాజ్యసభ సీటు
- గులాబి దళపతి నిర్ణయం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై గులాబిదళపతి ప్రత్యేక దృష్టిసారించారు. ఫిబ్రవరి ఫస్ట్‌వీక్‌లో తెలంగాణ మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ తప్పదా? అధికారులు, మంత్రులు, సందర్శకులు ఇలా.. సచివాలయంలో ఏ నలుగురిని కలిసినా ఇప్పుడు ఈ అంశంపైనే హాట్‌హాట్‌గా చర్చ సాగుతోంది. ఈ చర్చలో వాస్తవం ఎంత? ఎన్నికల వేళ సీఎం కేసీఆర్ మంత్రివర్గాన్ని సరికొత్తగా కూర్చు తారా? ఎన్నికల కేబినెట్ ఏర్పాటు చేస్తారా? ఎవరికి ఉద్వాసన చెప్పను న్నారు? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాదిలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కేబినెట్‌ను ఏర్పాటు చేసి ముందుకు వెళ్తారని సర్వత్రా వినిపిస్తున్నది. ఫిబ్రవరి ఫస్ట్‌వీక్‌లో తెలంగాణలో కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేస్తారంటూ సచివాలయం వర్గాల్లో హాట్‌హాట్ చర్చ సాగుతోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రివర్గంలో ఎవరికి ఉద్వాసన చెప్పనున్నారు..? దానికి కారణాలేంటి..? కొత్తగా ఎవరిని తీసుకోనున్నారు..? ఈ అంశాలపై విస్తృత చర్చ సాగుతోంది.

2014 జూన్ 2న కొలువుదీరిన రాష్ట్ర క్యాబినెట్: ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో.. 2014 జూన్ రెండున.. రాష్ట్ర క్యాబినెట్ కొలువుదీరింది. కొంత కాలానికి కడియం శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, లక్ష్మారెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, తలసాని శ్రీనివాస యాదవ్‌లను కొత్తగా మంత్రివర్గంలోకి తీసుకున్నారు. అనంతరం, ఓ నలుగురైదుగురు మంత్రుల శాఖలు మార్చడం తప్ప.. కేబినెట్‌లోకి కొత్తగా ఎవరినీ తీసుకోలేదు.

కేబినెట్‌లో మహిళలు లేకపోవడంపై విమర్శలు : అయితే మొదటి నుంచి కేబినెట్‌లో మహిళలు లేకపోవడం విమర్శలకు తావిచ్చింది. నిజామాబాద్ ఎంపీ, కేసీఆర్ కుమార్తె కవిత, తనయుడు రాష్ట్ర మంత్రి కేటీఆర్ కూడా కొన్నిసార్లు ఈ లోపాన్ని ఎత్తి చూపారు. ముఖ్యమంత్రి అందరికీ న్యాయం చేస్తారంటూ చెప్పుకొచ్చారు. పునర్వస్థీకరణలో మహిళలకు స్థానం కల్పించే అవకాశం ఉందన్న ప్రచారం ఉపందుకుంది. మంత్రివర్గ

మిగతా 6లో




సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

మేడారం జాతరకు గుర్తింపు

త్వరలో ఉత్తర్వులన్న బండారు దత్తాత్రేయ

- ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది
- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అధిక నిధులు
- కాంగ్రెస్ ఓబిసి బిల్లుకై జాతీయ స్థాయిలో ఒత్తిడి తేవాలి
- రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని సరిగా అమలు చేయాలి
- 24 గంటల విద్యుత్ నినాదం కాకూడదు
- ప్రభుత్వం 506, 507 సెక్షన్లను అమలు చేయడం బాధాకరం
- ఇది ప్రజల గొంతు నొక్కడమే : బండారు దత్తాత్రేయ



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : మేడారం జాతరను జాతీయ ఉత్సవంగా గుర్తించే అంశంపై కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ తెలిపారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేడారం జాతరకు కేంద్ర

మిగతా 6లో

అంతే ఇంతే!



ఎవరు ప్యాకేజీ ఎక్కువగా ఇస్తే వాళ్ల ఏజెంటేమో!

నవ్యాంధ్రకు చంద్రగ్రహణం



- ఆంధ్రప్రదేశ్‌కు చంద్రగ్రహణం పట్టింది
- ప్రజా సంకల్ప యాత్రలో వై.ఎస్.జగన్ ధ్వజం
- నెల్లూరుపై బాబుకు ప్రేమ లేదు
- అందుకే విభజన హామీలో దుగ్గరాజపట్నం పోర్టు ఉన్నా వాటిని వద్దన్నారు బాబు
- కానీ తొమ్మిదేళ్లలో బాబు చేయని కృష్ణపట్నం పోర్టును వైఎస్సార్ ఐదేళ్లలో చేసి చూపారు
- వైఎస్సార్ స్థానికులకే ఉద్యోగాలు వచ్చేలా చేశారు
- కానీ బాబు వచ్చాక పరిస్థితి పూర్తిగా మారింది

(గూడురు నుంచి సూర్య పొలిటికల్ బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : దుగ్గరాజపట్నం పోర్టు వద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రప్రభుత్వానికి లేఖ రాశారని, ఆంధ్రప్రదేశ్‌కు చంద్రగ్రహణం పట్టిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రజాసంకల్పయాత్రలో నెల్లూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న ఆయన గూడురు కోర్టు సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. "అన్నా నీకు తోడుగా ఉన్నామంటూ అడుగులో అడుగు వేస్తూ వస్తున్నారు. ఆత్మీయతను చూపిస్తున్నారు. మీ అందరి ప్రేమానురాగాలకు ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మకు, ప్రతి అవ్వకు ప్రతి తాతకు, ప్రతి సోదరునికి ప్రతి స్నేహితునికి ముందుగా చేతులు జోడించి శిరస్సు వంచి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. గూడురు

మిగతా 6లో

రాష్ట్రానికి రూ. 2500 కోట్లు

- లాలూ గ్రూప్‌తో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం
- యూఏఈ బీఆర్ శెట్టి గ్రూపుతో ఒప్పందం
- మెగా షాపింగ్‌మాల్, ఫుడ్‌ప్రాసెసింగ్ ప్లాంట్
- 6వేల మందికి ఉపాధి : మంత్రి కేటీఆర్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: పెట్టుబడులే లక్ష్యంగా విదేశీ పర్యటన కొనసాగిస్తున్న రాష్ట్ర పురపాలక, పరిశ్రమలు, ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆదివారంనాడు భారీ పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ నిర్మాణ సంస్థలతో భారీ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. రాష్ట్ర పరిశ్రమలశాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్‌తో అరబ్‌దేశాల్లో

మిగతా 6లో

సూర్య
హైదరాబాద్
సోమవారం
29 జనవరి 2018

సమస్యల అధ్యయనానికి హాస్టళ్ల సందర్శన

హైదరాబాద్, మేజర్‌న్యూస్: వికలాంగుల వసతి గృహాల్లో సమస్యలు తెలుసుకోవడానికి రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి నగరంలోని చంపాపేట వికలాంగుల హాస్టల్‌ను సందర్శించారు. ఆదివారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల వసతి గృహాల్లో నిద్రపోవడం ద్వారా సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేస్తానని చెప్పారు. చంపాపేట నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. నేటి నుంచి వచ్చే నెల 15వరకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లోని హాస్టళ్లలో నిద్రపోతామని, తద్వారా ఆయా వసతి గృహాల్లోని సమస్యలను తెలుసుకొని నివేదిక రూపంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సమర్పిస్తామని చెప్పారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వికలాంగుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన వికలాంగుల హక్కు చట్టం ద్వారా కొత్తగా 14 రకాల వారిని వికలాంగులుగా గుర్తించడంతోపాటు, మొత్తంగా 21 రకాల వారు ఈ జాబితాలోకి వచ్చారన్నారు. దీంతో రాష్ట్రంలో వికలాంగుల జనాభా దాదాపు 20 లక్షలకు చేరిందని వివరించారు. వీరిలో 5 లక్షల మందికి ఆసరా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.1500 పింఛన్ చెల్లిస్తోందన్నారు. వికలాంగులను సకలాంగులు పెండ్లి చేసుకొంటే గతంలో ఇచ్చే రూ.50వేల ప్రోత్సాహకాన్ని కేసీఆర్ రూ. లక్షకు పెంచారని వెల్లడించారు. వికలాంగుల మెస్ చార్జీలను రూ.850 నుంచి రూ.1500కు పెంచడం జరిగిందని పేర్కొన్నారు. వికలాంగుల వసతిగృహాల్లో నిద్రలో భాగంగా 29న సాగర్ రింగ్ రోడ్డులోని వికలాంగుల హాస్టల్ నిద్ర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరిమెళ్ల బాబురావు, తెలంగాణ జాగృతి వికలాంగుల రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, వెంకటేశ్ పాల్గొన్నారు.

పవన్ పయనమెటు!

- ప్రజలు ఆయన మాటలు నమ్ముతారా
- పరిటాల కుటుంబంతో భేటీపై ఉత్కంఠ
- వ్యూహం మార్చిన జనసేనాని
- నేడు ధర్మవరంలో చేనేత కార్మికులతో భేటీ
- హిందూపురంలో కార్యకర్తలతో సమావేశం



(అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి): 'నవ్యాంధ్రలో జనసేనాని రాజకీయ పర్యటనపై జోరుగా చర్చసాగుతోంది. ఎన్నికల్లో ఎవరితో పొత్తు ఉంటుందో పక్కనపెడితే ఆయన ప్రసంగాలను విన్న జనం చెవులు కొరుక్కుంటున్నారు. మొన్నటివరకు తెలంగాణకు నా రక్తం ధారపోస్తానన్న పవన్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురంలో కరువు సమస్య తీరేవరకు పోరాటం చేస్తానని, జీవిత కాలం ప్రజాక్షేత్రంలోనే ఉంటానని ఇస్తున్న హామీలను ప్రజలను నమ్ముతారా ? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పవన్ పర్యటనలో భాగంగా అధికార పార్టీకి చెందిన మంత్రితో భేటీ కావడం చర్చనీయాంశంగా మారింది. జనసేన పార్టీ పెట్టిన తర్వాత పవన్ కల్యాణ్ ఓ జిల్లాలో మూడు రోజుల పాటు పర్యటించిన సందర్భాలు లేవు. పైగా బహిరంగ సభల్లో ప్రసంగించేందుకే ఎక్కువ సమయం కేటాయించేవారు. కానీ అంతపురం జల్లా పర్యటనలో పవన్ వ్యూహం మార్చారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకునేందుకు రాయలసీమ పర్యటకు వచ్చినట్లు పవన్ తెలిపారు. ఏపీలోని సమస్యలపై ప్రధానికి నివేదిక ఇస్తామని అన్నారు. విభజనవల్ల నష్టపోయిన రాయలసీమను ఆదుకోవాలని ఆయన కోరారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా మంత్రి పరిటాల సునీత ఇంటికి వెళ్లారు. అనంతరం జిల్లా కరువు, ఇరిగేషన్ సమస్యలపై మంత్రితో చర్చించారు. జిల్లా సమస్యలను మంత్రిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా పర్యటనలో ఉన్న జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కదిరి లక్ష్మినరసింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడ స్థానికులతో మాట్లాడారు. మధ్యాహ్నం 2-30 గంటలకు హనుమాన్ జంక్షన్‌లో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సాయంత్రం పుట్టపర్తి చేరుకుని సత్యసాయి మందిరం, మంచినీటి పథకం, ఆస్పత్రిని సందర్శించి రాత్రికి పుట్టపర్తిలోనే బస చేశారు. సోమవారం ఉదయం పవన్ ధర్మవరం చేరుకుని చేనేత కార్మికులతో మాట్లాడతారు. ఆ తర్వాత హిందూపురంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. అక్కడి నుంచి చిక్‌బళ్లాపూర్ చేరుకుని హైదరాబాద్ పయనమవుతారు.

మంత్రి పరిటాల సునీతతో పవన్ భేటీ: చలోరే చలోరే చల్ యాత్రలో భాగంగా అనంతపురం పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్ ఆదివారం ఉదయం ఏపీ మంత్రి పరిటాల సునీత ఇంటికి వెళ్లారు. ఆయనకు మంత్రి పరిటాల సునీత, ఆమె కుమారుడు శ్రీరామ్ ఎదురెళ్లి ఘనస్వాగతం పలికారు. పరిటాల కుటుంబ సభ్యులతో కలిసి పవన్ అల్పాహారం తీసుకున్నారు. అనంతరం మంత్రి పరిటాల సునీతతో పవన్ భేటీ అయ్యారు. అనంతపురంలోని సమస్యలపై ఈ భేటీలో చర్చించారు. అయితే రాజకీయంగా ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. అందరినీ కలుపుకుని కరువును పారద్రోలేందుకు కృషి చేస్తానన్నారు. అందులో భాగంగానే ఈ భేటీ జరిగిందని జనసేన వర్గాలు చెబుతున్నాయి.

మంత్రిని ఎందుకు కలిశానంటే: అనంతపురం జిల్లా పర్యటనలో ఉన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఏపీ మంత్రి పరిటాల సునీత ఇంటికి వెళ్లారు. అనంత సమస్యలపై ఈ భేటీలో చర్చించారు. అయితే రాజకీయంగా ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. రాయలసీమ కరువుసమస్యలపై అధ్యాయనం, నివేదిక కోసం ప్రజా ప్రతినిధులతో భేటీ అవుతున్నానని పవన్ వివరించారు. అందరినీ కలుపుకుని కరువును పారద్రోలేందుకు కృషి చేస్తామని చెప్పారు. అనంతపురంలో సమస్యలు అర్థం చేసుకోడానికి పరిటాల కుటుంబాన్ని కలిశానని పవన్ చెప్పారు. ప్రజాభీష్టం మేరకు ముందుకు వెళతానని అన్నారు. ఎన్నికల సమయంలో పొత్తుల గురించి మాట్లాడతానని అన్నారు. వ్యక్తిగతంగా తనకు ఎవరితోనూ ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన అన్నారు. అందరినీ కలుపుకుని ముందుకు వెళతానని పవన్ స్పష్టం చేశారు. ఏపీకి కేంద్రం ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వలేదో ప్రజలకు అర్థమయ్యేలా వివరించాల్సిన అవసరం ఉందని పవన్ అభిప్రాయపడ్డారు. పవన్‌కు మంత్రి పరిటాల ఎదురెళ్లి స్వాగతం పలికారు. అనంతరం పవన్ అక్కడే అల్పాహారం తీసుకున్నారు. అనంతరం జిల్లా సమస్యలపై పవన్ మంత్రితో చర్చించారు. రాయలసీమ అంటే తనకు ప్రత్యేకమైన అభిమానమని, ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా వెనక్కి వెళ్లనని, ఆఖరి శ్వాస వరకు రాయలసీమ అభివృద్ధికి పనిచేస్తానని చెప్పారు. ఏపీ సమస్యల కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధమని పవన్ స్పష్టం చేశారు. అవసరమైతే ప్రధాని మోదీని కలుస్తానని చెప్పారు. దళారీ వ్యవస్థతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

ఆయన ఎవరికీ గుండు కొట్టించలేదు: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు దివంగత నేత పరిటాల రవి గుండుకొట్టించారని వస్తున్న వార్తలపై మంత్రి పరిటాల సునీత తాజాగా స్పందించారు. ఆదివారం ఉదయం పవన్- పరిటాల కుటుంబం భేటీ అనంతరం ఆమె మాట్లాడుతూ గుండుపై ఎట్టకేలకు మరోసారి స్పష్టత ఇచ్చారు. మేము కూడా పేపర్లు, టీవీల్లో చూడటం, బయట యూత్ మాట్లాడుతుంటే వినడమే తప్ప మా ఆయన ఎవరికీ గుండు కొట్టించలేదు. అసలు గుండు కొట్టించే వ్యక్తి పరిటాల రవి కానే కాదు. ప్రతి ఒక్కరికీ ఆయన సపోర్టు చేసే వ్యక్తేగానీ ఎవర్నీ ఇబ్బంది పెట్టే వ్యక్తి కాదు. ఇవాళ జరిగిన భేటీలో పవన్‌ను మీడియా ప్రతినిధులు ఈ విషయం గురించి అడిగారు. ఆయన నవ్వేసి ఊరుకున్నారు. పరిటాల రవిని పవన్ ఎప్పుడూ చూడలేదు. ఎవరో ఏదో అనుకుంటున్నారని, రూమర్స్ వస్తున్నాయని మనం సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. కాగా కొద్దిరోజుల క్రితం ఇదే వ్యవహారంపై పవన్ స్పందిస్తూ తాను సినిమాలతో విసిగిపోయి గుండుకొట్టించుకున్నానని అప్పుడు తనకు పరిటాల రవి ఎవరో తెలియదని పవన్ స్పష్టం చేశారు. అంతేకాకుండా తాజాగా పరిటాల కుటుంబీకులు ఇదే విషయాన్ని చెప్పారు.

ప్యాకేజీల వారీగా అంచనాలు పరిశీలించండి

పీఏసీ చైర్‌పర్సన్ గీతారెడ్డికి ఎమ్మెల్యే భట్టి లేఖ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల విషయంలో ప్యాకేజీల వారీగా అంచనాలను పరిశీలించాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ , ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క కోరారు. ఈ మేరకు పీఏసీ చైర్‌పర్సన్ గీతారెడ్డిని కలిసి శనివారం ఆయన ఒక లేఖ సమర్పించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయంలో చేపట్టిన బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టు, దుమ్ముగూడెం రాజీవ్‌గాంధీ సాగర్, దుమ్ముగూడెం ఇందిరాగాంధీసాగర్‌లని లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రస్తుత ప్రభుత్వం బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు పేరు కాళేశ్వరంగా, అలాగే ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దుమ్ముగూడెం ప్రాజెక్టులను సీతారామ ప్రాజెక్టులుగా పేరు మార్చారన్నారు. పేరు మార్చడంతో పాటు రాష్ట్రంలో రూ.38,500 కోట్లతో పూర్తయ్యే అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు అంచనాలను రూ.80,000 కోట్లకు పెంచారని, రూ.1500 కోట్లతో పూర్తయ్యే ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్ దుమ్ముగూడెం ప్రాజెక్టు అంచనాలను రూ.10,000 కోట్లకు పెంచారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం తెలంగాణ ప్రభుత్వం 22వేల కోట్లు వాణిజ్యబ్యాంకుల ద్వారా రుణం సేకరించిందన్నారు. శాసనసభ ప్రజా పద్దుల కమిటీ చైర్మెన్‌గా ప్రాజెక్టులలో ప్యాకేజీల వారీగా జరిగిని టెండర్ల విధానాన్ని పరిశీలించాలని కోరారు. అలాగే వాణిజ్య బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాన్ని ఏ విధంగా చెల్లిస్తారన్న విషయంపై ఆరా తీసి, ఆ సమాచారాన్ని అందజేయాలని భట్టివిక్రమార్క లేఖ ద్వారా కోరారు. అలాగే, ఆయా ప్రాజెక్టుల పేర్లను కాళేశ్వరం, సీతారామగా మార్చారని, ఇందుకుగల కారణాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

24 గంటల కరెంట్ ఇవ్వమని అడిగిందెవరు?

మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రైతులకు 24 గంటల కరెంట్ కావాలని ఎవరు అడిగారని కాంగ్రెస్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. ఇప్పుడు 12 గంటల కరెంటు మాత్రమూ చాలని ఎవరు తీర్మానం చేయమన్నారని టీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. కరీంనగర్ జడ్పీ సమావేశంలో ఈమేరకు తీర్మానం చేయడం చూస్తుంటే ప్రభుత్వ అనాలోచిత విధానాలకు అద్దంపడుతుందన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న మంత్రి ఈటల రాజేందర్ తీర్మానం చేయమనడం చూస్తుంటే, ఏం సూచిస్తుందని అడిగారు. నిధులు, విధుల విషయంలో చర్చించకుండా, ప్రజాసమస్యలపై చర్చించకుండా మొక్కుబడి సమావేశం నిర్వహించారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో విమర్శిస్తే కేసులు పెడతామంటే భయపడమని చెప్పారు. కేసీఆర్ దొంగ, అవినీతిపరుడని తప్పకుండా విమర్శిస్తామని హెచ్చరించారు.

శ్రీనివాస్ హత్యపై టీఆర్ఎస్ నేతలది తప్పుడు ప్రచారం

ఏఐసీసీ కార్యదర్శి వీహెచ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నల్గొండ మున్సిపల్ చైర్మన్ భర్త, కాంగ్రెస్‌పార్టీ నాయకుడు బొడ్డేపల్లి శ్రీనివాస్ హత్యపై కర్నె ప్రభాకర్, గాదరి కిషోర్ అసత్య ప్రచారం చేస్తున్నారని ఏఐసీసీ కార్యదర్శి వీ.హన్మంతరావు మండిపడ్డారు. నల్గొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని విమర్శిస్తేనే టిఆర్ ఎస్ లో చేరమని శ్రీనివాస్ పై వీరేశం ఒత్తిడి తెచ్చారని అన్నారు. దానికి ససేమిరా అన్నందుకే శ్రీనివాస్‌ను హత్య చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గురుస్వాములను కూడా చంపుతారా? అంటూ ప్రశ్నించిన ఆయన, బొడ్డేపల్లి శ్రీనివాస్ అయ్యప్ప భక్తుడని పేర్కొన్నారు. గురుస్వామి పాపం ఊరికే పోదని, అయ్యప్ప పాము మీ మెడకు పట్టుకుంటుందని శాపనార్థలు పెట్టారు. ఈ పాపం కేసీఆర్ కుటుంబ సభ్యులకు ఖచ్చితంగా తగులుతుందని వీహెచ్ అన్నారు. డిజిపికి పది రోజులు గడువిస్తున్నామని, విచారణలో నిగ్గు తేల్చాలన్నారు. లేదంటే సీబీఐ కి అప్పగించాలని డిమాండ్ చేశారు.

విచారణ సరిగ్గా జరిపించకపోతే కేసీఆర్ ప్రభుత్వం పడిపోతుందని హెచ్చరించారు. నక్రేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను వెంటనే అరెస్టు చేయాలని వీహెచ్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేకు ఒక రూల్, నయీమ్ కు మరొక రూలా అని ప్రశ్నించిన వీహెచ్, తెలంగాణలోని బీసీ లందరూ కేసీఆర్‌కు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కాళేశ్వరం పేరు మార్చి అంచనాలను 35వేల కోట్ల నుంచి 80 వేల కోట్లకు పెంచారన్నారు. అంచనాలు ఏవిదంగా పెరిగాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని తేల్చిన తర్వాతే కాళేశ్వరం సందర్శిస్తానని అన్నారు. పిసిసి నుంచి సరైన సమాచారం అందక పోవటం వల్లే దానం, రాపోలు ఆనంద భాస్కర్ గవర్నర్ ఎట్ హోమ్ కార్యక్రమమానికి వెళ్లారని చెప్పారు. దీనిపై పిసిసిని వివరణ కోరతానని అన్నారు.

అమ్మవార్లను దర్శించుకున్న డిప్యూటీ సీఎం కడియం



మేడారం : ఉమ్మడి వరంగల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ నేతలు, భక్త జన సందోహంతో ఆదివారం మేడారం జాతర సందడి, సందడిగా మారింది. ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి నేతృత్వంలో ఉమ్మడి జిల్లా నేతలు సమ్మక్క-సారలమ్మలను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులతో మాట్లాడి ఏర్పాట్ల గురించి ఆరా తీశారు.జంపన్నవాగు దగ్గరకు భక్తులు, జిల్లా నేతలతో కలిసి నడిచారు. అనంతరం జంపన్నవాగులో డిప్యూటీ సీఎం నడిచి వెళ్లారు. అనంతరం జిల్లా నేతలకు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. జిల్లా నేతలు, వారి కుటుంబాలంతా కలిసి విందు చేయడం, అందరిని కడియం పేరు,పేరునా పలకరించారు. ఉమ్మడి జిల్లా నేతలే కాకుండా ఎంపీలు విశ్వేశ్వర్ రెడ్డి, బాల్క సుమన్, సీతారాం నాయక్, పసునూరి దయాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీబీ పాటిల్ , ప్రభాకర్ రెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, పూట రవీందర్, ఎమ్మెల్సీ శ్రీనివాసరెడ్డి, కొండా మురళి ఎమ్మెల్యే ఆరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, శంకర్ నాయక్, కొండా సురేఖా, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జడ్పీ చైర్మన్ గద్దల పద్మ, చైర్మన్లు గుండు సుధారాణి, రాజయ్య యాదవ్, పార్టీ నేతలు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి మేడారం లో ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. రాత్రిపూట ఏర్పాట్లు, భక్తులకోసం తీసుకోవాల్సిన చర్యలపై కూడా ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు అక్కడే రాత్రి బసచేసి సౌకర్యాలను తెలుసుకున్నారు.



అనంత కరవును సమైక్యంగా ఎదుర్కోవాలనే

మంత్రి ఇంటికి వెళ్లడంపై పవన్ కళ్యాణ్ స్పష్టత



అనంతపురం, మేజర్‌న్యూస్: జిల్లా పర్యటనలో ఉన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఏపీ మంత్రి పరిటాల సునీత ఇంటికి వెళ్లారు. అనంత సమస్యలపై ఈ భేటీలో చర్చించారు. అయితే రాజ కీయంగా ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. రాయలసీమ కరువుసమస్యలపై అధ్యాయనం, నివేదిక కోసం ప్రజా ప్రతినిధులతో భేటీ అవుతున్నానని పవన్ వివరించారు. అందరినీ కలుపుకొని కరువును పారద్రోలేందుకు కృషి చేస్తామని చెప్పారు. అనంతపురంలో సమస్యలు అర్థం చేసుకోడానికి పరిటాల కుటుంబాన్ని కలిశానని పవన్ చెప్పారు. ప్రజాభీష్టం మేరకు ముందుకు వెళతానని అన్నారు. ఎన్నికల సమయంలో పొత్తుల గురించి మాట్లాడతానని అన్నారు. వ్యక్తిగతంగా తనకు ఎవరితోనూ ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన అన్నారు. అందరినీ కలునెకుని ముందుకు వెళతానని పవన్ స్పష్టం చేశారు.

ఏపీకి కేంద్రం ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వలేదో ప్రజలకు అర్థమయ్యేలా వివరించాల్సిన అవసరం ఉందని పవన్ అభిప్రాయపడ్డారు. పవన్‌కు మంత్రి పరిటాల ఎదురెళ్లి స్వాగతం పలికారు. అనంతరం పవన్ అక్కడే అల్పాహారం తీసుకున్నారు. అనంతరం జిల్లా సమస్యలపై పవన్ మంత్రితో చర్చించారు. రాయలసీమ అంటే తనకు ప్రత్యేకమైన అభిమానమని, ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా వెనక్కి వెళ్లనని, ఆఖరి శ్వాస వరకు రాయలసీమ అభివృద్ధికి పనిచేస్తానని చెప్పారు. ఏపీ సమస్యల కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధమని పవన్ స్పష్టం చేశారు. అవసరమైతే ప్రధాని మోదీని కలుస్తానని చెప్పారు. దళారీ వ్యవస్థతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

గుండు కొట్టించడం వాస్తవం కాదు : మంత్రి పరిటాల సునీత

పవన్ కళ్యాణ్‌కు తన భర్త పరిటాల రవి గుండు కొట్టించారన్న వార్తల్లో వాస్తవంలేదని మంత్రి పరిటాల సునీతా పేర్కొన్నారు. అసలు తన భర్త అలాంటి వ్యక్తికాదని పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు దివంగత నేత పరిటాల రవి గుండుకొట్టించారని వస్తున్న వార్తలపై మంత్రి పరిటాల సునీత తాజాగా స్పందించారు. ఆదివారం ఉదయం పవన్- పరిటాల కుటుంబం భేటీ అనంతరం ఆమె మాట్లాడుతూ "మేము కూడా పేపర్లు, టీవీల్లో చూడటం, బయట యూత్ మాట్లాడుతుంటే వినడమే తప్ప మా ఆయన ఎవరికీ గుండు కొట్టించలేదు. అసలు గుండు కొట్టించే వ్యక్తి పరిటాల రవి కానే కాదు. ప్రతి ఒక్కరికీ ఆయన సపోర్టు చేసే వ్యక్తేగానీ ఎవర్నీ ఇబ్బంది పెట్టే వ్యక్తి కాదు. ఇవాళ జరిగిన భేటీలో పవన్‌ను మీడియా ప్రతినిధులు ఈ విషయం గురించి అడిగారు, ఆయన నవ్వేసి ఊరుకున్నారు. పరిటాల రవిని పవన్ ఎప్పుడూ చూడలేదు. ఎవరో ఏదో అనుకుంటున్నారని, రూమర్స్ వస్తున్నాయని మనం సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు." అని మంత్రి స్పష్టం చేశారు. ఇదిలావుంటే కొద్దిరోజుల క్రితం ఇదే వ్యవహారంపై పవన్ స్పందిస్తూ తాను సినిమాలతో విసిగిపోయి గుండుకొట్టించుకున్నానని అప్పుడు తనకు పరిటాల రవి ఎవరో తెలియదని పవన్ స్పష్టం చేశారు. అంతేకాకుండా తాజాగా పరిటాల కుటుంబీకులు ఇదే విషయాన్ని చెప్పడంతో అటు పవన్ అభిమానులు, జనసేన కార్యకర్తలు, పరిటాల అభిమానులు చెప్పుకుంటున్నారు.

నాపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

విజయవాడ, సూర్య బ్యూరో : టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమ తనపై, తన కుటుంబసభ్యులపై వచ్చిన ఆరోపణలు అవాస్తవాలని అన్నారు. కొందరు వైసీపీ నేతలు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ అబ్దుల్ మస్తాన్ అనే వ్యక్తి నుంచి రవి తేజ బయోటెక్ అనే కంపెనీ డైరెక్టర్‌గా ఉన్న తన భార్య సుజాత పేరుమీద డెవలప్‌మెంట్ తీసుకున్నట్లు చెప్పారు. 12వ తేదీ, 4వ నెలలో డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ చేయించుకున్నామని బోండా ఉమ తెలిపారు. ఆ భూమి ఎవరిదనేది తమకు సంబంధంలేదని ఆయన అన్నారు. దీనికి సబంధించి సురేష్ కుమార్, మస్తాన్ మధ్య వివాదం నడుస్తుందని తెలియగానే డెవలప్‌మెంట్ కోసం తీసుకున్న అగ్రిమెంట్ 4-12-2017, డాక్యుమెంట్ నెంబర్ 12984 అని, దీనిపై వివాదం నడుస్తుందని తెలియగానే రద్దు చేసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇది కావాలని వైసీపీలో కొంతమంది వ్యక్తులు, కొన్ని మీడియా సంస్థలు ఆరోపిస్తున్నాయే తప్ప ఎటువంటి వాస్తవం లేదని బోండా ఉమ అన్నారు. డెవలప్‌మెంట్ కోసం తీసుకునేటప్పుడు అన్నీ మస్తాన్ పేరుమీదే ఉన్నాయని, లీగల్ ఒపీనియన్ తీసుకున్నామని, దీనికి సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. అన్ని వ్యవహారాలు రిజిష్టర్ డీడ్ ద్వారా జరిగాయని తెలిపారు.

- సర్పంచ్ పరోక్ష ఎన్నిక వద్దు
- చట్ట సవరణకు మందు ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలి
- నూతన చట్టంతో ధనవంతులు, భూస్వాములుకే మేలు
- పేదలకు సర్పంచ్ అయ్యే అవకాశాలను దెబ్బ తీస్తారా ?
- ప్రభుత్వం పునరాలోచించాలి, లేని పక్షంలో పారాటమే
- ప్రభుత్వ విధానం పట్ల భగ్గుమంటున్న బడుగులు

పరోక్ష ఎన్నికలతో గ్రామ స్వరాజ్యానికి గొడ్డెలి పెట్టు?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీ సర్పంచ్‌ను పరోక్ష పద్ధతిలో ఎన్నుకునేలా నూతన చట్ట సవరణ చేయాలని భావించడం పట్ల బడుగులు భగ్గుమంటున్నారు. సర్పంచ్‌ను ప్రత్యక్షంగా ఎన్నుకుంటేనా సామన్య ప్రజలు పోటీ చేసే అవకాశం ఉంది. పరోక్ష విధానం వల్ల భూస్వాములు, పెత్తందార్లకే మేలు చేసేలా ఉంది. పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి గ్రామ సర్పంచ్ ఎన్నికల విధానాన్ని మార్చి పరోక్ష పద్ధతిలో నిర్వహించాలనే ప్రతిపాదన సరి కాదని, గత ఎన్నికల మాదిరిగానే నిర్వహించాలని బడుగు నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలోనూ సర్పంచ్‌ను పరోక్ష పద్ధతిలో వార్డు సభ్యుల ద్వారా ఎన్నిక చేసేవారని, వార్డు మెంబర్లను డబ్బులు పెట్టి కొనడం, క్యాంపులు నిర్వహించడం, కిడ్నాపులు చేయడం లాంటి ఆరాచక, అక్రమ పద్ధతులకు పాల్పడేవారని, దీంతో బీసీ సంక్షేమం సంఘం అనేక పోరాటాలు చేసిన ఫలితంగా ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని ప్రవేశపెట్టించి విజయం సాధించడం జరిగింది. పరోక్ష పద్ధతిలో ఎన్నికలు జరిపితే ధనవంతులు, భూస్వాములే ఎన్నికవుతారని, గ్రామాల్లో సర్పంచ్ పదవికి పరోక్ష ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించడం సరికాదని, ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చు రేపటానికి పగలు, విద్వేషాలు రగిలి కక్షలు, వివాదాలను ప్రోత్సహించడానికి తావిచ్చినట్లు అవుందని బీసీ నేతలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నూతన నిర్ణయం వల్ల వారు ఐదేళ్ల పాటు పదవిని కాపాడుకోవడానికే సమయం సరిపోతుందని, దీంతో అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందని చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల చట్ట సవరణ చేయడానికి నియమించిన ఉపసంఘం గ్రామాల్లో పర్యటించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని సూచిస్తున్నారు. పంచాయతీల్లో ప్రత్యక్ష ఎన్నికలకు బదులు పరోక్ష ఎన్నికలు నిర్వహించాలని భావిస్తే మాత్రం అది ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చు పెట్టడానికే దారి తీస్తుందని వెల్లడిస్తున్నారు. గ్రామ సర్పంచు పదవి విలువను దెబ్బదీసే విధంగా, వార్డు మెంబర్స్ ఎన్నిక పెట్టి మెజార్టీ ఆ మెంబర్లలో ఒకరిని సర్పంచుగా ఎన్నుకునే విధంగా పరోక్ష ఎన్నిక పద్ధతి గ్రామ పంచాయతీ విలువలను దిగజారుడు తనానికి నిదర్శనంగా మారుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నూతన చట్ట రూప కల్పనపై ప్రభుత్వం పునరాలోచించాలని, పార్టీలకతీతంగా ఈ పరోక్ష ఎన్నికలను బడుగు, బలహీన వర్గాల ప్రజలంతా వ్యతిరేకించాలని, దీనిపై తాము పోరాటం చేస్తామని బీసీ సంఘాల నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.

మిత్ర ధర్మాన్ని విస్మరించలేదు

ఏపీ గనుల శాఖ మంత్రి సుజయ కృష్ణ రంగారావు



విజయనగరం, సూర్య బ్యూరో : తెలుగుదేశం పార్టీ, బీజేపీ పొత్తు విషయంలో ఆపార్టీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు చేసిన వ్యాఖ్యలపై మంత్రి సుజయ కృష్ణ రంగారావు స్పందించారు. టీడీపీ ఎక్కడా మిత్ర ధర్మాన్ని విస్మరించలేదని చెప్పారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీకి తెలుగుదేశం అన్యాయం చేయలేదని చెప్పారు. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించిన వారిని సీఎం ఉపేక్షించలేదని, పార్టీలోకి తిరిగి చేర్చుకోలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను, కేంద్రమే ఇచ్చనట్లుగా చెబుతున్నామన్నారు. మోడీ చిత్రపటాన్ని వినియోగించడం లేదన్న విమర్శలపై చర్చిస్తామని తెలిపారు. నిధులు కేంద్రానివి, అవార్డులు రాష్ట్రానికా అన్న వ్యాఖ్యలు సరికావని మంత్రి సూచించారు. రాష్ట్రంలోని కొన్ని పథకాల అమలును పరిగణనలోకి తీసుకుని అవార్డులు ఇస్తారని చెప్పారు. అంతకుముందు బీజేపీతో పొత్తు విషయంలో తాము మిత్ర ధర్మాన్ని పాటిస్తున్నామని చంద్రబాబు మీడియాతో మాట్లాడిన సంగతి తెలిసిందే. దీనిపై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ టీడీపీ మిత్ర ధర్మం పాటించడం లేదని, ప్రధాని మోడీ చిత్రపటాన్ని వినియోగించడం లేదంటూ ఆరోపించారు.

పూర్తయిన నేరస్థుల సర్వే

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణను నేరరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా పోలీసులు చేపట్టిన సమగ్ర సర్వే తుది దశకు వచ్చింది. ఇప్పటివరకూ జరిపిన పోలీసుల సర్వే ప్రకారం.. జంటనగరాల్లో దాదాపు 40 వేల మంది నేరస్థులున్నారు. వీరందరి వివరాలనూ.. జియో ట్యాగింగ్ ద్వారా కంప్యూటర్‌లో నిక్షిప్తం చేస్తున్నారు. దీనివల్ల.. భవిష్యత్తులో నేరాలు గణనీయంగా తగ్గుతాయని పోలీసులు భావిస్తున్నారు. జంటనగరాల్లో నేరస్థుల సర్వే పూర్తైంది. మొత్తం 60 పోలీసు స్టేషన్ల పరిధిలోని క్రిమినల్స్ వివరాలను పోలీసులు సేకరించారు. హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని ఐదు జోన్లలో ఈనెల 18న చేపట్టిన సర్వే వారం పాటు కొనసాగింది. హంతకులు, దోపిడీ దొంగలు, ఆస్తి దొంగలు, రౌడీషీటర్లు, సైబర్ క్రిమినల్స్, గొలుసు దొంగలు... ఇలా అందరి వివరాలు సేకరించారు.

పాత నేరస్థుల ఇల్లిల్లూ తిరిగిన పోలీసులు.. వారి నుంచి ఆధార్ కార్డులు, ప్రస్తుత ఫొటోలు సేకరించారు. వేలిముద్రలు తీసుకున్నారు. పాత, కొత్త నేరాల రికార్డులను పరిశీలించారు. తెలంగాణ పోలీసులందరికీ వీరి వివరాలు అందుబాటులో ఉండేలా.. ప్రత్యేక కాప్ యాప్‌లో వాటిని నిక్షిప్తం చేశారు. ఇకపై ఒక్క మౌస్ క్లిక్‌తో కమిషనర్ నుంచి కానిస్టేబుల్ వరకు నేరస్థులందరి సమాచారాన్నీ తెలుసుకునేందుకు ఈ యాప్ ఉపకరిస్తుంది. జంట నగరాల్లో 40 వేల మంది నేరస్థులు ఉన్నట్టు పోలీసుల సర్వేలో తేలింది. సౌత్ జోన్ పరిధిలో 11 వేల మంది నేరస్థులు ఉన్నారు. సెంట్రల్ జోన్‌లో 9 వేల మంది క్రిమినల్స్ ఉన్నట్టు లెక్కతేలింది. హైదరాబాద్‌లో ఉంటూ నగరంలోనే నేరాలు చేసేవారు 31 వేల మందిని గుర్తించారు. హైదరాబాద్‌లో ఉంటూ బయట నేరాలకు పాల్పడేవారు 9 వేల మంది ఉన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఉంటూ హైదరాబాద్‌లో నేరాలు చేసేవారు 7 వేల మంది ఉన్నారని సర్వేలో తేలింది. నగరంలో ఉంటూ ఇతర రాష్ట్రాల్లో నేరాలకు పాల్పడేవారు 3 వేల మంది ఉన్నట్టు గుర్తించారు. నేరస్థుల డెటాబేస్‌తో క్రైమ్ రేట్ తగ్గే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. నేరస్థుల సమగ్ర సర్వే ఆధారంగా ఎవరెవరు నేరాలు మానేశారో తెలుసుకునే అవకాశం కలిగింది.

గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి

- ఆరు నేలలు ముందుగానే ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం రెడీ
- ఫిబ్రవరిలోనే పంచాయతీ ఎన్నికలంటున్న సీఎం కేసీఆర్
- పంచాయితీరాజ్‌చట్ట సవరణ ఆమోదానికి త్వరలో అసెంబ్లీ సమావేశాలు
- చట్ట సరవణ ఆమోదించగానే పంచాయతీ ఎన్నికల నిర్వహణ?



హైదరాబాద్, మేజర్‌న్యూస్ గ్రామ పంచాయతీల ఎన్నికలను ఫిబ్రవరిలోనే నిర్వహిస్తామన్న ముఖ్య మంత్రి కేసీఆర్ వ్యాఖ్యలతో గ్రామాలలో అప్పుడే ఎన్ని కల సందడి మొదలైంది. ప్రత్యక్షమా, పరోక్ష విధానంలో ఎన్ని కలు నిర్వ హించాలో అనే అంశం తేల కున్నా, బరిలో ఉండాలనుకునే అభ్యర్థులు అప్పుడు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఏ పార్టీ నుంచి ఎవరెవరు బరిలో ఉంటారో, ఎవర్ని విజయావకాశాలు వరిస్తాయోనన్న దానిపై ప్రతి గ్రామంలో నల్గురు కలిసిన చోట విస్తృతంగా చర్చ జరుగుతుంది. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలకు మరో ఏడాది గడువు ఉన్నందున వీటిని ప్రభావితం చేసే పంచాయతీ ఎన్నికలను పదవీ కాలం కంటే ముందుగానే నిర్వహించే ఆలోచ నలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నట్లు తెలుస్తోంది. పంచాయతీ ఎన్నికలను పార్టీల చిహ్నంపై నిర్వహించి తెరాస పాలనపై ప్రజల తీర్పును కోరాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. పంచాయితీరాజ్ చట్ట సవరణపై విధి విధానాలను రూపొందించేందుకు మంత్రులతో కమిటీ వేశారు. సర్పంచ్‌లు జవాబుదారితనంగా ఉండే విధంగా పంచాయ తీరాజ్ చట్టాన్ని రూపొందించాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా కమిటీ ఇప్పటికే విస్తృతంగా చర్చిస్తుంది. సర్పంచ్‌లకు ఒక వైపు విధులు కట్టబెడు తూనే, మరో వైపు పని చేయని సర్పంచ్‌లను పదవి నుంచి తొలగించే విధానాన్ని అవలంభి స్తే ఏ విధంగా ఉంటుందనే అంశాన్ని ప్రభు త్వం నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ హ యాంలో 2013జూలై 31న ఉమ్మడి రాష్ట్రంలోని పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా, ఈ ఏడాది జూలై 31లో పాలకవర్గాల గడువు ముగియనుంది. అవసరా న్ని బట్టి ఆరు నెలల ముందుగానే ఎన్నికలు నిర్వహించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ఈ నేపథ్యంలోనే ముందస్తు ఎన్నికలు నిర్వహించాలని యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు ముఖ్యమంత్రి వ్యాఖ్యలతో స్పష్టమవుతోంది.

వచ్చేఫిబ్రవరిలోనే ముందస్తుగా సర్పం చ్ ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్య మంత్రి చేసిన ప్రకటనతో గ్రామాలలో అప్పుడే ఎన్నికల సందడి మొదలైం ది. గ్రామాలలోని ప్రధాన కూడ ళ్లు, చౌరస్తాలు, పది మంది కలి సే చోట ఎక్కడ చూసినా గత వారం రోజులుగా సర్పంచ్ ఎన్ని కలపైనే చర్చ జరుగుతుంది. ప్రభుత్వం పంచాయతీ ఎన్ని కల నిర్వహణకు సన్నద్ధమవుతుం డడంతో, సర్పంచ్‌గా బరిలో నిలబడా లనుకునే అభ్యర్థులు రిజర్వేషన్లపై దృష్టి సారించారు. ప్రభుత్వం రిజర్వేషన్లను ప్రస్తు తానిక యథావిధిగా కొనసాగిస్తుందా?,లేదా మారుస్తుందా అన్న దానిపై గ్రామీణ ప్రాంతాల్లో ఆసక్తికరమైన చర్చ కొనసాగుతోంది. రిజ ర్వేషన్ల అంశం కొలిక్కి వస్తే, అభ్యర్థుల ఎంపిక కొలిక్కి వస్తుందని, అన్ని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. పంచాయతీ చట్టం ఆమోదం పొందిన వెంటనే ఎన్నికలు ముంచుకొస్తాయనే భావనతో పట్టణాల్లో నివసిస్తున్న రాజకీయ నాయకులు ప్రస్తుతం ప్రతిరోజూ పల్లెల్లో నే మకాం వేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే రంగం సిద్ధం చేసుకోవడానికి ఎవ రి ప్రయత్నాలు వారు సాగిస్తున్నారు. సొంత పార్టీ లో పోటీ లేకుండా తామే పోటీ చేయడానికి అవసరమైన కసరత్తులు ప్రారంభించారు. మరికొన్ని చిన్న చిన్న గ్రామాల్లో ధన ప్రవాహంతో ఓటర్ల ను ఆకట్టుకోవడానికి ఔత్సాహిక అభ్యర్థులు ప్రయత్నా లు చేస్తున్నారు. గెలుపుకు ఎన్ని ఓట్లు కావాలి, వాటిని ఎంత పెట్టి కొనుగోలు చేయాలనే ప్రణాళికలను రూపకల్పన చేయడమే కాకుండా కార్యాచరణకు పథకాలు వేస్తున్నా రు. అయితే అసలు ఎన్నికల సంబంధించి అధికారికంగా ఎటువంటి ప్రకటన వెలవడకు న్నా, ఇప్పుడే ఇంత హడావుడి చేస్తున్న ఆశా వాహులు నోటిఫికేషన్ వెలువడితే ఇంకేత హడావుడి ఉంటుందని గ్రామస్తులు ఆశ్చర్య పోతున్నారు. ఏది ఏమైనా పంచాయతీ ఎన్నిక ల్లో గ్రామాల్లో ఓటర్ల ప్రలోభాలు, ధన, మద్య ప్రభావాలు ఊహకు అందకుండా ఉండే పరి స్థితులు ఉంటాయని పరిశీలికులు భావిస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: పల్స్ పోలియో కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగింది. తల్లిదండ్రులు ఐదేళ్లలోపు తమ చిన్నారులందరికీ పల్స్‌పోలియో చుక్కలు వేయించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లు, కేంద్రాల వద్ద బారులు తీరి నిల్చొని పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు . ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 22,768 పోలియో కేంద్రాల ద్వారా పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేసింది. ప్రయాణ ప్రాంగణాలు, రైల్వే స్టేషన్లు, ప్రధాన సెంటర్లలో వైద్యారోగ్యశాఖ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని 36,55,204 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగింది. హన్మకొండ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. చిన్న పిల్లలకు తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. మేడారంలో పల్స్‌పోలియో కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదిలాబాద్ పీహెచ్‌సీలో జరిగిన పల్స్‌పోలియో కార్యక్రమంలో మంత్రి జోగురామన్న పాల్గొన్నారు. నగరంలోని జూబ్లీహిల్స్‌లో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని సీఎస్ ఎస్పీ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎస్ స్పందిస్తూ.. ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలన్నారు.

పార్టీ మారిన ఎమ్మెల్యేలను మంత్రులు చేయడం తప్పే

బీజేపీ నేత విష్ణుకుమార్‌రాజు



విశాఖపట్టణం, మేజర్‌న్యూస్: పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వడం తప్పేనని, అది నా వ్యక్తిగత అభిప్రాయమని బీజేఎల్పీ నేత విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ వైసీపీ ఆఫీస్‌లో నా వ్యాఖ్యలు కాకతాళీయమన్నారు. అసందర్భంగా అడిగిన ప్రశ్నకు స్పందించడమే సంచల నానికి కారణమైందన్నారు. పీఏసీ సభ్యుడిగా రాజకీయాలకు అతీతంగా మాట్లా డానని విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నారు. ప్రతిదానిని రాజకీయకోణంలో చూడొ ద్దని, సంకీర్ణ ధర్మాన్ని పాటిస్తామన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ-బీజేపీ పొత్తుల గురించి అధిష్టానం చూసుకుంటుందని ఆయన పేర్కొన్నారు

చరిత్రను చాటిచెప్పేది ఛాయాచిత్రం

మండలి చైర్మన్ స్వామిగౌడ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ చరిత్ర కూడా ఛాయచిత్రంతోనే ప్రపంచానికి తెలిసిందని తెలంగాణ శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. ఫొటో జర్నలిస్టులు చిత్రీకరించిన తెలంగాణ చరిత్ర, ప్రకృతి, జీవనశైలిని సజీవంగా అపురూపదృశ్యాలుగా ఉన్నాయ న్నారు. జరిగిన వాస్తవాన్ని కళ్లకు కట్టినట్లు చూపించి, తరతరాలకు అందించేది ఛాయచిత్రమేనని అన్నారు. తెలంగాణ ఫొటో జర్నలిస్టుల సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను స్వామిగౌడ్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గొప్ప చరిత్ర, ప్రకృతి అందాలను, బహుళ సంస్కృతిని ప్రతిబింభిస్తున్న చిత్రాలను వివిధ పత్రికల్లో పనిచేస్తున్న ఫొటో జర్నలిస్టులు తీసిన ఈ క్యాలెండర్‌లో అద్భుతంగా పొందుపర్చారని ఆయన అన్నారు. ఇవిప్రజలను అమితంగా ఆకర్షిస్తాయని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫొటో జర్నలిస్టు సంఘం అధ్యక్షులు అనుమల్ల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కే.నరహరి, ఉపాధ్యక్షుడు టీ.కిషోర్‌సింగ్, కోశాధికారి కే. అనిల్‌కుమార్, కార్యవర్గ సభ్యులు నక్కా శ్రీనివాసులు, అలీముద్దిన్, పి.మోహనచారి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నందిపాటి శ్రీనివాస్‌కు కస్టమ్స్ సేవా పురస్కారం

అందజేసిన కస్టమ్స్ కమిషనర్ కోక సుధ



విజయవాడ, మేజర్‌న్యూస్:గుంటూరు నగరానికి చెందిన కస్టమ్స్ సూపరింటెండెంట్ నదిపాటి శ్రీనివాస్‌కు కస్టమ్స్ సేవా పురస్కారం లభించింది. ఈ పురస్కారానికి కస్టమ్స్ ఏపీ కమీషనర్ కోక సుధ అందజేశారు. ఆంధ్రప్రదేశ్ కస్టమ్స్ విభాగంలో నందిపాటి శ్రీనివాస్ విధి నిర్వాహణలో చేరిన నాలుగు నెలల కాలంలోనే 33 స్మగ్లింగ్ కేసులను పట్టుకొన్నారని కస్టమ్స్ అధికార్లు వెల్లడించారు. నందిపాటి శ్రీనివాస్ ప్రస్తుతం కస్టమ్స్ శాఖ హెడ్ క్వాటర్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ పురస్కారాన్ని కస్టమ్స్ ఏపీ కమీషనర్ కోక సుధ, నాగార్జున యూనివర్శిటీ ఉప కులపతి ఏ.రాజేంద్రప్రసాద్, విజయవాడ పోలీస్ కమిషనర్ దామోదర్ గౌతమ్ సవాంగ్‌ల చేతల మీదగా శ్రీనివాస్ అందుకొన్నారు.

విద్యా భవనానికి దర్శకుడు రాజమౌళి చేయూత

విశాఖపట్నం, సూర్య బ్యూరో : ఓ మంచి కార్యం కోసం ధనాన్ని వెచ్చిస్తే మానవత్వం పరిమళిస్తుంది. దర్శకధీరుడిగా పేరు తెచ్చుకుని బాహుబలి వంటి బ్లాక్‌బస్టర్‌ను తీసిన ఎస్ఎస్ రాజమౌళి సేవాభావంతో ఓ విద్యాలయాన్ని నిలబెట్టారు. పేదపిల్లలకు విద్యాభవనాన్ని నిర్మించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. 1857లో విశాఖలోని కశింకోటలో ఓ విద్యాలయం వూపిరిపోసుకుంది. ఆనాటి నుంచి దాదాపు 160 ఏళ్లుగా విద్యాకుసుమాలు విరబూయిస్తూనే ఉన్నాయి. 1957లో శతాబ్ది ఉత్సవాలు కూడా జరుపుకుంది. ఇంతటి చరిత్ర ఉన్న ఈ పాఠశాలకు 2014లో హుద్‌హుద్ రూపంలో ఆపద వచ్చిపడింది. పెనుతుపాను ధాటికి ఈ కాశింకోట పాఠశాలలో కొంతభాగం కూలిపోయింది. చక్కగా బడి నీడలో చదువుకునే విద్యార్థులకు నిలువనీడ లేకుండా పోయింది. హుద్‌హుద్ సమయంలో విశాఖ నగరాన్ని సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు ఎందరో పెద్ద మనసుతో ముందుకొచ్చి ప్రభుత్వానికి సాయంగా నిలిచారు. అదే సమయంలో దర్శక ధీరుడు రాజమౌళి సైతం స్పందించారు. తనవంతుగా ఓ పాఠశాలకు సాయమందిస్తానన్నారు. తుపాన్ ధాటికి బాగా దెబ్బతిన్న కశింకోట పాఠశాల గురించి అధికారులు ఆయనకు తెలిపారు. రాజమౌళి, శోభనాద్రి, ప్రశాంతి, ఎంఎం కీరవాణితో కలిసి నాలుగు గదుల భవనం నిర్మించేందుకు ముందుకొచ్చారు. ఈ భవనాన్ని త్వరలో ప్రారంభించనున్నారు. చెట్టునీడలో పాఠాలు వింటున్న తమ కోసం భవనాన్ని నిర్మించి ఇచ్చిన రాజమౌళికి విద్యార్థులు కృతజ్ఞతలు చెబుతున్నారు.

సమ్మక్క, సారలమ్మ భక్తులకు సింగరేణి సేవలు

- 56 లక్షల రూ.లతో సులభ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం
- మంచినీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు
- భక్తుల కోసం అందుబాటులో గజ ఈతగాళ్లను, స్కౌట్‌రోవర్స్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతరలో భక్తులకు పలు రకాల సేవలు అందించేందుకు సింగరేణి సంస్థ ముందుకు వచ్చింది. సీఎస్ఆర్ కింద దాదాపు కోటి రూపాయలు వెచ్చించేందుకు సిద్ధపడింది. ఇందులో భాగంగా జాతర పరిసరాల్లో రూ.56 లక్షలతో సులభ్ కాంప్లెక్స్‌ను నిర్మించినట్లు సింగరేణి అధికారులు వెల్లడించారు. శాశ్వత ప్రాతిపదికన జీ ప్లస్ వన్ పద్ధతిలో ఈ కాంప్లెక్స్‌ను తీర్చిదిద్దినట్లు చెప్పారు. రెండేండ్లకోసారి జరిగే జాతరలో ప్రతీసారి సింగరేణి సంస్థ భక్తులకు సేవలు అం దిస్తూనే ఉన్నదని చెప్పుకొచ్చారు. ఈసారి సేవలను మరింత విస్తృతం చేసినట్లు తెలిపారు. జాతరలో భక్తులకు ఎదురయ్యే ప్రధాన సమస్యల్లో మరుగుదొడ్లు ఒకటిని, ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ అధికారులు మేడారంలో శాశ్వత మరుగుదొడ్లు, మూత్రశాలలు, స్నానగదుల కోసం ఇటీవల సులభ్‌కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టడం పట్ల భక్తులు హర్షాతిరేకాన్ని వ్యక్తం చేస్తున్నారు. 20 మరుగుదొడ్లు, మరో 20 స్నానగదులు, 10 మూత్రశాలలు ఉండేలా కాంప్లెక్స్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. జంపన్నవాగు వద్ద మేడారం వెళ్లే రహదారిలో సిద్ధమైన ఈ సులభ్ కాంప్లెక్స్‌ను కొద్దిరోజుల క్రితం ఇంచార్జి కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ప్రారంభించారు.

అలాగే భక్తులకు వారం రోజులపాటు తాగు నీటిని అందించేందుకు 20 వాటర్ ట్యాంకర్లను అందుబాటులోకి సింగరేణి సంస్థ తీసుకొస్తుందని తెలిపారు. ఈనెల 30నుంచి ఈ ట్యాంకర్ల ద్వారా నీటిని భక్తులకు సరఫరా చేయనునున్నట్లు తెలిపారు. అదీగాక ఇరువై మంది గజ ఈతగాళ్లను జంపన్న వాగు వద్ద, 20 మంది స్కౌట్ రోవర్స్‌ను గద్దెల వద్ద సేవలందించడానికి ఏర్పాట్లు చేశామని చెప్పారు. వికలాంగులు, వృద్ధులు, పిల్లలకు వన దేవతలను దర్శనం చేసుకోవడంలో స్కౌట్ రోవర్స్ సహకరిస్తారన్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తినా, ప్రమాదానికి గురైన భక్తులను అవసరమైతే అందుబాటులో ఉన్న దవాఖానకు వీరు తరలించేందుకు సాయపడతారని తెలిపారు. ప్రమాదాల బారిన పడిన వారిని రక్షించడానికి 54 మంది రెస్క్యూ టీం సభ్యులు ఉంటారని, మేడారం చేరుకునే రహదారుల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా రోడ్లపై ఆగిన వాహనాలు, కూలిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించేందుకు రెండు జేసీబీలు, మరో రెండు క్రేన్లను కూడా అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో జాతర విధులు నిర్వహించే అధికారులు, ఉద్యోగుల కోసం 150 హెల్మెట్లను సమకూర్చనున్నామని చెప్పారు.

శ్రీనివాస్ హత్యకేసు ఛేదించిన పోలీసులు

కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు



నల్గొండ: తన అనుచరుడు బొడ్డుపల్లి శ్రీనివాస్‌ను పక్కా ప్లాన్ ప్రకారమే హత్య చేశారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పుకొచ్చారు. పోలీసులు కేసు ఛేధించిన అనంతరం కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. నిందితుల కాల్ లిస్ట్ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మిర్చిబండి దగ్గర గొడవ జరగలేదని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే, డీఎస్పీ కలిసి వేసిన పథకంతోనే హత్య చేశారని ఎమ్మెల్యే సంచలన ఆరోపణ చేశారు. శ్రీనివాస్ హత్యపై ఎస్పీ విచారణ జరపలేదన్నారు. టీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన ప్రెస్‌నోట్‌ను ఎస్పీ మీడియాకు చదివి వినిపించారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్పీ చెప్పినట్లుగా నిందితులు హైదరాబాద్ వెళ్లలేదనీ కాల్ లిస్ట్ బయటపెట్టాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ఈ హత్యపై త్వరలోనే హైకోర్టును ఆశ్రయస్తామని ఆయన మీడియాకు తెలిపారు. ఇదిలా ఉంటే తన భర్త హత్యపై సీబీఐ విచారణ జరిపించాలని మున్సిపల్ చైర్మన్ లక్ష్మి డిమాండ్ చేస్తున్నారు.

శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించిన భట్టి...

హత్యకు గురైన బొడ్డుపల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క, యూత్ కాంగ్రెస్‌నేత అనిల్‌కుమార్ తదితరులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ... రాష్ట్రంలో కనీస లా అండ్ ఆర్డర్ లేవని, సంస్థలు, వ్యవస్థలన్నీ అధికార పార్టీకి దాసోహం కావడం దారుణమన్నారు. శ్రీనివాస్ హత్య జరిగిన రోజులు గడుస్తున్నా నేటికీ హంతకులను పట్టుకోకపోవడం శోచనీయమన్నారు. అలాగే హత్యకు ముందు జరిగిన గొడపై పోలీసులు ఎందుకు దృష్టిసారించలేదని ప్రశ్నించారు.

ఓపెన్ వర్సిటీ అర్హత పరీక్ష నోటిఫికేషన్ విడుదల



హైదరాబాద్, మేజర్‌న్యూస్: డా.బీఆర్ అంబేద్కర్ సార్వ త్రిక విశ్వ విద్యాలయంలో 2018-19 విద్యా సంవత్సరానికి డిగ్రీ అడ్మిషన్ పొందడానికి అర్హత పరీక్షకు నోటిఫికేషన్ ప్రాంతీయ సమన్వయ విద్యాకేంద్రం డైరెక్టర్ విడుదల చేశారు. అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 18 తేదీలోగా దరఖాస్తు చేసు కోవాలని సూ చించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఏపీ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 08457 - 223826, 7382929615 ఫోన్ నంబర్‌ల ద్వారా సంప్రదించాలని తెలిపారు.

ప్రజా సంకల్ప యాత్ర 73వ రోజు సాగిందిలా

నెల్లూరు, మేజర్‌న్యూస్: ప్రజాసంకల్పయాత్రలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర 73వ రోజు ఆదివారం ఉదయం తిమ్మసముద్రం క్రాస్ నుంచి ప్రారంభించారు. కొండగుంట, పాలిచెర్ల, గాంధీనగర్, ఇందిరమ్మ కాలనీ మీదుగా గూడురు కోర్టు సెంటర్ వరకు పాదయాత్ర సాగింది. కొండగుంట నుంచి పాలిచెర్ల, గాంధీనగర్ చేరుకున్నారు. భోజన విరామం అనంతరం ఇందిరమ్మ కాలనీ మీదగా గూడురు కోర్టు సెంటర్‌కు చేరుకన్నారు. అక్కడ ప్రజలను ఉద్దేశించి బహిరంగ సభలో వైఎస్ జగన్ ప్రసంగించారు. ఇప్పటివరకూ వైఎస్ జగన్ 980.5 కిలోమీటర్లు నడిచారు.

45 ఏళ్ల వరకు నిరుద్యోగ భృతి

- ప్రభుత్వ విద్యాలయాల్లో చదివినవారికి ప్రాధాన్యత
- నిరుద్యోగుల అర్హత పదోతరగతే ఉండాలి
- భృతి అందరికీ రూ.3 వేల చొప్పున ఇవ్వాలి
- నిరుద్యోగ భృతి ముసాయిదా విధానంపై యువత స్పందన



అమరావతి, సూర్య బ్యూరో : నిరుద్యోగ భృతిని 45 సంవత్సరాలు వచ్చే వరకు ఇవ్వాలని యువత కోరుతోంది. భృతి ఇస్తూనే నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యమివ్వాలని సూచిస్తోంది. భృతినివ్వడానికే పరిమితమైతే యువతలో ఒకరకమైన బద్ధకాన్ని పెంచినట్లే అవుతుందని, భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ఈ విధానాన్ని అమలు చేయాలని కోరుతోంది. ప్రస్తుత యువతకు చేయూతనందిస్తూనే భవిష్యత్తుకు ముందస్తుగా సన్నద్ధం చేసేలా పాఠశాల స్థాయి నుంచే సరికొత్త పాఠ్యాంశాలు, ప్రయోగాలను అందుబాటులోకి తీసుకురావాలని సూచిస్తోంది. ఇప్పుడున్న విధానాల్లో లోపాలను పూర్తిస్థాయిలో అరికట్టడంతోపాటు వికలాంగులకు తొలి ప్రాధాన్యమిస్తే బాగుంటుందని యువత చెబుతోంది. ఇలాంటి అనేక సలహాలు, అభిప్రాయాలు యువత నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి అందాయి. నిరుద్యోగ భృతి ముసాయిదా విధానంపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సలహాల స్వీకరణ పూర్తయింది. యువ సాధికార నిరుద్యోగ భృతి పేరుతో ఈ సర్వే నిర్వహించారు. రాష్ట్ర యువజన సేవల శాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా సుమారు 600 మంది స్పందించగా జిల్లాల్లో నిర్వహించిన సదస్సుల్లో వేలాది మంది వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. వాటన్నింటినీ యువజన సేవల శాఖ క్రోడీకరించింది. నిరుద్యోగ భృతిపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం వీటిని పరిశీలించాక అవసరమైతే ముసాయిదాలో మార్పులు చేయనున్నారు. తుది ముసాయిదాకు మంత్రిమండలి పరిశీలించి ఆమోదముద్ర వేయాల్సి ఉంది. 75శాతం మంది నుంచి వచ్చిన సూచనల్లో 40 సంవత్సరాల వరకే భృతి ఇస్తామంటున్నారని, కానీ 45 ఏళ్ల వరకు ఇవ్వాలని కోరారు. ఇంటర్ తత్సమాన విద్యార్హత అనడం సరికాదని, పేదవారు నష్టపోకుండా పదోతరగతినే అర్హతగా పరిగణించాలని, ఒకరికి ఎక్కువ మరొకరికి తక్కువ అని లేకుండా భృతి అందరికీ నెలకు రూ.3వేల చొప్పున ఇవ్వాలని కోరారు. బ్యాంకింగ్ పరీక్షలకు శిక్షణనిప్పించే ఏర్పాటు చేయాలని, 15 శాతం మంది భృతినివ్వడంతోపాటు ఉద్యోగాల భర్తీని చేపట్టాలని, శిక్షణకు మద్దతునిచ్చి, భృతికి ఎంపిక చేయకపోయినా ఫరవాలేదని 10శాతం మంది తెలిపారు. ఇది వృథా పథకమని, యువతను బద్ధకస్తులుగా మారుస్తుంది. ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతుందని, దీనికంటే ప్రభుత్వంలో ఉన్న ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలని కొంతమంది యువత సూచించారు. స్థాయీ సామర్థ్యం తెలుసుకునేలా వారం వారం పరీక్షలు నిర్వహించాలని కోరుతున్నారు. ప్రత్యేకంగా ఒక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పోటీపరీక్షల స్థాయిలో ప్రశ్నపత్రాలను సిద్ధం చేయాలని, ఈ వెబ్‌సైట్ ద్వారా వారానికి లేదా నెలకు పరీక్ష నిర్వహించాలని సూచించారు. అభ్యర్థుల స్థాయీ సామర్థ్యాన్ని పరీక్షించడంతోపాటు ప్రతిభ కనబరిచేవారికి ప్రోత్సాహకమివ్వాలని, దీనివల్ల వారిలో పోటీతత్వం పెరుగుతుందని, కేంద్ర స్థాయి పరీక్షపత్రాలకు సిద్ధమైనందువల్ల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలనూ సులభంగా పొందగలరని చెబుతున్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులతో ప్రయోగాలు చేయించాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉన్నత విద్యలో రోబోటిక్స్‌లాంటి కోర్సులను అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు. ఎన్టీఆర్ విద్యోన్నతి, విదేశీ విద్యాదరణ వంటి పథకాల కింద లబ్ధిపొందిన వారికి నిరుద్యోగ భృతిలో అవకాశం ఇవ్వరాదని, వారి స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాల ప్రకటన క్యాలెండర్‌ను కచ్చితంగా ఇవ్వాలని, అర్హుల ఎంపిక, సాయమందించడంలో రాజకీయ జోక్యాలను పరిహరించాలని సూచించారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

అక్షరం

4 సోమవారం 29 జనవరి 2018

ఆంధ్ర వాల్మీకి వాసుదాసు సుందరకాండ ఎందుకు చదవాలి?

రాక్షస స్త్రీల మాటలకు భయపడిన సీతాదేవి



- వనం జ్వాలానరసింహారావు, హైదరాబాద్

మందతప్పి, ఒంటరిదైపోయి, తోడేలు పాలపడ్డ జింకలా, సీత రాక్షస స్త్రీలమధ్య చిక్కుకుని వణకసాగింది. మనస్సులోని విషాదాన్ని దూరం చేయడానికి, పూలబరువుకు వొంగిన ఓ పూలచెట్టు కొమ్మను పట్టుకుని, భర్తను తలచుకుని, శోకంతో, కన్నీళ్లతో స్తనాలను తడుపుతూ, భర్తను లోలోపలే స్మరించుకుంటూ, రాక్షస స్త్రీలు ఎప్పుడు ఏం చేస్తారో అన్న భయంతో, అరటిచెట్టు పెనుగాలికి వణికినట్లు వణకసాగింది. రామా! లక్ష్మణా! అత్తా కౌసల్యాదేవీ! సుమిత్రా! నాపైన దయలేదా ఒక్కరికైనా! అంటూ భయపడ్తూ గడగడలాతున్న సీతాదేవి కళ్లు వణకుతున్న కలువలను పోలి వున్నాయి. పొడవాటి ఆమె జడ నిలబడ్డ ఆమె భుజాలమీదకు దొర్లుతూ పెద్దపాములా కనిపించింది. (దీని అర్థం: బంధువులెవ్వరూ, ఎంత ఆప్తులైనా, ఆత్మను వుద్ధరించలేరనే!)

సీతాదేవి రాముడిని స్మరిస్తూ ధ్యానంలో అనుకుంటుందీవిధంగా: ఓర్పు నశించి పోయింది. రాక్షసుల బెదిరింపులు బాధిస్తున్నాయి. భర్తను వదిలి వుండాల్సివచ్చె కదా! ఈ మూడు కారణాల వల్ల ప్రాణం ఎప్పుడో పోవాల్సి వుంది. పోలేదంటే, అకాలమృత్యువు, స్త్రీనికాని, పురుషుడినికాని తాకదన్న పండితుల మాట సత్యం కావచ్చు. కాకపోతే, నా శరీరంలో ఇంకా ప్రాణం వుండటమేంటి? గొప్పవ్రతం చేయబూని, పూర్తిచేయ లేనందువల్లే, వ్రతఫలం దక్కకుండాపోయి, భర్తతో ఎడబాటు కలిగి, నడిసముద్రంలో మునిగిన నావలాగా అయ్యాను. వ్రతం పూర్తిచేస్తే ఆ వుణ్యఫలం వల్ల నాభర్త నన్ను రక్షించేవాడేమో! (దీన్నిబట్టి, స్త్రీలపాతివ్రత్యం, నోముల ఫలం, వారి భర్తలు తమను రక్షించేవిగా చేస్తున్నాయనీ, అట్టిఫలం లేకపోతే, భర్తలున్నా రక్షించలేరనీ అర్థం చేసుకోవాలి. ఆడదాని అదృష్టం అన్న నానుడి ఇందుకే ఏర్పడి వుండవచ్చు. ఆడది నిర్భాగ్యురాలైతే, మగవాడు ఎంత వుణ్యాత్ముడు, సమర్థుడు అయినప్పటికీ, ఆ స్త్రీకి సుఖం లేదు. లోకంలో కొందరు దరిద్రులుగానూ, కొందరు ధనవంతులుగానూ, దుఃఖంతో కొందరు, సుఖిస్తూ కొందరు వున్నారు. ఇవి వారి-వారి పాప-పుణ్య ఫలాలు. బాగుపడటానికి, చెడిపోవటానికి, వారి-వారి పూర్వ కర్మలే కారణం.)

సీత ఇంకా ఇట్లా అనుకుంటుంది తనమనస్సులో: శ్రీరామచంద్రుడి దర్శనం లేకపోవడంఅటుంచి, రాక్షస స్త్రీలకు వశపడి బాధపడాల్సి వచ్చిందికదా! నదీ ప్రవాహానికి తెగిపోయిన వారధిలా, మరణించక ఎందుకు ప్రాణం నిల్పుకున్నాను? ప్రాణాలకు విభుడు భగవంతుడే! అట్టి భగవత్ సాక్షాత్కారం పుణ్యాత్ములకు కలుగుతుంది. భగవంతుడు నాలో వున్నా నేనెందుకు చూడలేకపోతున్నాను? నాపాపమే కారణమా? విషంతింటే తిన్నవాడి ప్రాణాలు పోతాయి. అట్లానే సమరసన్నిభుడు, భూపతి అయిన నాభర్తకు ఎడబాటైన ఈదేహంలో ప్రాణమెందుకుంది? ఇంత మహా దుఃఖాన్ని అనుభవించడానికి పూర్వజన్మలో



నేనెంత ఘోరపాపం చేసానో? ఈవిధంగా మూర్ఖపు రాక్షస స్త్రీలు కావలికాస్తుంటే ఎక్కడో వున్న రాముడు రావడమేంటి? నన్ను రక్షించడమేంటి? కాబట్టి మృత్యుదేవతే నాకు దిక్కు. మనుష్య జన్మ ఎన్తపాపమైంది? అందునా పరవశమైన బ్రతుకేం బ్రతుకు? అనుకున్నప్పుడు చచ్చిపోయే శక్తి ఈయకూడదా?

(సీతా విలాప రూపంలోని పై ఆలోచనలకర్థం....భగవత్ సాక్షాత్కారమయ్యేంత వరకు సంసార బాధ తొలగదని. ప్రకృతి బంధం మన ప్రయత్నంతో తొలగేది కాదు. భగవదనుగ్రహంతోనే తొలగాలి. ఒక దేహంలో జీవాత్మ-పరమాత్మలిరువురూ వుంటారు. జీవాత్మ సంసారంలో మునిగి, ఈశ్వరుడిని చూడలేక, మోహంతో దుఃఖిస్తుంది. ఎప్పుడైతే, జీవాత్మ, పరమాత్మను దర్శిస్తుందో, అప్పుడే దాని శోకం తొలగిపోతుంది. ఇందు ఆత్మగుణం, దేహగుణంకలిపి చెప్పడంవల్ల, సగుణ బ్రహ్మమే సేవించ తగిందనీ, అట్టి దానిని సాక్షాత్కరింప చేసుకొనగలవారే వుణ్యాత్ములనీ, మోక్షార్హులనీ అర్థం చేసుకోవాలి. పూర్వ జన్మ పాపంవల్ల కూడా ఇలా అనుభవిస్తున్నానని సీత అంటుందోసారి. అంటే, ఆమె కర్మ వశాత్తు వుట్టిందని కాదు. ఆమాట రాక్షస స్త్రీలను ఉద్దేశించి చెప్పబడింది. భక్తుడు తన సర్వస్వం ధారపోసినా, భగవంతుడు కనపడకపోతే ఆస్తికుడి లాగా భగవంతుడు లేడనుకోకూడదు. తనలోనే ఏదో లోపంవుందనుకోవాలి. మనుష్యులు సుఖమయినా, దుఃఖమయినా, ప్రారబ్ధాన్ని అనుభవించాల్సిందే కాని, బలాత్కార మరణంతోనో, ఇంకే విధంగానో దాన్ని తప్పించుకోలేరు.)

కళ్లనీళ్లు విపరీతంగా కారుతుంటే, తలవంచుకుని సీతాదేవి, నేలమీదపడి పొర్లాడే ఆడగుర్రంలా, పిచ్చెత్తినట్లు, పిశాచం పట్టినట్లు, వళ్లుతెలియక, మనస్సు దిగ్భ్రమ చెందిన దానిలా అయ్యి ఏడవసాగింది (ఇదంతా భక్తుల-ప్రపన్నుల స్థితి. భక్తి అతీతంగా పెరిగిపోతే, భక్తుడు దేహాభిమానాన్ని విడిచి నేలపైపడి పొర్లాడుతాడు. పిచ్చి పట్టినట్లు, దయ్యం పట్టినట్లు, వంటిమీద గుడ్డవున్నదీ, లేనిదీ తెలియకుండా ప్రవర్తిస్తాడు. ఇదే స్థితి సీతాదేవికి కలిగింది). ఏడుస్తూ తనస్థితిని తలచుకుందీ విధంగా:

రామచంద్రమూర్తి నేను పట్టుదలపట్టడం వలనే ప్రమాదంలోకి పోవడంతో, కోరినరూపం ధరించగల రావణాసురుడు, నేను ఏడుస్తున్నా లెక్క చేయకుండా, బలాత్కారంగా తీసుకొచ్చాడు. ఇక్కడ రాక్షసులచేత చిక్కిన నాకు, రామప్రాప్తి లేకుండా రాక్షసులు భయపెడ్తుంటే నేనెట్లా బ్రతకాలి? నేను బ్రతికేదే రాముడి కొరకు. ఆయన సేవకే నా ధనం. రామ కైంకర్యానికే నా సొగసులు. ఇవన్నీ రాముడిని సంతోషపెట్టడానికే అయినప్పుడు, ఆయనలేనందున నేనేడుస్తున్నప్పుడు, నాకెందుకివన్నీ? రాక్షసస్త్రీల మధ్య నేనేడుస్తుంటే నాగుండె పగలకపోవడానికి, అదేమన్నా ఇనుపగుండేమో! లేకపోతే, నాహృదయానికి ముసలితనం, చావూ లేవేమో? ఇది నాదౌర్భాగ్యం.

రామచంద్రమూర్తి నన్ను విడిచి పోయాడంటున్నానేకాని, దానికి కారణం నా పాపమయమైన జీవితమేకదా! నేను వుణ్యాత్మురాలినే అయితే, ఆయన్ను పొమ్మని ఎందుకంటాను? అన్నా ఆయనెందుకు పోవాలి? ఆ నా పాప ఫలమే నన్ను ప్రాణాలు విడవనీయకుండా చేస్తున్నాయి. నేనెప్పుడైతే దేహమంత అభిమానంతో ప్రాణాలు నిలుపుకుంటున్నానో, అప్పుడే నేను అనార్య నయ్యాను. పతివ్రతను కాను. సదాచారవతిని కాను. ఇట్టి శీలాదులులేని దిక్కుమాలిన బ్రతుకెందుకు? నా పతివ్రతమేమి వ్రతం? రామచంద్రమూర్తి సేవ మళ్లీ లభిస్తుందనే ఆశతో ప్రాణాలు నిల్పుకున్నాను. ఎందుకంటే బలవంతంగా విడువకూడదాయె! రావణుడేమో ఒక్క ద్వీపానికే అధిపతి. రాముడేమో భూమీతలానికంతా అధిపతి. అట్టివాడిని విడిచి శోకంతో బ్రతకలేను. రాక్షసులు నన్ను పీక్కుని తింటే తిననీ! ముక్కలుగా నరికితే నరకనీ! ఈ స్థితిలో నాకు పరువులు, మంచాలు, సొగసులు కావాల్నా? ఈ పాడుప్రాణమింత తీపా? (దీన్ని బట్టి భక్తుడి మనస్సు భగవంతుడి మీదుండాలికాని సుఖ-సౌఖ్యాల మీదకాదని అర్థమౌతోంది)

రావణాసురుడిని నేను ఎడమకాలిగోటితోనైనా తాకను. అట్లాంటిది వాడిని ప్రేమించడమేంటి? ఛీ, ఇంత మాత్రం వాడికి అర్థం కావడంలేదు. వాడు సిగ్గులేని దుష్టుడవటమే దీనికి కారణం. చూడటానికే ఇష్టపడని స్త్రీ, మోహిస్తుందని ఎట్లా అనుకుంటున్నాడు? ఆమాత్రంజ్ఞానంకూడాలేదు. అంత ఊహాబలం లేకున్నా, ఛీ అని చీదరించినా తెల్సుకోలేకపోతున్నాడు. ఎటువంటివంశంలో వుట్టాడు! వాడి గౌరవమేంటి? పిత్రార్జితం, స్వార్జితమైన గౌరవాన్నైనా ఆలోచించాలి కదా! ఈ ఆడదానిచేత చీవాట్లు పడటమెందుకని కూడా అనుకోవడంలేదు. ఇంకా నన్ను తన క్రూరత్వంతో వశపర్చుకోవాలనుకుంటున్నాడు. ఇదివాడి దోషంకాదు. యమపాశంతో ఈడ్వబడటానికీ, చావుకు సిద్ధపడటానికీ, ఇటువంటి బుద్ధికాక మంచి బుద్ధి, చక్కటి ఆలోచన ఎట్లా కలుగుతుంది? కాల ప్రేరణవల్ల వాడు అలా చేస్తున్నాడు.

ప్రేమ సంతకం



చినుకుల చిత్తడిలో
ఒక్కో అదుగూ వేసుకుంటూ
అందెల రవళి
పారిజాతల్ని పలకరిస్తోంది
రంగురంగుల
రెక్కల నేస్తాలు
కరచాలనం చేస్తుంటే
చిన్నారి గువ్వలు
చెవులు రిక్కించాయి

తొలిరేయి ఊసుల్ని
తడిమి చూడాలని
తలల్ని వయ్యారంగా
తిప్పేసుకుంటున్నాయి
మాకూ వున్నాయి
లేద్దూ మధురానుభూతులంటూ
వలవుగాలికి సొగసు
మొగ్గలేస్తోంది

చెలికాని తలవులు
మల్లెలకంటుకున్నాయమో

మత్తెక్కి చిత్తు చేస్తున్నాయి
కువకువల చిలకరివుల్లో
చిలిపి ఊహలు పొంగుకొస్తుంటే
తనమయత్వమంతా
ముగ్గుల్లో చిందులేస్తోంది

పిల్లగాలి రాగాల్లో
వేకువ నాదాలు
సంపెంగ వువ్వుల్లో
తుంటరి ఊహలు
నిన్ను మళ్ళీ పట్టి తెస్తుంటే
తలవుల తాళంతో
పరిసరాలు పరిమళించేలా
తమకవు బాణీలు కూర్చుతున్నాయి

పదనిసల పసిదనం
వగలు సెగల మిసిమిదనం
వలవు ఝరిలో
ప్రేమామృతం
వరదలై పారుతోంది

-లాస్యప్రియ

జండా



మూడు రంగులు మూర్తీభవించిన
ఖాదీ బట్ట కాదు..
కోట్లాది భారతీయుల
త్యాగనిరతికి
నిలువుటద్దమైన
జాతీయ పతాకం ...

బానిససంకెళ్ళను ఛేదించి
స్వేచ్ఛా స్వాతంత్ర్యమై
ప్రతిధ్వనించిన విజయ కేతనం ...
భరతజాతి హృదయపీఠంపై
సమున్నతమై సగర్వంగా
ఎగురుచున్న ఆత్మగౌరవ పతాక ..
భిన్నత్వంలో ఏకత్వమై
భారతీయతకు ప్రతిబింబమై
వర్ణాలెన్నున్నా త్రివర్ణపతాకమై
నింగినెగురుతున్న మనజాతి ప్రతీక

సర్వసత్తాక సౌభ్రాతృత్వ
లౌకిక వాదమే ఆయువుపట్టై
దేశాభిమానానికి దిక్సూచి యై
దేశప్రగతి రథ చక్రాలకు
దారులు చూపే ..మన జెండాకు
పొల్యూట్ కాని మనముతో
సెల్యూట్ చేద్దాం ....

ఏ దేశ జెండా యైనా
దాని. ఎజెండా ఒక్కటే...
దేశ గౌరవాన్ని ప్రతిబింబించటం
దేశ పౌరులకు బాసటగా నిలవటం

-బాదేపల్లి వెంకటయ్యగౌడ్
9948508939

ఒరిగిన కొమ్మ

సూర్యుడినందుకోవాలని
ఎగబాకే కొమ్మపడిందొక
తుఫాను మారుతం
అంతే అమాంతం ఒంగిపోయింది
ఆశాభంగం జరిగినా చింతించక
బెదిరిన బెరడుని మళ్లీ అతికించుకున్నది
రాలిపోలిన ఆకుల్ని తిరిగి చిగురించుకున్నది
విపత్తుకి మరింత కుంగక
నిశ్చలంగ నిలబడ్డ కొమ్మకి దండం
పెట్టాను
ఒంగిపోయిన కొమ్మమీద
వూలతో నవ్వుసంతకం చేయడం
చూసొచ్చి
మనసుకి కప్పిన దిగులుదుప్పటిని
తీసేసాను!
ఇప్పుడు ఒంగినకొమ్మ
మరింత ఒంగింది
నా కవిత్వవువుటలపై వాలడానికి!

మెట్టానాగేశ్వరరావు

ఉద్యమం



ఉద్యమం
ఎగిసిపడే
భావోద్వేగాగ్ని
బంధించడ
ఎవరితరం ?

భావోద్వేగమే
బాటైతే
గమ్యం
గాలై గమిస్తుది
నిప్పయి జ్వలిస్తుది
నీరై నడిచిపారుతుది
నేల తాండవిస్తుది
గగనం ఉరుమై ఘర్జిస్తుది.
పాత పెన్షన్
సాధనకై
ప్రకృతే ఆయుధమై
పోరులో ధైర్యమిస్తది
ఫలితంకై తొడుగుటయి.

జినుకల వెంకటేష్
9652092120

చీకటంటే ఆమెకు భయం



కళ్ళకు కనిపించని చీకటి రెక్కలేవో
కిచకిచమంటూ భయంకర ధ్వనులతో
రాగాల జ్వాలల్ని రాత్రరాయితో రాజేసి
తండా పై జడల గొడుగుని కప్పాయి
ఆరిపోతున్న చిమ్ని తన రెప్పల్ని
టపటపమంటూ
గాజు అంచుల్లోకి జారిపోయింది
ఆమె కాసింత పిడకలేసి మూడు
ఇటుకల్ని
త్రికోణంగా మార్చి ఆ వెలుతురులో
జోల పాడుతుంది
భయంభయంగా
భవాని యాడి నన్ను రక్షించు
గండం నన్ను వెతుక్కుంటూ
నాకోసమే
ఆవురావురంటుంది
గాలి చేసిన గుడాంబసైగలకి వణికిపోతూ
సారా కుండని విలైనంతవరకు కుదించి
ఓ మూల తవ్వి దాచేసింది
యముడు బూతులు అల్లుకుంటూ
మట్టిని బలంగా పాదాలతో గుద్దుతూ
ఊడిన ధోతిని లాక్కుంటూ
ఆమె దేహంలోని రక్తాన్ని దూరం నుండే
పీలుస్తూ విధిలోని నిద్రల్ని పగలగొడుతూ
ఇంటిలోకి కాలు పెట్టాడు
గుడిసె వణికిపోయింది
ఆమె గాజులా పగిలిపోయింది
ఇరువురు ఎదురెదురుగా ఉన్నారు
అతడు ఆమెని సారా తెమ్మన్నాడు
లేదైపోయిందంటూ అస్పష్టంగా
చెప్పింది
తీసుకురాకుంటే ని వీవువిల్లులా
విరిగిద్దన్నాడు
పిల్లల నిద్ర భయంతో తుర్రుమంది
కోపంతో వాడి దేహం పై
ముళ్ళు మొలిచాయి
చేతులు ఆమె చెంపల్ని
కరిగించాయి
ఆమె దేహంనిండా ఎర్రని మాయని
మరకలు
మత్తు లో వాడి స్థితి వాడికే తెలీదు
ఆమె కోతికి చిక్కిన కొబ్బరిప్పుడు
పిల్లల కళ్ళు తమ కలల్ని కక్కుతున్నాయి
తల్లి స్థితిని చూసి
ఆమెలాంటి వాళ్లందరికీ
చీకటంటే భయం

రమేశ్ కార్తిక్ నాయక్
7286942419

నవ్వులో...

ఒగరు పొగరు పెదాల పై తేనెపట్టు
మకిలిని వూసుకుని
చిరునవ్వుల చిద్విలాసం
భావంలో జీవంలేని ప్లాస్టిక్
వువ్వుల నవ్వులు కాలుష్యం
కళేబరం కళావిహీనమైంది
యథార్థ పాలపొంగునవ్వును
మనిషి మరిచిపోయి
చాన్నాళ్లయింది
దానిని ఒక్క సారి నెమరు
వేసుకుందామనుకొన్నా..
మదర్ బోర్డ్ మదిలో వెదికినా
ఆనవాళ్లు అదృశ్యం
అవి మరువు పొరల
బండరాళ్ళు
సమస్యల సాలె గూళ్ళు
స్వార్థ బంధాల కింద నలిగి
సమాధులైనవి
ఆ నవ్వు పండులో
రసం వాసన రుచి ఆనందం
మృగ్యమైనవి
ఆ పండు పండలేదు
ఆ నవ్వూ పండలేదు

యాదయ్య కొప్పోలు
9494273703

అందాల పూల గుత్తులు



ఆకు రెమ్మల నడుమ
విచ్చుకొన్న మొగ్గ వువ్వై
తొంగి తొంగి చూస్తుంది
మౌనంగానే పలకరిస్తుంది

నవ్వలేని వువ్వు
నడవలేని వువ్వు
చిరుగాలి తాకిడికి
ఊగిసల హొయలలో
వానచినుకులకు వనికి

కురిసేటి మంచుకు మురిసి
భానుడి కిరణాలకు మెరిసి
విప్పారిన అందాల వూగుత్తులు
విరబూసి ఆడుతూ
నవ్విస్తున్నయ్
మనసును మురిపిస్తున్నయ్

అలికిడి శబ్దాలు
ఆనంద బరితాలు
పలకలేని తను
స్వాగతమే చెప్పుతు
వూరేకు ఊగిసలు
గుసగుసలు లెస్స లెసలు

తుమ్మెదల జుంజుములు
సంగీత నాధములు
మనసు దోచేటి ఆటలు
మౌనంగ చేసెను బాసలు
సప్త వర్ణాల ప్రకృతి సొగసులు
పరిమళవు గుభాళింవులకు
ప్రణామం ప్రణామం.

-యరకల యాదయ్య.
9866468979.

శ్రీ వేంకటేశ్వర సుప్రభాత సేవ

తిరుమలలో శ్రీ వేంకటేశ్వర సుప్రభాత సేవ ప్రతి రోజు ఉదయం 2:30 నిమిషాలకు నిర్వహిస్తారు. సుప్రభాత సేవ టికెట్ ఉన్న భక్తులు ఉదయం 2 గంటలకు కి వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1లో టికెట్ తనిఖీ చేయించు కొని క్యూ కాంప్లెక్స్ లో ప్రవేశించి, సుప్రభాత సేవకు వెళ్ళటానికి క్యూ లైను మధ్యలో తలువులు తీసేంతవరకు నిరీక్షిస్తారు. ఆ సమయంలో స్వామివారి కీర్తనలు కడు రమణీయంగా అహ్లాదకరంగా వినిపిస్తూ ఉంటాయి. క్యూ లైను మధ్యలో తలువులు తియ్యగానే అందరూ క్యూ లైనులో ముందుకు వెళ్ళి, మహా ద్వారము నుంచి శంఖ నిధి, పద్మ నిధి దాటి, కుడి వైపున గోడ మీద వెళ్ళాడుతున్న శ్రీ అనంతాళ్వార్ గునపానికి నమస్కరించి, ముందుకు వెళ్ళి బలిపీఠానికి, ధ్వజ స్థంభానికి నమస్కరించి, ధ్వజస్థంభం మీద కొలువుదీరిన ఊర్ధ్వపుండ్రాలు (తిరునామము), సదా శ్రీరామధ్యానంలో ముకుళిత హస్తాలతో నిమగ్నమైన హనుమ, ఏడు పగళ్ళు, ఏడు రాతలు గోవర్ధన గిరిని తన చిటికెన వేలిపై ఉంచి గోవులను, గోపాలకులని కాచిన నందనందనుడు దేవకీదేవి గారాల పట్టీ అయిన చిన్ని కృష్ణున్ని గాంచి, వెండి వాకిలి దాటి బంగారు వాకిలి నుంచి లోనికి ప్రవేశిస్తారు.

దేవేంద్రునితో యుద్ధం చేసి, అమృతాన్ని తెచ్చి, తన తల్లి అయిన వినుతాదేవికి దాస్య విముక్తి కలిగించిన వైనతేయుడు, సదా స్వామి కైంకర్యానికై సిద్ధంగా ఉండే ఖగ రాజు గరుడాళ్వార్కి వినమ్రంగా నమస్కరించి,

కౌసల్యా సుప్రజా రామా పూర్వా
సంధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ నరశార్దూల! కర్తవ్యం దైవమాహ్నికం
ఉత్తిష్ఠోత్తిష్ఠ గోవింద ఉత్తిష్ఠ గరుడధ్వజ
ఉత్తిష్ఠ కమలాకాంతా త్రైలోక్యం
మంగళం కురు



సుప్రభాతం వింటూ తల పైకెత్తి చూస్తే బంగారంతో తాపడం చెయ్యబడిన దశావతారాలు, అక్కడే రాతి స్థంభాలలో కొలువుదీరిన దేవత మూర్తులు, పైన కట్టిన మామిడి తోరణం, ముందుకు చూస్తే ద్వారం పైన పద్మంలో చిరునగవుతో కొలువుదీరిన లక్ష్మి దేవి, నా స్వామి దర్శనం మీకు తప్పక అవుతుంది అని అభయమిస్తున్నట్లు ఉంటుంది.

శ్రీ వేంకటేశ్వర స్వామికి తెర మాటున అర్చకులు యిప్పుడు ఏమి ఉపచారం చేస్తూ ఉంటారు అని కుతూహలంతో .

హ్మ్ !! వెన్న నివేదిస్తున్నారా!!
కాదు !! పాలు నివేదిస్తున్నారా !!
ఊ !! శ్రీస్వామి నిద్ర లేచారా !!

అని మనస్సు లో పరిపరివిధాలా అలోచిస్తూ, సుప్రభాతం పూర్తిఅవ్వగానే జయవిజయులని దాటి లోపలికివెళ్ళి శ్రీ వేంకటేశ్వర స్వామి విశ్వరూప దర్శనం ప్రశాంతంగా చేసుకోవటం అద్భుతం. ఏదో లోకంలో ఉన్నట్లు గోవిందా గోవిందా అంటూ ప్రశాంతంగా స్వామివారి దివ్య మంగళ రూపాన్ని ఆపాదమస్తకం దర్శనం చేసుకొని బయటకి వచ్చి, వకుళమాలను దర్శించి, బ్రహ్మ తీర్థం స్వీకరించి, కాసేవు ఆలయ ప్రాంగణంలో కూర్చొని, సంపగి ప్రాకరం వైవు వెళ్ళి ప్రసాదం తీసుకొని, వూల బావి వద్ద ఆరగించి మళ్ళీ మహాద్వారం నుంచి ఆలయం వెలుపలకి వెళ్ళి కాసేవు కూర్చొని, లడ్డు ప్రసాదం తీసుకొని కాటేజీకి వెళ్ళటం గొప్ప అనుభూతి. శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ధనుర్మాసంలో సుప్రభాత సేవ రద్దు చేసి, శ్రీ గోదాదేవి విరచిత తిరుప్పావై ఫాసురాలు గానం చేస్తారు. అయితే ఈసేవ ఏకాంత సేవగా నిర్వహిస్తారు. పర్వదినాలలో స్వామి వారికి సుప్రభాత సేవ ఏకాంత సేవగా నిర్వహిస్తారు.

ప్రతి లోగిలో తెలతెలవారుతుండగానే శ్రావ్యంగా వినిపించి, అప్రయత్నంగా మనమూ శృతి కలిపే శ్రీవేంకటేశ్వర సుప్రభాతాన్ని విరచించిన ప్రతివాది భయంకర అణ్ణన్ ఎంతైనా ప్రాతఃస్మరణీయులు.

ఇదో ఇంద్రజాలం



మైకంలో ఉన్నాను..
మైమరచి ఉన్నాను
మోహం లో ఉన్నాను..
మౌనంగా ఉన్నాను
కళ్ళప్పగించి కనికట్టు చూస్తున్నాను.

ఒకటో నెంబర్ ప్రమాద హెచ్చరిక!
అంటూ ఓ పిచ్చో డి పొలికేక.
ఇంద్రియాలను లగ్నం చేసి
ఇంద్రజాలం చూస్తున్నప్పుడు,
ఎవడీ పానకం లో వుడక.
బహుశా
ప్రమోద హెచ్చరిక కావొచ్చు.
కాదా మరి.
ఎంత గొప్ప ఇంద్రజాలం!
క్షణానికో స్వర్గం,
ఘడియకో స్వప్నం
రోజుకో ఉత్సవం,
వూటకో సంబరం
ఎంత ఘటికుడీ మాంత్రికుడు.
అద్దం చూడమన్నాడు. ఆశ్చర్యం
నా అర్ధ దిగంబర వేషం,
అందులో
పట్టు పీతాంబర ప్రతి బింబం.
వీధి చూపించాడు.
వులులన్నీ గోవేషాలేస్తున్నాయి
ఆవేశాలొస్తున్నాయి..
తోకలు తోకతొక్కిన త్రాచులవ్వగా.
పన్నాగ స్వరాలు మిన్నంటగా.
ఊరు చూపించాడు.
ఉన్న ఫళంగా బురద పొలం
మాయమైంది.
ఊరంతా బంగరు ఉరికొయ్యలు
మొలిచాయి
సమాధులపై సౌధాలు మెరిశాయి.
వాడ చూపించాడు.
వాడ గోడలనిండా వాడి భోదనలే
వేదనలే కానరాని స్వర్గ శోధనలే.

మళ్లీ వినిపించింది,
రెండో నెంబర్ ప్రమాద హెచ్చరిక
పళ్ళు కొరుకుతూ కళ్ళుతెరిచాను
నా ఒళ్ళు చూసుకొని తుళ్ళి పడ్డాను
ఎందుకంటే,
ప్రేక్షకుల్లో నేను లేను
చెవులపిల్లిగా మారాను...
వాడి చేతిలో ఉన్నాను
గట్టిగా ఇప్పుడు నేను అరుస్తున్నాను
ప్రమాదం.. ప్రమాదం
పట్టించుకుంటారా ఎవరైనా? ఏమో!

-డా. డి. వి. జి. శంకరరావు,
మాజీ ఎంపీ, 9440836931



ఐకియా ఫౌండర్ ఇన్వర్గ్ కన్నుమూత

న్యూఢిల్లీ: ప్రపంచలో అత్యంత విజయవంతమైన వ్యాపారవేత్తల్లో ఒకరైన ఐకియా వ్యవస్థాపకుడు ఇన్వర్ కాంప్రాడ్ (91) కన్నుమూశారు. ఈ విషయాన్ని స్వీడన్‌కు చెందిన ఐకియా అధికారికంగా ప్రకటించింది. స్మాలాండ్‌లోని ఆయన స్వగృహంలో కాంప్రాడ్ తుదిశ్వాస విడిచారు. 20వ శతాబ్దంలో అత్యంత విజయవంతమైన వ్యాపార వేత్తల్లో కాంప్రాడ్ ఒకరు. ఆయన స్థాపించిన ఐకియా సంస్థ ఫర్నిచర్ తయారీ రంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చింది. 1926లో స్వీడన్‌లోని స్మాలాండ్ అనే కొండ ప్రాంతంలో జన్మించారు. ఆయన ఆరేళ్ల వయస్సులోనే అగ్గివుల్లలు విక్రయించారు. పదేళ్ల వయస్సులో సైకిల్‌పై తిరిగి క్రిస్మస్ అలంకరణలు, పెన్సిళ్లు విక్రయించారు. 17ఏళ్ల వయస్సులో బహుమతిగా వచ్చిన సొమ్ముతో ఐకియా అనే ఫర్నిచర్ విక్రయించే సంస్థను స్థాపించారు. అప్పట్లో ఫర్నిచర్ తరలించాలంటే భారీ వాహనాలు అవసరమయ్యేవి. దీంతో ఐకియా కొత్త ఆలోచనతో ముందుకొచ్చింది. ఈ సంస్థ తయారు చేసే ఫర్నిచర్ విడిభాగాలను ఒక చదునైన బాక్స్‌లో ప్యాక్ చేసి కొనుగోలు దారుడి ఇంటికి తరలించేది. అక్కడ ఈ విడిభాగాలను కలిపేవారు. ఈ విధానం విజయవంతం కావడంతో ఐకియా వ్యాపారంలో దూసుకుపోయింది. ఆ తర్వాత కాంప్రాడ్‌ను అనుకరించేందుకు పలువురు ప్రయత్నించి విఫలమయ్యారు. కేవలం కోత ఖర్చుతో ఫర్నిచర్‌ను అందజేసేవాడు. ఆ తర్వాత ఐకియా నార్వే, డెన్మార్క్, జర్మనీ, యురోప్‌లకు విస్తరించింది.


పడిపోయిన చైనా స్మార్ట్‌ఫోన్ మార్కెట్

- ఎనిమిదేళ్ల తర్వాత తొలిసారి తగ్గిన అమ్మకాలు
- 2017లో 4 శాతం క్షీణత
- అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా ఉన్న చైనా
- సత్తా చాటిన హువావే, ఒప్పో వివో
- ఇండియాలోనూ పెరిగిన అమ్మకాలు
- పరిస్థితి మారిందంటున్న నిపుణులు



న్యూఢిల్లీ: ఎనిమిదేళ్ల తర్వాత తొలిసారి చైనా స్మార్ట్‌ఫోన్ మార్కెట్ ఢమాలమంది. రీసెర్చ్ సంస్థ కెనాలిస్ అంచనాల ఎనిమిదేళ్లుగా పెరుగుతూ వచ్చిన చైనీస్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ , 2017లో వార్షిక సరుకు రవాణాలో ఒక్కసారిగా 4 శాతం క్షీణించినట్టు తెలిసింది. ప్రపంచంలోనే అతిపెద్ద మొబైల్ ఫోన్ మార్కెట్‌గా ఉన్న చైనాలో, అమ్మకాలు పడిపోవడం టెక్ వర్గాలను, కంపెనీలను విస్మయ పరుస్తోంది. అయితే స్మార్ట్‌ఫోన్ బ్రాండ్స్‌లో హువావే, ఒప్పో, వివోలు చైనీస్ మార్కెట్‌లో ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయని రీసెర్చ్ సంస్థ తెలిపింది. దేశవ్యాప్తంగా మొత్తం మార్కెట్ నేలచూపులు చూస్తే, హువావే మాత్రం రెండంకెల వృఎద్ధిని సాధించినట్టు కెనాలిస్ రిపోర్టు వెల్లడించింది. కాగ, 2010 నుంచి 2015 వరకు ప్రపంచ స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో పోటీ ఎక్కువగా ఆపిల్, శాంసంగ్‌ల మధ్యే కనిపించేది. కానీ గత రెండేళ్లుగా చిన్న చైనీస్ ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లకు ఎక్కువగా డిమాండ్ ఏర్పడింది. అందుబాటులోని ధర, ఆకట్టుకునే ఫీచర్లతో చిన్న చైనీస్ ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. చైనాలోని ప్రధాన నగరాలైన బీజింగ్, షాంఘైలలో చాలా మంది వినియోగదారులకు ఐఫోన్, శాంసంగ్ గెలాక్సీ వంటి స్మార్ట్‌ఫోన్లపైనే ఎక్కువ ఇష్టం ఉంటుంది. కానీ అంత భారీ ధరలను భరించలేని పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు మాత్రం ఫీచర్ ఫోన్లతోనే సరిపెట్టుకుంటున్నారు. వీరికి తక్కువ ధరలో స్మార్ట్‌ఫోన్ అనుభూతిని అందించడానికి ఒప్పో, వివోలు గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున్న స్టోర్లను కూడా ఏర్పాటుచేశాయి. దీని ఫలితంగా 2016లో చైనా స్మార్ట్‌ఫోన్ మార్కెట్ బాగానే పెరిదింది. ప్రజలు బేసిక్ ఫోన్ల నుంచి ప్రీమియం స్మార్ట్‌ఫోన్లలోకి మారాయి. ఇప్పుడు చాలా మంది వినియోగ దారులు ఫీచర్ ఫోన్ల నుంచి తక్కువ ధరలో దొరికే స్మార్ట్‌ఫోన్లకు మారిపోయారు. తమకు ప్రస్తుతం మరో ఫోన్ కొనాల్సిన అవసరం లేదని అంటున్నారు. అందుకే కొనుగోళ్లు పడిపోయాయి. మార్కెట్‌లో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి అని కెనలిస్ విశ్లేషకుడు మో జియా చెప్పారు. 2019లో 5జీ డివైజ్‌లు మార్కెట్‌లోకి వచ్చేంత వరకు చైనీస్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో వృద్ధి ఉండదని ఈ రీసెర్చ్ సంస్థ తెలుపుతోంది.

భిక్షాటనను ఉద్యోగంగా గుర్తిస్తారా?: చిదంబరం




న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి పి చిదంబరం ఘాటైన విమర్శలు గుప్పించారు. వరుస ట్వీట్లలో మోదీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఉద్యోగాలను సృఎష్టించడంపై ప్రభుత్వానికి అవగాహన లేదని ఆరోపించారు. పకోడీలు అమ్ముకోవడం ఉద్యోగమే అయితే భిక్షాటనను కూడా ఉపాధి అవకాశంగా గుర్తించాలన్నారు. పకోడీలు అమ్ముకోవడం కూడా ఉద్యోగమేనని పీఎం అన్నారు. అలా అయితే, భిక్షాటన కూడా ఉద్యోగమే. జీవనోపాధి కోసం తప్పనిసరి పరిస్థితుల్లో బిచ్చమెత్తుకుంటున్న పేదలు, దివ్యాంగులను కూడా ఉద్యోగులుగానే గుర్తించాలి అని ఓ ట్వీట్‌లో చిదంబరం పేర్కొన్నారు. ఉద్యోగాలపై చర్చలో, ఉద్యోగం, స్వయం ఉపాధి మధ్య తేడాను గుర్తించడం ముఖ్యమని మరో ట్వీట్‌లో పేర్కొన్నారు. ఉద్యోగమంటే స్థిరంగా, రెగ్యులర్ బేసిస్‌లో, సమంజసమైన భద్రత ఉంటుందని తెలిపారు. అలాంటి ఉద్యోగాలతగ ఎన్నిటిని సృష్టించాని నిలదీశారు.

ఆక్స్‌ఫర్డ్‌లో 2017 పదంగా 'ఆధార్'



లండన్: భారత ప్రజలకు సంబంధించిన ఆధార్ గుర్తింపు కార్డు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం కావడంతో దీనికి ఆక్స్ ఫర్డ్ డిక్షనరీ బృందం గౌరవించింది. 2017 సంవత్సరానికి హిందీ పదంగా ఆధార్‌కు చోటు కల్పించాలని నిర్ణయించింది. జైపూర్ లో జరుగుతున్న సాహిత్య ప్రదర్శనలో ఈ ప్రకటన వెలువడింది. అలాగే, మిత్రన్, నోట్ బండి, గోరక్షక్ పదాలు సైతం ఆధార్ తో పోటీ పడ్డాయి. చర్చల అనంతరం 2017 సంవత్సరానికి హిందీ పదంగా ఆధార్ ను ఎంపిక చేశారు. రాజకీయ నాయకులు హిందీ పదమైన మిత్రన్ (స్నేహితులు)ను ఉపయోగిస్తుంటారని, గ్రామర్ పరంగా ఇది సరైన ఉచ్చారణ కాదని, మిత్రో అన్నది సరైన పదంగా రచయిత అశోక్ వాజ్ పేయి అన్నారు.

నివాసానికి భారత్ ఎంతో చౌక



న్యూఢిల్లీ: ఈ ప్రపంచంలో జీవించేందుకు అతి తక్కువ వ్యయం అయ్యే దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది. దక్షిణాఫ్రికా మొదటి స్థానంలో నిలిచింది. ఇక ఈ ప్రపంచంలో నివాసానికి చాలా ఖరీదైన ప్రాంతంగా బెర్ముడా అని గో బ్యాంకింగ్ రేట్స్ అనే సంస్థ తెలిపింది. నాలుగు కీలకమైన అంశాల ఆధారంగా ఈ ర్యాంకులను కేటాయించింది. స్థానికంగా కొనుగోలు శక్తి, ఇంటి అద్దెలు, గ్రోసరీ ధరలు, వినియోగదారుల ధరలను పరిగణనలోకి తీసుకుంది. ఇంటి అద్దెల విషయంలో 50 దేశాలను పరిశీలిస్తే నేపాల్ తర్వాత అతి తక్కువ ఉన్నది భారతలోనేనని ఈ సంస్థ తెలిపింది. వినియోగ ఉత్పత్తులు, కిరాణా సరకుల ధరలు భారత్ లోనే తక్కువట. భారత్ లో కొనుగోలు శక్తి 20.9 శాతం తక్కువని, అద్దెలు 95.2 శాతం చౌక అని, గ్రోసరీ 74 శాతం తక్కువని, ఇతర ఉత్పత్తుల ధరలు సైతం 75 శాతం తక్కువని ఈ సంస్థ వెల్లడించింది. పొరుగున ఉన్న పాకిస్థాన్ (14), నేపాల్ (28), బంగ్లాదేశ్ (40) కంటే చాలా చౌకగా జీవించేందుకు అనుకూలంగా ఉన్నట్టు ఈ నివేదికలో పేర్కొంది. చాలా ఖరీదైన దేశాలను పరిశీలిస్తే ఘనా (108), స్విట్జర్లాండ్ (109), హాంగ్ కాంగ్ (110), బహమాస్ (111), బెర్ముడా 112వ స్థానాల్లో ఉన్నాయి.

యప్ టీవీ డిజిటల్ ప్రపంచంలోకి ఆస్థా గ్రూప్

హైదరాబాద్: దక్షిణాసియా కంటెంట్ అగ్రగామి సంస్థ యప్ టీవీ తాజాగా ఆస్థా గ్రూప్ టీవీ ఛానెల్స్ (ఆస్థా, ఆస్థా భజన్, వేదిక్ మరియు అరిహంత్)ను ఓటీటీ ప్రపంచంలోకి సొంతం చేసుకుంది. ఆధ్యాత్మిక, సాంస్కృతిక బ్రాండ్ ఆస్థా, యప్ టీవీ వైట్-లేబుల్డ్ వీడియో విధానాన్ని వెబ్, మొబైల్, కనెక్టె అయిన టీవీల డిజిటల్ ప్రపంచంలో వినియోగిస్తుంది. ఆస్థా మొబైల్ యాప్‌ని స్వామీ రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ ప్రారంభించారు. భారతీయ ఛానెల్ ఆస్థా ప్రయాణంలో ఒక కొత్త యుగానికి ఇది ఆరంభమని స్వామి చెప్పారు. ఆస్థా యాప్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజల్ని భారతదేశపు ఆధ్యాత్మికత, ధ్యానాలకు దగ్గర చేస్తుందన్నారు. యప్ టీవీ సీఈఓ ఉదయ్ రెడ్డి మాట్లాడుతూ ఆస్థా ఛానెల్‌తో అనుబంధం ఏర్పడినందుకు ఆనందంగా ఉందన్నారు.

హెచ్-1బీపై కొత్త బిల్లు

భారతీయులకు ముప్పేనంటున్న విశ్లేషకులు

- కోటాను పెంచాలని రిపబ్లికన్ల బిల్లు
- మద్దతిస్తున్న టెక్ దిగ్గజాలు
- ఇమిగ్రేషన్ చట్టంలోనే లోపాలున్నాయి
- ఇండియాకు మేలు కలగదంటున్న నిపుణులు



న్యూఢిల్లీ: వార్షికంగా హెచ్-1బీ వీసాల కోటాను పెంచాలంటూ ఇద్దరు రిపబ్లికన్లు ఓ కొత్త బిల్లును అమెరికా సెనేట్‌లో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుకు అమెరికన్ టెక్ దిగ్గజాలు మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్ లాంటివి మద్దతిచ్చాయి కూడా. అయితే అమెరికన్ దిగ్గజాలు సపోర్టు ఇచ్చిన ఈ బిల్లు భారతీయ ఐటీ కంపెనీలకు, భారత ఐటీ నివుణులకు ఉపయోగకరమా? అంటే. అలాంటిదేమీ లేదని నివుణులు వెల్లడిస్తున్నారు. ఆరిన్ హాచ్, జెఫ్ఫ్ ఫ్లాక్ ప్రవేశపెట్టిన "ది ఇమ్మిగ్రేషన్ ఇన్నోవేషన్ యాక్ట్-2018"లో హెచ్-1బీ వీసాల కోటాను ఏడాదికి 65వేల నుంచి 85వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో పాటు ఈ కొత్త బిల్లు హెచ్-1బీ వీసా ప్రొగ్రామ్‌లో సంస్కరణలు కోరుతోంది. వీసా ఫీజులను పెంచి, ఆ నిధులను సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమేటిక్స్ ఎడ్యుకేషన్ శిక్షణకు వాడాలంటూ ప్రతిపాదిస్తోంది.

ఈ బిల్లు కనుక పాస్ అయితే, దేశీయ ఐటీ సర్వీసెస్ కంపెనీలకు పెద్ద ఎదురుదెబ్బ అని నివుణులు చెబుతున్నారు. ఎక్కువ వేతనం, మెదడుపై పనిభారాన్ని పెంచి, ముప్పు తెచ్చుస్తుందని పేర్కొంటున్నారు. సాధారణంగా గూగుల్, మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్ లాంటి కంపెనీలు హెచ్-1బీ వీసాలతో లబ్ధి పొందుతూ ఉంటాయని, కాబట్టి వారు మద్దతు ఇవ్వడం సాధారణమని చెప్పారు.

అదే కనీసం వేతనం లక్ష డాలర్లకు పెంచితే, ఈ కంపెనీలు ప్రతిభావంతులను ఆక్రమించుకుంటాయని బెంగళూరుకు చెందిన గ్లోబల్ టెక్నాలజీ సంస్థల రికటర్ హెడ్ హంటర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో క్రిష్ లక్ష్మికాంత్ తెలిపారు. కానీ కనీస వేతనం పెంపుతో, దేశీయ ఐటీ కంపెనీలు టీసీఎస్, విప్రోల నుంచి అమెరికాకు వెళ్లే వారు తగ్గిపోతారని పేర్కొన్నారు. కంపెనీలు అక్కడే నియామకాలు చేపడతాయని చెప్పారు. దీంతో ఈ బిల్లు భారత్‌కు ఎంతమాత్రం మంచిది కాదని తెలిపారు.

రెండు రకాల ఇంధనాలకూ అనుకూలంగా బైక్స్

- ఫ్లెక్స్ ఇంజన్ బైక్స్ ఇండియాకు రానున్నాయి
- పెట్రోల్‌తో పాటు ఇథనాల్‌తోనూ నడిచేలా వాహనాలు
- మరో వారంలో మార్కెట్లోకి
- కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ



న్యూఢిల్లీ : ఫ్లెక్స్ ఇంజిన్ బైక్స్ త్వరలో భారత్ మార్కెట్లోకి రానున్నట్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. రెండు బైక్స్ కంపెనీలు ఎలక్ట్రిక్, ఫ్లెక్స్ ఇంజిన్ బైక్‌లను భారత మార్కెట్లోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. జనవరి నెలాఖరులోగా బైక్స్‌ను మార్కెట్లోకి తెస్తామని రెండు కంపెనీలు చెప్పాయని తెలిపారు. రెండు రకాల ఇంధనాలను ఫ్లెక్స్ ఇంజిన్‌లో వినియోగించొచ్చు. పెట్రోల్, ఇథనాల్‌లతో ఫ్లెక్స్ ఇంజిన్ బైక్స్ నడుస్తాయి. పెట్రోల్ వినియోగాన్ని క్రమంగా తగ్గించాలనే వ్యూహంలో భాగంగా ఇథనాల్‌ను ప్రత్యామ్నాయంగా వినియోగించాలని కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. క్రూడ్ ఆయిల్ కోసం ప్రతి ఏటా రూ. 7 లక్షల కోట్లను ఖర్చుచేస్తున్నామని, ఇందులో కనీసం రూ. 2 లక్షల కోట్లను ఇథనాల్ వైపు మళ్లించినా వ్యవసాయ రంగానికి ఊతం ఇచ్చినట్లు అవుతుందని నితిన్ గడ్కరీ అభిప్రాయపడ్డారు. ఒక టన్ను వరి పొట్టు నుంచి 280 లీటర్ల ఇథనాల్‌ను ఉత్పత్తి చేయొచ్చని తెలిపారు. ఇథనాల్ కేవలం దిగుమతుల ప్రత్యామ్నాయం కాదని చెప్పుకొచ్చిన గడ్కరీ.. ఇథనాల్ కాలుష్య రహితం అని చెప్పారు. గోధుమ పొట్టు, వెదురు చెట్ల నుంచి ఇథనాల్‌ను ఉత్పత్తి చేయొచ్చు. ఇథనాల్ ఉత్పత్తి పెరిగేందుకు అందుకు అనుకూలమైన పంటలను వేయాలని చెప్పారు. అమెరికా, బ్రెజిల్, కెనడాల్లో మెర్సిడెజ్, బీఎండబ్ల్యూ, టయోటా కార్లు ఫ్లెక్స్ ఇంజిన్‌తో నడుస్తున్నాయని వెల్లడించారు.

ఒక దీవిని భారత్‌కు ఇవ్వనున్న సీషల్స్

- ఒప్పందం కుదుర్చుకున్న సీషల్స్
- హిందూ మహాసముద్రంపై చైనా ఆగడాలు
- చెక్ పెట్టేందుకు కదిలిన భారత్
- ఒక దీవిని లీజుకు ఇచ్చేందుకు సిషల్స్ ఒప్పందం



న్యూఢిల్లీ: హిందూ మహా సముద్రంపై పట్టును పొంది చైనా ఆగడాలకు చెక్ పెట్టాలన్న భారత వ్యూహానికి సీషల్స్ రూపంలో తోడు దొరికింది. తమ అధీనంలోని ఓ దీవిని ఇండియాకు లీజుకు ఇచ్చేందుకు సీషల్స్ అంగీకరించింది. ఈ మేరకు ఒప్పందం కూడా కుదిరింది. ఆ దీవిలో భారత్ తన సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేసుకోనుంది. విదేశాంగ శాఖ కార్యదర్శి ఎస్ జయశంకర్, సీషల్స్ అధికారులు ఈ ఒప్పందంపై సంతకాలు పెట్టారు. సముద్ర జలాల్లో పైరేట్స్ ను అరికట్టడం నుంచి, ఈ ప్రాంతంపై నిఘా వరకూ రెండు దేశాలూ సాంకేతిక సహకారాన్ని ఇచ్చివుచ్చుకోనున్నాయని ఈ సందర్భంగా జై శంకర్ వ్యాఖ్యానించారు. అక్రమంగా మత్స్య సంపద వేట, మానవ తరలింపును కూడా సీషల్స్ కేంద్రంగా భారత్ అడ్డుకుంటుందని ఆయన చెప్పారు. కాగా, ఈ ఒప్పందంపై 2015లోనే సంతకాలు చేయాల్సి వున్నా, అప్పటి పార్లమెంట్ ఈ డీల్ కు ఒప్పుకోలేదు. ఆపై ప్రభుత్వం మారడంతో డీల్ సులువైంది.

టీ ఖరీదుతో పోలిస్తే తక్కువ ధరకు వైఫై

ఒక్క రూపాయికే లభిస్తున్న డేటా



- కూపన్లకు పెరుగుతున్న డిమాండ్
- దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురానున్న స్టార్టప్‌లు
- రూ.5 కూపన్‌కు భలే గిరాకీ

న్యూఢిల్లీ: వై-ఫై ఇప్పుడు నిత్యావసర జాబితాలో చేరిపోయింది. వై-ఫై లేని చోటు లేదంటే అతిశయోక్తి కాదేమో! అయితే ఇప్పుడు రోజూ తాగే టీ కంటే కూడా చవగ్గా వై-ఫై అందుబాటులోకి వచ్చేసింది. ఇకపై చాయ్ దుకాణం, లేదంటే పక్కనే ఉన్న కిరాణా షాపు నుంచి వై-ఫై కూపన్లు కొనుక్కొని ఎంచక్కా ఉపయోగించుకోవచ్చు.

ఇందుకోసం ఢిల్లీ, బెంగళూరులోని కొన్ని స్టార్టప్‌లు ప్రీ-పెయిడ్ వై-ఫై ప్యాక్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చాయి. రూపాయి నుంచి రూ.20 వరకు అందరికీ అందుబాటులో ఉండేలా కూపన్లను విడుదల చేస్తున్నాయి. పట్టణాల్లోని మురికివాడలు, గ్రామీణ ప్రాంతాల్లో కూడా అత్యంత చవగ్గా వైర్‌లెస్ ఇంటర్నెట్‌ను అందించడమే లక్ష్యంగా స్టార్టప్‌లు రంగంలోకి దిగాయి. హరియాణా సరిహద్దులో ఉన్న ఢిల్లీలోని సంగం విహార్‌కు చెందిన ఓ స్టేషనరీ దుకాణ యజమాని బ్రహం ప్రకాశ్ ఇప్పటికే 250 వై-ఫై కూపన్లను విక్రయించాడు. రెండు నెలల క్రితం దుకాణంలో వై-ఫై హాట్‌స్పాట్‌ను ఏర్పాటు చేసుకున్న అతను ఐదు నిమిషాల పాటు వై-ఫైను ఉపయోగించుకునేందుకు రూపాయి కూపన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చాడు. తన వద్ద రూ.20 కూపన్లు కూడా ఉన్నాయని ప్రకాశ్ చెప్పుకొచ్చాడు. 15 ఏళ్ల నుంచి 25 ఏళ్ల మధ్య వారు కూపన్లను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నట్టు తెలిపాడు. రూపాయి ఖర్చుతో ఐదు నిమిషాల్లో తమకు కావాల్సిన గేములు, పాటలను డౌన్ లోడ్ చేసుకుని వెళ్లిపోతున్నట్టు చెప్పాడు.

ఢిల్లీకి చెందిన ఐ2ఆ1, బెంగళూరుకు చెందిన వైఫై డబ్బా స్టార్టప్‌లు పబ్లిక్ డేటా ఆఫీసు(పీడీవో)లు ప్రారంభించి ప్రతి ఒక్కరికి వై-ఫైని అందుబాటులోకి తెస్తున్నాయి. అయితే ఖరీదైన ప్రాంతాల్లో మాత్రం వై-ఫై కూపన్లు అమ్ముడుపోవడం లేదని ఢిల్లీకి చెందిన ఓ టీస్టాల్ యజమాని వాపోయాడు. తాను ఇప్పటి వరకు ఒక్క కూపన్ కూడా విక్రయించలేదని, వై-ఫై రౌటర్‌ను తిరిగి ఇచ్చేయాలని భావిస్తున్నట్టు తెలిపాడు. అయితే మిగతా వారు మాత్రం ఆశాభావంతో ఉన్నారు. ప్రస్తుతం రూ.5 వై-ఫై కూపన్‌కు మంచి డిమాండ్ ఉందని ఓ షాప్ కీపర్ తెలిపాడు. కాగా, వై-ఫై కూపన్లను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చేందుకు స్టార్టప్‌లు రంగం సిద్ధం చేశాయి.



స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



న్యూఢిల్లీ: రాబోతున్న పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా పైపైకి ఎగుస్తూ వచ్చిన బంగారం ధరలు, నేడు పతనబాట పట్టాయి. స్థానిక ఆభరణ వ్యాపారుల నుంచి కొనుగోళ్లు తగ్గిపోవడంతో పాటు, అంతర్జాతీయంగా పరిస్థితుల ప్రభావం స్తబ్దుగా ఉండటం వల్ల మార్కెట్‌లో బంగారం ధరలు తగ్గినట్టు బులియన్ ట్రేడర్లు చెప్పారు. పది గ్రాముల బంగారం ధర 250 రూపాయలు తగ్గి, రూ. 31,200గా నమోదైంది అయితే, గ్లోబ్ల్ మార్కెట్లో మాత్రం 0.15 శాతం పెరిగి ఔన్సు ధర 1,349.30 డాలర్లకు చేరింది. దేశ రాజధానిలో 99.9 శాతం, 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధరలు 250 రూపాయల చొప్పున పెరిగి రూ. 31,200, రూ. 31,050గా నమోదయ్యాయి. కాగ, కిలో వెండి ధర రూ. 350 తగ్గడంతో నేటి మార్కెట్‌లో కేజీ వెండి ధర రూ. 40,650గా ఉంది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు తగ్గాయని విశ్లేషకులు చెప్పారు.

బ్యాటరీ వాహనాలకు బడ్జెట్‌లో వరాలు



న్యూఢిల్లీ: కేంద్ర బడ్జెట్‌లో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు భారీగా వరాలు, రాయితీలు ప్రకటించవచ్చని భావిస్తున్నారు. సంప్రదాయ వాహనాలతో కాలుష్యం, పెట్రోల్ వాడకం విపరీతంగా పెరుగుతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. మరోవైపు రానున్న బడ్జెట్‌లో ఈ వెహికల్స్‌కు తక్కువ జీఎస్‌టీ, ఈ వాహనాల కొనుగోలుదారులకు పన్ను రాయితీలను కల్పించే దిశగా పలు చర్యలు ప్రకటించవచ్చు. ఈ వెహికల్స్‌ను ప్రోత్సహించే క్రమంలో కేంద్రం ఎప్పటినుంచో కసరత్తు చేస్తున్న నేపథ్యంలో ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ సమర్పించే బడ్జెట్‌లో ఈ దిశగా చర్యలుంటాయని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రస్తుతం 12 శాతంగా ఉన్న జీఎస్‌టీని ప్రభుత్వం 5 శాతానికి తగ్గించవచ్చని భావిస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుదారులను ప్రోత్సహించేందుకు ఐటీ రాయితీలనూ అందించే దిశగా చర్యలు ప్రకటిస్తారని అంచనా.

పనాసియా, ఎస్ఎస్ఐ భాగస్వామ్య ఒప్పందం



న్యూఢిల్లీ: ప్రముఖ పనాసియా బయోటెక్ లిమిటెడ్(పీబీఎల్) తాజాగా సెరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్(ఎస్ఎస్ఐ)తో రెండు దీర్ఘకాలిక ఒప్పందాలపై సంతకాలు చేసింది. ఈ భాగస్వామ్య ఒప్పందంలో భాగంగా ఎస్ఎస్ఐ ఫుల్లీ లిక్విడ్ హోల్ సెల్ పెర్టసిస్(డబ్లుపి)ని ఉత్పత్తి చేయడంతోపాటు విక్రయాలు సాగించనుంది. అలాగే సిల్క్ బేస్డ్ ఇంజెక్టబుల్ పాలియో వ్యాక్సిన్(ఐపీవీ) ఆధారిత హెక్సావాలెంట్ వ్యాక్సిన్(డీటీడబ్ల్యు-హెచ్ఈపీబీ-హెచ్ఐబీ-ఐపీవీ)ని అభివృద్ధి పరిచి, పెనాసియా బయోటెక్ మార్కెటింగ్ చేయనుంది. మొదటి దశలో ఈ ప్రక్రియ కొనసాగనుంది. రాబోయే రెండు సంవత్సరాల్లో ఎస్ఐఐ, పీబీఎల్‌లు కేంద్ర ప్రభుత్వం తరపున డబ్ల్యుపీ-ఐపీవీ ఆధారిత హెక్సావాలెంట్ వాక్సిన్‌ను ప్రవేశపెట్టనున్నాయి.

ఉప రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకున్న టీకేఏపీ

బెంగళూరు: టయోటా కిర్లోస్కర్ ఆటో పార్ట్స్(టీకేఏపీ) తాజాగా రీజనల్ ఎక్స్‌పోర్ట్ గోల్డ్ అవార్డు-2016-17ను అందుకుంది. మల్టీ ప్రొడక్ట్ గ్రూప్ ఎక్స్‌పోర్టర్ ఇన్ సౌత్ రీజన్ విభాగం కింద ఈ అవార్డును అందుకుంది కేంద్ర వాణిజ్యశాఖ ఆధ్వర్యంలోని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్టు ఆర్గనైజేషన్ సదరన్ రీజియన్(ఎఫ్ఐఈవో, ఎస్ఆర్) నిర్వహించిన ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా టీకేఏపీ మనేజింగ్ డైరెక్టర్ కేజీ మోహన్ కుమార్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మోహన్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డును మూడవసారి అందుకోవడం ఆనందంగా ఉంది. దీనివలన మాపై మరింత బాధ్యతపెరిగిందని భావిస్తున్నామన్నారు.

టైమ్ కిడ్స్ 10వ వార్షికోత్సవ వేడుకలు



హైదరాబాద్: ప్రముఖ టైమ్ కిడ్స్ 10వవార్షికోత్సవ వేడుకలను నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుపుకుంది. విద్యావేత్త డాక్టర్ చుక్కా రామయ్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన టిమ్‌కిడ్స్ చిన్నారులను ఆశీర్వదించడంతో పాటు స్ఫూర్తిదాయక ప్రసంగంతో భవిష్యత్ ఐఐటీయన్స్‌గా మారాలని ప్రోత్సహించారు! చిన్నారులు శ్లోకాలను రాగయుక్తంగా ఆలపించడంతో ఈ వేడుకలు ఆరంభమయ్యాయి. తమ శాస్త్రీయ నృత్యంతో భగవంతుని ఆరాధన చేసిన వారు పాశ్చాత్య నత్యాలతో ఆహుతులను అలరించారు. భారతీయ నృత్యరీతులతో పాటు పాశ్చాత్య నృత్యరీతులను సైతం ప్రదర్శించారు. చుక్కారామయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ నుంచి దూరంగా ఉంచండి, వారిని పోటీ వాతావరణంలో పెరిగేలా చేయండని అన్నారు. ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ మీ చిన్నారులకు పలునైపుణ్యాలను అలవర్చుకునే నేర్పునివ్వండి కానీ క్లాస్‌లో వారే ఫస్ట్‌రావాలంటూ వారిపై ఒత్తిడి తీసుకురావద్దని అన్నారు.

'నృత్య సమర్పణ్'లో అనిత ప్రదర్శన

హైదరాబాద్: ఫెర్ఫార్మింగ్ ఆర్ట్స్ కేంద్రం లాస్యధృత ఫౌండర్, మోనిషా ఆర్ట్స్‌కు చెందిన శ్రీదేవి ఉన్ని శిష్యురాలు అనితా పీటర్ 'నృత్య సమర్పణ్' శీర్షికన అత్యద్భుతమైన ప్రదర్శన చేశారు. హైదరాబాద్‌లోని శాస్త్రీయ నృత్య అభిమానుల సమక్షంలో నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ ఆడిటోరియంలో మోహినీఅట్టం నృత్య కళాఖండాలను ప్రదర్శించారు. ఈ నృత్య ప్రదర్శనలలో ముఖచాలం, ఎందరో మహానుభావులు, త్యాగరాజకృతి ఉన్నాయి. ఈ అత్యద్భుతమైన ప్రదర్శనకు ఐదుగురు సభ్యుల లైవ్ ఆర్కెస్ట్రా బృందం తమ సహకారం అందించింది. నృత్య సమర్పణ్‌ను సీ వీ హరిహరన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ శాస్త్రీయ నృత్యం అభిమానించే విశిష్ట అతిథుల సమక్షంలో ఈ నృత్య ప్రదర్శన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.



దావోస్ పర్యటనపై శ్వేతపత్రం విడుదల చేయాలి

వైసీపీ నేత బొత్స సత్యనారాయణ

విశాఖపట్నం, మేజర్‌న్యూస్ : సీఎం చంద్రబాబు విదేశీ పర్యటనలపై శ్వేతపత్రం విడుదల చేయాలని వైసీపీ సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాలుగేళ్లలో రాష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చాయో చెప్పాలన్నారు. తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి చేతినొప్పి పేరుతో కొత్త నాటకానికి సీఎం తెరతీశారని ఆరోపించారు. దోచుకున్నది దాచుకోవడానికే చంద్రబాబు విదేశాలకు వెళ్తున్నారని అన్నారు. నాలుగేళ్లుగా బీజేపీతో మైత్రి కొనసాగిస్తూ దండం పెడతామంటారా, కోర్టుకు వెళ్తామంటారా అని నిలదీశారు. సీఎం పదవిలో ఉండి బాధ్యతారహితంగా మాట్లాడటం దారుణమన్నారు. ప్రత్యేకహోదా, విశాఖ రైల్వేజోన్, దుగరాజపట్నం పోర్టు భిక్ష కాదు, విభజన హక్కు అని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి గురించి గతంలో బీజేపీ–టీడీపీ మైత్రిని ప్రశ్నిస్తే తమను అభివృద్ధి నిరోధకులుగా పేర్కొన్నారని గుర్తు చేశారు. ఇప్పుడు మీరేం మాట్లాతున్నారో అర్థమవుతుందా అని ప్రశ్నించారు. రైల్వే జోన్ గురించి కేంద్రమంత్రి సుజనా చౌదరి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బొత్స సత్యనారాయణ అన్నారు.



సత్యసాయి జిల్లా ఏర్పాటు చేయాలి

జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్

పుట్టపర్తి, సూర్య బ్యూరో: విద్య, వైద్య రంగాల్లో సత్యసాయి విశేష సేవలందిం చారని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. కదిరి పర్యటన ముగించుకుని పుట్టపర్తి చేరుకున్న ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. సత్యసాయి స్పూర్తితో జనసేన ముందుకు పోతుందని తెలిపారు. సత్యసాయి సేవలకు గుర్తింపుగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలన్నారు. సత్యసాయి పేరుతో కొత్త జిల్లా ఏర్పాటు చేస్తే సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. అనంతపురం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన అంతకుముందు కదిరి లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్నారు.

పుట్టపర్తి సత్యసాయిబాబాను కొనియాడిన పవన్...

పుట్టపర్తి సత్యసాయిబాబాను జనసేనాని పవన్‌కల్యాణ్ కొనియాడారు. పుట్టపర్తి సాయిబాబా మందిరాన్ని ఆదివారం దర్శించుకున్నారు. మానవాళికి సత్యసాయిబాబా చేసిన సేవలు వెలకట్టలేనివని పొగడ్తలు గుప్పించారు. ఉచితవిద్య, తాగునీరు అందించి బాబా చిరస్థాయిగా నిలిచారని చెప్పారు. సత్యసాయిబాబా స్పూర్తితో ముందుకెళ్తానని పవన్ స్పష్టం చేశారు. జిల్లాలో కరువును తరిమికొట్టేందుకు తనవంతు కృషిచేస్తానన్నారు. సత్యసాయి జిల్లా డిమాండ్‌కు పవన్‌కళ్యాణ్ మద్దతు ప్రకటించారు. సత్యసాయి జిల్లా సాధనకు శాయశక్తులా కృషిచేస్తానని పవన్‌కళ్యాణ్ భరోసా ఇచ్చారు.

పవన్‌కల్యాణ్ పర్యటనలో అపశ్రుతి...

జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పర్యటనలో అపశ్రుతి చోటుచేసుకుంది. నల్లమాడ వద్ద పవన్ కాన్వాయ్‌లోని కారు కింద పడి మహేష్ అనే యువకుడు గాయపడ్డారు. పవన్ కదిరి నుంచి పుట్టపర్తికి వెళ్తుండగా ఘటన జరిగింది. కాన్వాయ్‌ని ఆపి ప్రమాదానికి గల కారణాలను పవన్ తెలుసుకున్నారు. వెంటనే మహేష్‌ను ఆసుపత్రికి తరలించాలని అభిమానులను ఆదేశించారు. కొద్ది సేపటి క్రితం పవన్ కదిరి పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. అనంతరం కదిరి లక్ష్మీనరసింహస్వామిని పవన్ దర్శించుకున్నారు. తర్వాత కదిరి ఎమ్మెల్యే చాంద్‌బాషాను ఆయన నివాసంలో జనసేనాని కలిశారు. అనంతపురం జిల్లాలో మూడు రోజులు పర్యటించాలని పవన్ నిర్ణయించుకున్నారు. ఈ పర్యటనలో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో రైతులు పడుతున్న సమస్యలపై అధ్యయనం చేస్తున్నారు. అందులో భాగంగా శనివారం అనంతపురంలో రైతులు




ముఖాముఖి నిర్వహించారు.

మొదటి పేజీ తరువాయి

బడ్జెట్ సమావేశాలకు ఆటంకాలు వద్దు

వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్లు పాల్గొన్నారు. కాగా టీడీపీ నుంచి తోట నరసింహం, దేవేందర్ గౌడ్, సిఎం రమేష్.. టిఆర్ఎస్ నుంచి జితేందర్ రెడ్డి, వైసిపి నుంచి మేకపాటి రాజమోహన్ రెడ్డి, విజయ సాయిరెడ్డి హాజరయ్యారు. సభ సజావుగా సాగడానికి ప్రతిపక్షాల సహకారాన్ని ప్రభుత్వం కోరనుంది. ముఖ్యగా బడ్జెట్‌లో ట్రిపుల్ తలక్ బిల్లు, ఎన్సీబీసీకి రాజ్యాంగ హోదాలతో పలు కీలక బిల్లులను ఆమోదం చేసుకోవడానికి ప్రభుత్వ యత్నాలు చేస్తోంది. ఇటీవల సుప్రీం కోర్టు న్యాయమూర్తుల వివాదం, కర్ణి సేన దాడులు, సరిహద్దులో పాకిస్తాన్ కాల్పుల ఉల్లంఘున ఇతర అంశాల పై ప్రభుత్వాన్ని ఇరకటంలో పెట్టేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. మొత్తానికి చూస్తే ఈ సారి కూడా పార్లమెంట్ సమావేశాలు వాడిగా వేడిగా జరగనున్నట్లు తెలుస్తోంది.

మేడారం జాతరకు గుర్తింపు



గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జువాల్ ఓరా, జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ నందకిశోర్, మరికొందరు కేంద్ర మంత్రులు రానున్నట్లు వెల్లడించారు. నేటి నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుందని చెప్పారు. బడ్జెట్ కేటాయింపుల్లో పేద, దళిత, బడుగు, బలహీన వర్గాల వారికి అధిక నిధులు కేటాయిస్తుందని తెలిపారు. తెలంగాణ సర్కారుకు కూడా కేంద్ర బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉందని చెప్పారు. ఓబీసీ కమిషన్ బిల్లు రాజ్యసభలో పాస్ అయ్యేందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేతలు జాతీయ స్థాయిలో ఒత్తిడి తేవాలని అన్నారు. లేకపోతే బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు ఉండదని అన్నారు. రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ సరఫరాకు కేంద్రం రూ. 5,658 కోట్లను విడుదల చేసిందని చెప్పారు. 24 గంటల విద్యుత్ సరఫరా... అనేది రాష్ట్రంలలో ఒక నినాదం కాకూడదని, క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పనితీరును సమీక్షించాలని అన్నారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన(పీఎమ్ఎఫ్‌బీవై) పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం సరిగా అమలు చేయడం లేదని విమర్శించారు. ఇప్పటివరకూ కేవలం 15 శాతం మంది రైతులకు మాత్రమే పథకం ఫలాలు అందాయని చెప్పారు. కౌలు రైతులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం చేయూత నివ్వాలని అన్నారు.

506, 507 సెక్షన్లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం చాలా బాధాకరమని, ఇది ప్రజల గొంతు నొక్కడమేనని అన్నారు. నల్గొండ మున్సిపల్ చైర్మన్ భర్త శ్రీనివాస్ హత్యను తీవ్రంగా ఖండించారు. రాజకీయ హత్యలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర హోం మంత్రి నాయిని నరసింహారెడ్డిని కలిసి ఈ విషయంపై చర్చిస్తానని చెప్పారు.

మావోల కాల్పులు అమానుషం

గిరిజన హత్యా ప్రయత్నాన్ని ఖండించిన టిఎస్ఎఫ్




హైదరాబాద్, మేజర్‌న్యూస్ః భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం సుందరయ్య నగర్‌కు చెందిన గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మడవి రమేష్‌పై శుక్రవారం రాత్రి మావోయిస్టులు జరిపిన హత్యా ప్రయత్నాన్ని ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్(టిఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆదివారం ఆ కమిటీ రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు భూక్యా చందు నాయక్, మూడ్ శోభన్ నాయక్‌లు మీడియాతో మాట్లాడుతూ రమేష్ నిత్యం గిరిజన సమస్యలపై కృషి చేస్తున్న వ్యక్తి. పోడుభూములు, ఉపాధి హామీ, సంక్షేమ పథకాలు తదితర అనేక ప్రజ సమస్యలపై పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పోడు సాగుదారులైన గిరిజనులపై ప్రభుత్వమే దాడులు చేస్తున్నప్పుడు, ఉపాధి పనులు చేయించి బిల్లులు పెండింగ్‌లో పెట్టినప్పుడు ఈ మావోయిస్టులు ఎక్కడున్నారు? ఎమ్మెల్యేలు, ఎంపిలు, కొందరు అధికారులు నిత్యం ప్రజాస్వామాన్ని ఖూని చేస్తుంటే ఈ మావోయిస్టులు ఎందుకు మాట్లాడటం లేదు. పౌరహక్కులు, ప్రజాసామ్య హక్కులపై ప్రభుత్వం ఒకవెపు తీవ్ర నిర్భందం ప్రయోగిస్తున్నది. ప్రజలకిచ్చిన హామీలు అమలును పక్కకు పెట్టి ప్రజలకు దగా చేస్తున్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఐక్య ఉద్యమాలు చేస్తున్న సమయంలో ప్రజల తరుపున నిలబడి, ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలు చేస్తున్న గిరిజన నాయకుడిపై కాల్పులు జరపటం అమానుషం అన్నారు.

వైఎస్ జగన్‌కు మలేషియా ప్రవాసాంధ్రుల అభినందనలు

కౌలాలంపూర్: ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రతిపక్షనేత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర దిగ్విజయంగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జననేత జగన్ పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తికానున్న సందర్భంగా మలేషియా వైసీపీ విభాగం పార్టీ అధ్యక్షుడికి అభినందనలు తెలిపింది. ఆయన పాదయాత్రకు ఎలాంటి ఆటంకం కలగకుండా శక్తిని ప్రసాదించాలని మలేషియా ప్రవాసాంధ్రులం ఆ దేవుడిని ప్రార్థిస్తున్నామన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు పడుతున్న కష్టాలకు పాదయాత్ర ద్వారా అండగ ఉంటానని భరోసా ఇస్తున్న జననేతకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మలేషియాలో నివసిస్తున్న తిప్పరాజు రేవంత్, విజయ్ భాస్కర్, మహేష్ బాబు, విష్ణు, వాసు, కిరణ్ వైటిఎస్, హర్ష, మురళీధర్, ముకేశ్, సాంబ, కోటిలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో ఆదర్శం

- **అమెరికా చేరుకున్న మంత్రి నారా లోకేష్**
- **డాలస్ లో మంత్రికి స్వాగతం పలికిన ఎన్ఆర్ఐలు**
- **డాలస్ నుండి ఒడిస్సా చేరుకున్న మంత్రి నారా లోకేష్**
- **ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు ఎంతో అనుకూలం**
- **ఎన్ఆర్ఐలు ఏపీ బ్రాండ్ అంబాసిడర్లు కావాలి**
- **అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్న లోకేష్**



(వెలగపూడి–సూర్య ప్రధాన ప్రతినిధి): కేవలం మూడున్నర ఏళ్లలోనే ఎన్నో సమస్యలు అధిగమించి అభివృద్ధి సాధించామని, గ్రామాల అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఐటి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఒడిస్సా లో ఎన్ఆర్ఐలతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి మంత్రి నారా లోకేష్ వివరించారు. సిసి రోడ్లు,ఎల్ఈడి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అంగన్‌వాడీ కేంద్రాలు, పంచాయతీ భవనాలు లాంటి మౌలిక వసతులతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయన్నారు. పారిశ్రామిక అభివఎద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలు,పాలసీలతో పెద్ద కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయని, కియా, అపోలో టైర్స్, ఇసుజూ లాంటి కంపెనీలు వచ్చాయన్నారు. ఐటి రంగం కూడా భాగా అభివృద్ధి చెందుతోందని, హెచ్ సిఎల్, జోహో, కాన్డ్యుయెంట్, ఏఎన్ఎస్ఆర్ లాంటి పెద్ద కంపెనీలు వచ్చాయని, మరిన్ని కంపెనీలు వస్తున్నాయని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయని, ఎలక్ట్రానిక్స్ తయారీ కోసం ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఫాక్స్ కాన్, కార్బన్, సెల్ కాన్, డిక్సన్ ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించాయని, మరిన్ని పెద్ద కంపెనీలు త్వరలోనే రాబోతున్నాయని, ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులు పెట్టడానికి అనువైన పరిస్థితులు ఉన్నాయని, ఎన్ఆర్ఐలు అంతా ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి మీరు ఇక్కడ ప్రచారం చేయాలని కోరారు. అమెరికాలో మంత్రి నారా లోకేష్ ఇన్వెస్ట్మెంట్ రోడ్ షోలో పాల్గొన్నారు. 9 రోజుల పాటు అమెరికాలో మంత్రి నారా లోకేష్ పర్యటించనున్నారు. పలువురు పారిశ్రామికవేత్తలు, వివిధ కంపెనీల అధిపతులతో మంత్రి నారా లోకేష్ భేటీ కానున్నారు. లాస్ యాంజిల్స్, సాన్ ఫ్రాన్సిస్కో, సియాటిల్, అట్లాంటా, న్యూయార్క్, బోస్టన్ రాష్ట్రాల్లో మంత్రి నారా లోకేష్ పర్యటిస్తారు.

బీసీ విదేశీ విద్య స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ 2017–18కు విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం నుంచి స్కాలర్‌షిప్‌లను అందజేస్తుందని రాష్ట్ర వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నుంచి రూ. 20లక్షల స్కాలర్‌షిప్ పొందుటకు మహాత్మ జ్యోతి బాపులే విదేశి విద్యానిధి పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 31లోగా జ్టిఇ://జ్ఞ్యూజ్ఞ్ఝ్ఝఇ్చటట.ఛిజజ.జౌౌ.జీ వెబ్‌సైట్ నందు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు చేసుకునుటకు అభ్యర్థులు ఇంజినీరింగ్, వైద్యం, సైన్స్, మేనేజ్‌మెంట్, వ్యవసాయం, నర్సింగ్, సామాజిక శాస్త్రాల్లో డిగ్రీలో 60 శాతం మార్కులు సాధించిన వారు మాత్రమే అర్హులన్నారు. అభ్యర్థి వయస్సు 35 ఏండ్ల లోపు ఉండాలన్నారు. దరఖాస్తులు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షికాదాయం పట్టణాల్లో రూ. 5లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ. 2లక్షల లోపు ఉండాలన్నారు. విదేశి విశ్వవిద్యాలయం నుం చి అడ్మిషన్ ఆఫర్ లెటర్ పొందవలెనన్నారు. ఈ దరఖాస్తులను బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి నేతృత్వంలోని కమిటీ పరిశీలించి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన విద్యార్థులకు రెండు విడతల్లో వారు ఎంపిక చేసుకున్న యూనివర్సిటీ నిర్ణయించిన ఫీజును బట్టి ఉపకార వేతనం మం జూరు చేయడం జరుగుతుందన్నారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ అర్హత పరీక్షకు నోటిఫికేషన్

డా.బీఆర్ అంబేద్కర్ సార్వ త్రిక విశ్వవిద్యాలయంలో 2018–19 విద్యా సంవత్సరానికి డిగ్రీ అడ్మిషన్ పొందడానికి అర్హత పరీక్షకు నోటిఫికేషన్ వెలువడిందని ప్రాంతీయ సమన్వయ విద్యాకేంద్రం డైరెక్టర్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 18 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూ చించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఏపీ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 08457 – 223826, 7382929615 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

10 రోజుల్లో విస్తరణ



పునర్వ్యస్థీకరణలో అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి, ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి, మండలి చైర్మన్ స్వామిగౌడ్, కోవా లక్ష్మికి స్థానం కల్పించే అవకాశం ఉందని భావిస్తు న్నారు. ఇటీవలే టీడీపీలో నుంచి పార్టీలోకి వచ్చిన ఉమా మాధవ రెడ్డిని కూడా మంత్రివర్గంలోకి తీసుకోవచ్చని విస్తృత ప్రచారం జరుగుతోంది.

నాయినికి రాజ్యసభ సీటు? : ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో కొందరికి ఉద్వాసన పలికే అవకాశాలు ఉన్నాయని వినిపిస్తోంది. వివిధ కారణాలతో హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు, పర్యాటక శాఖ మంత్రి అజ్మీరా చందూలాల్, వైద్యారోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డిని మంత్రివర్గం నుంచి తప్పించవచ్చని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నాయిని రాజ్యసభకు పంపే అవకాశం ఉందని భావిస్తున్నారు. శాఖపై పట్టు సాధించకుండా పద్మారావు సికింద్రాబాద్‌కే పరిమితమయ్యారన్న విమర్శలు ఉన్నాయి. అనారోగ్యంలో చందూలాల్ సక్రమంగా విధులు హాజరుకాకపోవడంతో పర్యాటక శాఖ ప్రగతి దెబ్బతింటోందన్న వాదనలు ఉన్నాయి. వైద్యోరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి స్పీడు తగ్గించారన్న విషయం సీఎం దృష్టికి వెళ్లింది. దీనితో పాటు ఆయన కుటుంబీకులు రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు హైదరాబాద్‌నగరంలో వివాదాస్పద భూములను గుర్తించి కొనుగోలు చేసి, ఆక్రమించుకుంటున్నారన్న బలమైన ఆధారాలతో ఇటీవల సీఎంకు ఫిర్యాదు అందినట్లు సమాచారం. దీంతో లక్ష్మారెడ్డిని మంత్రివర్గం నుంచి తొలిగించే అవకాశం ఉందన్న ప్రచారం ఊపందుకుంది. మొత్తంమీద మంత్రివర్గ పునర్వ్యస్థీకరణకు కేసీఆర్ కసరత్తు ప్రారంభించారన్న సమాచారంతో ఆశావాహులు ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు. మరోవైపు ఉన్నవారిలో ఎవరిపై వేటు పడుతుందోనన్న భయం ఉంది. మంత్రివర్గ పునర్వ్యవస్తీకరణపై సీఎం ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో? ఎవరికి పదవీకట్టబెడుతారో? ఎవరికి ఉద్వాసన పలుకుతారన్న అంశంపై మరి కొద్దిరోజులు వేచిచూడాల్సిందేమరీ..!

మొదటి పేజీ తరువాయి

నవ్యాంధ్రకు చంద్ర గ్రహణం

నియోజకవర్గంలో నడుస్తున్నప్పుడు నా దగ్గరకు చాలా మంది వచ్చారు. పెద్ద చదువులు చదువుకున్నా చేయడానికి ఉద్యోగాలు లేవన్నా అని ఆవేదన వ్యక్తం చేశారు, అన్నా దగ్గర్లో దుగ్గరాజపట్నం ఉందన్నా విభజన చట్టంలో దుగ్గరాజపట్నం పోర్టును నిర్మిస్తామని హామీ ఇచ్చారు. 2018 కల్లా పోర్టు తొలిదశను పూర్తి చేస్తామని చెప్పారు. కానీ, బాబు అధికారంలోకి వచ్చాక దుగ్గరాజపట్నం పోర్టుకు బదులు వేరేది ఏదైనా ఇస్తే బావుంటుందని కేంద్రానికి లేఖ రాశారని ఆవేదన చెందారు. చంద్రబాబు ఎవరన్నా మా దుగ్గరాజపట్నం పోర్టును వద్దనడానికి, ఆయన ఎవరన్నా ప్రత్యేక హోదా వద్దు అని చెప్పడానికి అని ప్రశ్నించారు. నెల్లూరు జిల్లా పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలనే ఆలోచన చంద్రబాబుకు లేదు. రాష్ట్రానికి చంద్రగ్రహణం పట్టింది. కృష్ణపట్నం పోర్టును చూస్తే మనందరికీ వైఎస్ఆర్ గుర్తొస్తారు. తొమ్మిదేళ్లలో బాబు చేయలేదని కేవలం ఐదేళ్లలో వైఎస్ఆర్ చేసి చూపించారు. కృష్ణపట్నం పోర్టును కట్టించారు. స్థానికులకు ఉద్యోగాలు వచ్చేలా చూశారు. ఆయన పోయిన తర్వాత మళ్లీ పరిస్థితి దారుణంగా తయారైంది. ఇదే గూడురు మున్సిపాలిటీలో మంచినీటికి కటకటలాడాల్సిన పరిస్థితి. కండలేరు నుంచి గూడురు పట్టణానికి వైఎస్ఆర్ మంచినీరు అందించారు. ఆ పైపులైన్ల ద్వారా మంచినీరు ఇవ్వలేని పరిస్థితిలో బాబు ప్రభుత్వం ఉంది.

ఇదే గూడురులో ఫ్లై ఓవర్ పాత, కొత్త టౌన్లను కలుపుతుంది. ఆ ప్రాజెక్టును సగభాగం వైఎస్ఆర్ పూర్తి చేశారు. బాబు గద్దెనెక్కాక ఆ ఫ్లై ఓవర్ పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఇదే గూడురు నియోజకవర్గంలో నిమ్మపంట అధికంగా వేస్తారు. దాదాపు 40 వేల ఎకరాల్లో నిమ్మపంట వేస్తున్న రైతుల బాధలు వర్ణనాతీతం. 80 కేజీల నిమ్మకాయలు 500లకు కొనుగోలు చేస్తున్నారు. మేం ఎలా బ్రతకాలి అని రైతులు అడుగుతున్నారు. సరుగుడు పంట రైతుల పరిస్థితి ఇంకా దయనీయంగా ఉంది.

పంట పండించేందుకు, అమ్ముకునేందుకు రైతులు కుస్తీ పట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రాంతంలో రైతుల పరిస్థితులు బాధను కలుగజేస్తున్నాయి. నాకు లంచం ఎంతిస్తున్నారు అనే పరిస్థితిలో చంద్రబాబు పాలన ఉంది. గూడురు పక్కనే ఉన్న బుర్రిపాలెంలో పక్కన పేదలకు ఇళ్లట. మూడు వందల అడుగుల్లో ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని ఊదరగొట్టారు. అడుగుకు ఖర్చు రూ. 2 వేలట. అప్పుడు పేదవాడు ఇంటి కోసం ఆరు లక్షలు



కట్టాలి. అదే ఫ్లాట్‌కు అడుగుకు రూ. వెయ్యి కంటే ఎక్కువ కాదు. ఫ్లాట్స్‌లో ప్రత్యేక వసతులు ఏమీ కల్పించడం లేదు. మార్బుల్స్ లేవు. లిఫ్టులు లేవు. ఏమీ లేని వాటికి అడుగుకు రూ. 850 నుంచి రూ.900 వరకూ మాత్రమే ఖర్చు అవుతుంది. అలాంటిది రూ. 2 వేలు అంటున్నారు. మొత్తం ఆరు లక్షల్లో ఒకటిన్నర లక్ష కేంద్ర ప్రభుత్వం, ఒకటిన్నర లక్ష రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. మిగతాది 20 ఏళ్ల పాటు నెలకూ రూ. 3వేల చొప్పున పేదవాడు చంద్రబాబు లంచాలకు కట్టాలి. చంద్రబాబు నిర్మిస్తున్న ఇళ్ల పక్కనే ఇందిరమ్మ గృహాలు కనిపిస్తాయి. ప్రతి పేదవాడు సొంత స్థలంలో ఇల్లు కట్టుకున్నాడు." అని పేర్కొన్నారు.

రాష్ట్రానికి రూ. 2500 కోట్లు

ప్రముఖ నిర్మాణ సంస్థ అయిన లాలు గ్రూపుతో రూ. 2500కోట్ల పెట్టుబడులకు ఎంఓయూ కుదిరింది. దీనితో పాటు షెట్టి గ్రూప్‌తో మెగా షాపింగ్‌మాల్‌తో పాటు ఫుడ్‌ప్రాసెసింగ్ ప్లాంట్ నెలకొల్పేందుకు వేర్వేరుగా ఒప్పందం కుదరింది. మూడు మెగా పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. షెట్టి గ్రూప్ ఫార్మాస్యూటికల్స్, ఫుడ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, రీటైల్, ట్రేడింగ్, అడ్వర్టైజింగ్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలలో పెట్టుబడులు పెట్టనున్నాయి.

ఈ ప్రాజెక్టులు మూడు నుంచి అయిదేళ్లలో పూర్తి కానున్నాయి.

20 ఎకరాల స్థలంలో ఫార్మాస్యూటికల్ మాన్యుఫాక్చరింగ్ ఏర్పాటు చేయనున్నారు. మెడికల్ పరికర తయారీ యూనిట్ ఏర్పాటు (డయాలసిస్ సహా మెడికల్ ఎక్విప్మెంట్ మెషీన్స్, మెడికల్ ఎయిడ్స్, హాస్పిటల్ ఫర్నిచర్, మొదలైనవి) సుమారు 20 ఎకరాల స్థలంలో నిర్మాణం చేపట్టనున్నారు.

హైదరాబాద్ సుల్తాన్‌పూర్ మెడికల్ డివైస్ పార్కులో. గ్రీన్‌ఫీల్డ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ మొత్తం 500 పడకలు ఏర్పాటు చేసేందుకు మొత్తం 20 ఎకరాల భూమిలో ఉన్నత విద్య సంస్థలు – మెడికల్, ఇంజనీరింగ్ సుమారు 50 ఎకరాలలో ఏర్పాటు చేయనున్నారు. అరబ్‌దేశాల్లో ప్రముఖ నిర్మాణ సంస్థ అయిన లాలూ గ్రూప్ ఆప్ కంపెనీ రాష్ట్రంలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. రాష్ట్రంలో ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమతో పాటు మెగా షాపింగ్ మాల్ నిర్మాణానికి రూ. 2500 కోట్లు లేదా 1.45 బిలియన్ డాలర్లు) పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థతో ఒప్పందం కుదిరింది.



మూడు మాసాల్లోగా నిర్మాణ పనులు ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా లాలూ సంస్థల చైర్మన్ యూసూఫ్‌అలీ మాట్లాడుతూ భారత దేశంలో ముఖ్యంగా తెలంగాణలో తాము పెట్టుబడులు పెట్టడం సంతోషంగా భావిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు ఎంతో ప్రోత్సహాన్ని అందిస్తున్నదన్నారు. తెలంగాణాలో పెట్టుబడులు పెట్టేందుకు నిర్మాణ సంస్థలు ముందుకురావడంపై మంత్రి కేటీఆర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్న వారికి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటున్నదన్నారు.

ఒప్పందంలో ముఖ్యాంషాలు : 2,500 కోట్లు లేదా 1.45 బిలియన్ డాలర్ల పెట్టుబడి, షాపింగ్ మాల్ యొక్క 1.8 మిలియన్ చదరపు అడుగుల్లో నిర్మాణం

★ ఆహార ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు ★ లాజిస్టిక్స్ పండ్ల ఎగుమతి కోసం ఎగుమతి ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణం ★ 3 నెలల్లో పనులకు శంకుస్థాపన ★ సుమారు 6,000 మందికి ఉపాధి లభిస్తుంది.

తిరుగులేని నారీ శక్తి



యాదవ్‌ను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోడీ పరోక్ష విమర్శలు చేశారు. ఢిల్లీలో జరిగిన ఎన్‌సీసీ ర్యాలీకి ఆయన హాజరై మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అవినీతికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి యువత సహకారం అందించాల్సిందిగా ఆయన పిలుపు ఇచ్చారు. అవినీతికి పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోను వదిలి పెట్టేది లేదని ఆయన హెచ్చరించారు. అనంతరం మాట్లాడుతూ ఆధార్ అనుసంధానం గురించి ప్రస్తావించారు. ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేందుకు, అక్రమార్కుల ఆట కట్టించేందుకు ఆధార్ అనుసంధాన కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతోందని ఆయన తెలిపారు. భారత అభివృద్ధికి ఆధార్ ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు. పక్కదారి పట్టిన దాదాపు రూ. 60 వేల కోట్లను ఆధార్ అనుసంధానం తీసుకువచ్చిన తరువాత అధికారులు పట్టుకోగలిగారని మోడీ చెప్పారు. అవినీతి కేసులో జైలుకు వెళ్లిన మాజీ సీఎంలు లాలూ ప్రసాద్ యాదవ్, జగన్నాథ మిశ్రా, ఓపీ చౌతాలాను ఉద్దేశించి ఆయన పరోక్ష విమర్శలు చేశారు. 'అవినీతికి పాల్పడిన సంపన్నులను ప్రభుత్వం ఏమీ చేయదనే భావన ప్రజల్లో ఉంది. కానీ అది తప్పు. అవినీతికి పాల్పడిన ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులు నేరం రుజువై జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. అవినీతికి పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. భారతదేశ యువత అవినీతికి అంగీకరించేందుకు సిద్ధంగా లేరు. నల్ల ధనానికి అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు వాళ్లు పోరాడుతున్నారు. ఈ పోరాటం భవిష్యత్ యువత కోసమే' అని మోడీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన డిజిటల్ లావాదేవీలను యువత ప్రోత్సహించాల్సిందిగా పిలుపు ఇచ్చారు. భీమ్ యాప్ ద్వారా లావాదేవీలు జరపాల్సిందిగా మోడీ సూచించారు.



అభివృద్ధి చేయనోళ్లు అడ్డుపుల్లలేస్తున్నరు

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, మేజర్‌న్యూస్ : స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎక్కువ కాలం దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేయలేద ని, నేడు జరుగు తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అడ్డుపుల్లలు పెడుతున్నా రని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి విమ ర్శించారు. దండు మైలారం, రా యపోల్, ముక్కునూర్, పోల్కం పల్లి, నాగన్‌పల్లి గ్రామాలకు చెందిన జోన ల్ స్థాయి పార్టీ కార్యకర్తల శిక్షణా శిబిరా నికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హా జరై ప్రసంగించారు. మండల పార్టీ అధ్యక్షుడు యెంపల్లి నిరంజన్‌రెడ్డి అ ధ్యక్షతన జరిగిన శిక్షణా తరగతులలో ఎమ్మెల్యే మాట్లా డుతూ.. హైదరా బాద్ నగరానికి కూతవేటు దూరంలో ఉన్న ఇబ్రహీంపట్నం నియో జకవర్గంలో కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి జరుగలేదని, నేడు రోడ్లు, విద్యు త్, గ్రామాల్లో మౌళిక వసతులలో శరవేగంగా అభివృద్ధి జరుగుతుంటే త ట్టుకో లేకపోతున్నారని అన్నారు. ఫార్మాసిటి ఏర్పాటుతో ఈ ప్రాంతం తెల ంగాణకు కేంద్రంగా మారుతుందని అది భరించలేక కాంగ్రెస్ వాళ్లు ప్రజ లలో అనవసర భయాలను రేకెత్తించడానికి ప్రయత్నిస్తున్నారని దుయ్య బట్టారు. ఫా ర్మాసిటీ, పరి శ్రమల ఏర్పాటుతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరు గపడడమే కాక, పరోక్షంగా ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ సత్తు వెంకటర మణారెడ్డి, డాక్టర్ ఆనంద్, డాక్టర్ పోలోమి, సర్పంచ్‌లు భర్తల కళమ్మ, చీమల మారెమ్మ, ఎంపిటీసీ దేరంగుల సావిత్రి, గౌని వెంకటేష్ గౌడ్, కొప్పు జంగయ్య, సింగిల్ విండో చైర్మెన్ ఎల్లారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ పొన్నాల జగ దీష్, జి.శ్రీనివాస్‌రెడ్డి, బీసీ శేఖర్‌రెడ్డి, జంగారెడ్డి, బాలుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

- పోలియే రహిత సమాజ నిర్మాణానికే పల్స్ పోలియో కార్యక్రమం
- రెండు పల్స్ పోలియో చుక్కలు చిన్నారుల నిండు జీవితాల్లో వెలుగులు నింపుతాయి
- పిల్లలు తల్లుల సంక్షేమం కోసం ఎన్నోపథకాలు అమలు చేస్తున్నాం
- పిల్లలకు ఆరోగ్య సమస్యలు రాకుండా పల్స్ పోలియో చుక్కలు దోహదపడుతాయి
- రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రి ఈటెల రాజేందర్



కరీంనగర్ –సూర్యప్రధానప్రతినిధి: పోలియే రహిత సమాజ నిర్మాణం, దేశంలో పోలియోను శాశ్వతంగా నిర్మూలించుటకే ప్రభుత్వ పల్స్ పోలియే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటెల రాజేంధర్ అన్నారు. ఆదివార ం దన్గర్ వాడి ఉన్నత పాఠశాలలో మంత్రి ఎంపి వినోద్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి పిల్లలకు పోలియే చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు దేశంలో పోలియే కేసులు ఎక్కడా నమోదు కాకున్నా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా దేశంలో శాశ్వతంగా పోలియోను నిర్మూలించుటకు ప్రతి 6నెలలకు ఒకసారి పల్స్‌పోలియే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు.రెండు పల్స్ పోలియే చుక్కలు చిన్నారుల నిండు జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. పోలియో వ్యాధి ద్వారా పిల్లలు అంగవైకల్యం చెందే అవకాశాలు ఉంటాయని దానిని నిర్మూలించుటకే పల్స్ పోలియే చుక్కలు ప్రతి 6 నెలలకు ఒకసారి వేస్తున్నారని తెలిపారు. ప్రతి తల్లి తండ్రులు అప్పుడు పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల పిల్లలందరికి పల్స్ పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తు జీవితానికి బాటలు వేయాలని అన్నారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పిల్లలు తల్లుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్యవంతంమైన తెలంగాణ నిర్మాణానికి తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండి పుట్టిన తర్వాత పౌష్టికాహారాన్ని అందిస్తు పిల్లలందరు ఆరోగ్యవంతంగా ఉండుటకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఒకప్పుడు తమిళనాడు ఆరోగ్యవంతంలో ముందండేదని, రాబోవు కాలంలో ఆరోగ్యవంతమైన తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు.

ప్రభుత్వం ఇస్తున్న పోలియో చుక్కలను పిల్లలందరికి వేయించి విజయవంతం చేయాలని కోరారు. పార్లమెంట్ సభ్యులు బోయినిపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతు దేశంలో శాశ్వతంగా పోలియే నిర్మూలించుటకు పల్స్‌పోలియే కార్యక్రమం దోహదపడు తుందని అన్నారు. పోలియో వల్ల పిల్లలు వికలాంగులుగా మారే అవకాశం ఉందని అందుకే ప్రభుత్వం గత 30-40 సంవత్సరాల నుండి పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. పోలియోతో పాటు టీ.బి, లెప్రసీని కూడా శాశ్వతంగా నిర్మూలించుటకు ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అనేక కార్యక్ర మాలు నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తుల ఉమ మాట్లాడుతు పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే పల్స్ పోలియో చుక్కలు వేయిం చాలని అన్నారు. పిల్లలకు ఆరోగ్య సమస్యలు రాకుండా పల్స్ పోలియో చుక్క లు దోహదపడుతాయని అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5సంవత్స రాలలో పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించి పిల్లలను పోలియో వ్యాధి నుండి కాపాడాలని, వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలని అన్నా రు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు నారదాసు లక్ష్మణ్‌రావు, శాసన సభ్యులు గంగుల కమలాకర్, నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, డిప్యూటి మేయర్ గుగ్గిల్ల రమేష్, నగరపాలక సంస్థ కమీషనర్ శశాంక, కార్పోరేటర్ చల్ల స్వరూపారాణి, సునీల్‌రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా, రాజేశం, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. రవీందర్ తదితరలు పాల్గోన్నారు

కాంగ్రెస్‌వైపు నామా చూపు?



- ఉమ్మడి రాష్టంలో తెలుగుదేశంలో కీలంగా వ్యవహరించారు
- ఖమ్మం జిల్లాలో బలమైన సామాజిక వర్గం
- ఖమ్మం ఎంపి అభ్యర్థిగా బరిలోకి దిగే ఆవకాశం
- నామ రాజకీయ అడుగులపై టీఆర్‌ఎస్ ఆరా
- కాంగ్రెస్‌లోని ముఖ్య నేతల సంప్రదింపులు

(మేజర్‌న్యూస్ బ్యూరోఖమ్మం): తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు నామా నాగేశ్వరరావు కాంగ్రెస్ వైపు చూస్తున్నారా? తెలుగుదేశంకు గుడ్‌బై చెప్పనున్నారా? తెలుగుదేశం నుంచి బయటకు వెళ్లి ఏ పార్టీలో చేరతారు? కాంగ్రెస్సా? టిఆర్‌యస్సా అనే చర్చ ఖమ్మంజిల్లాలో ఆశక్తికరంగా జరుగుతుంది. రాజకీయాలకు గుడ్‌బై చెప్పి సైలెంట్‌గా ఉండి వ్యాపారాలు చేసుకునేందుకు కూడా ఆలోచనలుచేస్తున్నట్లు సమాచారం. అయితే తన కోసం కాక పోయిన తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం రాజకీయాల్లో ఉండాల్సిందేననే నిశ్చితాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. తెలుగదేశం పార్టీని వదిలి వెళ్ళటం ఆయనకు ఇష్టలేకపోయినా పరిస్థితుల ప్రభావం రాజకీయ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని అడుగులు వేసేందుకు సిద్దమైనట్లు అంత్యంత విశ్వసనీయ సమాచారం. ఈ విషయాన్ని తమఅధినేత చంద్రబాబుకు చెప్పేందుకు ఆదును కోసం చూస్తున్నట్లు తెలుస్తుంది. దీనిపై ఆయన గత కొన్ని రోజులుగా తర్జన భర్జనలు మల్లగుల్లాలు పడుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అనేక మంది ఆయన సన్నిహితులు తెలంగాణలో తెలుగుదేశం కోలుకోవటం కష్టమని అందువల్ల వేరే దారి చూసుకోవాలని సలహాలు ఇస్తున్నారని తెలుస్తుంది. 2004 ఎన్నికల సమయంలో తెలుగుదేశంలో చేరిన నామా ఖమ్మంలోకసభకు కాంగ్రెస్ అభ్యర్థి రేణుకాచౌదరిపై పోటిచేసి మొదటిసారి ఓడిపోయారు. తిరిగి 2009 ఎన్నికల్లో ఖమ్మం నుంచి రేణుకాచౌదరిపై పోటీచేసి లక్షా 25వేల ఓట్లమెజార్టీతో గెలుపొందారు. పార్టీలో చేరిన కొద్దికాలానికే అప్పటి వరకు పార్టీలో జిల్లాను శాసించిన తుమ్మల అధిపత్యాన్ని తగ్గించారు. జిల్లా తెలుగుదేశంలో తన మాటకు తిరుగు లేకుండా నడిపించారు. తెలుగుదేశంలో బలహీనపడటంతో నామా చూపు ఎటు వైపు అనే చర్చ గత కొన్ని రోజులుగా జరుగుంది. కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు బ్రేకింగ్ న్యూస్ సైతం వచ్చాయి. అయితే ఆయన దాన్ని ఖండించలేదు. కాని చానల్ వాళ్లకు చెప్పి ఆబ్రేకింగ్ న్యూస్‌ను నిలిపివేయించినట్లు సమాచారం. తెలంగాణలో తెలుగుదేశం నుంచి ఒక్కక్క టిడిపి నాయకుడు సైకిల్ దిగుతున్నారు. తెలంగాణ తెలుగుదేశంలో నెలకొన్న గందరగోళం నేపద్యంలో ఇందులో ఉంటే తమకు రాజకీయభవిష్యత్ లేదని గ్రహించిన నాయకులు ఇప్పటికే టిఆర్‌యస్‌లో , కాంగ్రెస్‌లో చేరారు. ఆపరేషన్ ఆకర్ష్‌కు పార్టీ నుంచి గెలచిన 15 మందిలో 12 మంది టిఆర్‌యస్‌లో చేరగా ఒక్క రేవంతరెడ్డి మాత్రం కాంగ్రెస్‌లో చేరి కేసీఆర్ పాలనపై నిప్పులు జరుగుతున్న సంగతి తెలిసిందే . ఇంకా మరి కొందరు చేరేందుకు సిద్ధం అవుతున్నారు. ఇటీవలనే ఎలిమినేటి మాధవరెడ్డి బార్య ఉమామాదవరెడ్డి ఆమె కుమారుడు టిఆర్‌యస్ తీర్ధం పుచ్చుకున్నారు. చంద్రబాబుకు ముఖ్య అనుచరుడుగా ఉన్న పొలిట్‌బ్యూరో సభ్యుడు నామా నాగేశ్వరరావు కూడా తన దారి తాను చూసుకునేందుకు సిద్దపడుతున్నట్లు తెలుస్తుంది. తెలంగాణలో తెలుగుదేశంకు పెద్ద జబ్బుచేసిందని దీనికి సర్జరీ చేసినా ఉపయోగం లేదనే అభిప్రాయంతో ముఖ్యనేతలు సైతం ఉన్నట్లు తెలుస్తుంది. మరికొందరు తమకు టిఆర్‌యస్‌తో ఎన్నికల పొత్తు ఉంటుందని అందువల్ల ఇక్కడ కూడా కొన్ని నియోజకవర్గాల్లో పొత్తులో భాగంగా గెలుస్తామనే ఆశతో ఉన్నారు. అయితే వీరి పొత్తుపై రాజకీయ పరిశీలకులు మాత్ర సాధ్యం కాదనే అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు. తెలంగాణ ఎర్పడటం ఆంధ్రవాళ్లకు ఇష్టలేదు. అయినా విడగొట్టారు. ఇందుకు చంద్రబాబు కూడా కారణమనే అభిప్రాయం ఉంది. తెలంగాణ ఆంధ్ర ప్రజల మధ్య ఇంకా కొన్ని సమస్యలపై తేడాలు ఉన్నాయి. పైగా తెలుగుదేశం ఆంధ్రా వాళ్ల పార్టీ అని అందువల్ల వాల్లతో కలవటంపై విమర్శలు వచ్చి అసలుకే మోసం వస్తుందనే అబిప్రాయాలు ఉన్నాయి. అయితే అదే సందర్భంలో తెలంగాణలో ఉన్న ఆంధ్రావాళ్ళ ఓట్లు టిఆర్‌యస్‌కు రావాలంటే తెలుగుదేశంతో పొత్తు ఉంటే సాధ్యమనే వాదన కూడా ఉంది. ఈ పరిస్థితుల్లో తెలుగుదేశంతో పొత్తుపై కూడికలు తీసివేతల్లో టిఆర్‌యస్ ఉంది. అంతే కాకుండా ఆంధ్రాలో టిఆర్‌యస్‌తో పొత్తు వల్ల నష్ట జరుగుతుందనే ఆందోళన కూడా లేకపోలేదు. అసలు తెలంగాణలో ఉన్న తెలుగు దేశాన్ని టిఆర్‌యస్‌లో విలీనం చేయాలని సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు అన్న మాటలు పెద్ద దుమారాన్నే లేపాయి. దీనిపై తెలుగుదేశం తెలంగాణ నేతలు ఇచ్చిన సంజాయిషీలను ఎవరు నమ్మె పరిస్థితిలో లేరు. దీంతో దేశ వ్యాపితంగా గురింపు పొందారు. 1999లోనే కాంగ్రెస్‌లో ఉన్న ముఖ్యనేతల ద్వారా ఖమ్మం పార్లమెంట్‌కు సీటు కోసం ప్రయత్నాలు చేశారు. అప్పటి వర్కింగ్ కమిటీలో ముఖ్యుడు అర్జున్‌సింగ్ ద్వారా టిక్కెట్ ప్రకటించే సమ యంలో స్థానిక నేతలు ఎదురు తిరిగారు. దీంతో హైకమండ్ వెనక్కు తగ్గింది. ఆ తరువాత ఆయన టిడిపిలో చేరిఅధినేత కోటరిలో ముఖ్యడైయ్యాడు.తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన తరువాత 2014 లో జరిగిన పార్లమెంట్‌ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పోటీచేసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతిలో కేవలం 12 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. అందువల్ల తనదారి తాను చూసేకునేందుకే నామా మొగ్గుచూపుతు న్నారని తెలుస్తుంది. ఇందుకు టిఆర్‌యస్ సరైనా వేదిక కాంగ్రెస్సా అనే మీమాంసలో ఉన్నారు. సంవత్సర కాలం క్రితం బిజెపి ఆకర్ష పథకంలో భాగంగా నామాలాంటి వారికోసం వలవేసినట్లు ప్రచారం జరిగింది. రాజ్యసభ సీటు ఇచ్చి కేంద్రమంత్రి పదవి ఇస్తే త ప్ప ప్రయోజనం సూన్యం. అందుకు బిజెపి అంగీకరించే వీలు లేదు. ఇక టిఆర్‌యస్ పార్టీ తుమ్మల చేరిక కన్నా ముందుగానే నామకు ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తుంది. అప్పట్లో పార్టీ మారేందుకు సిద్దంగాలేని నామ ఆ ప్రాతిపాదనను సున్ని తంగానే తిరస్కరించారు. 2004 టిడిపి నుంచి పోటిచేసి ఓడిపోయిన నామకు వైయస్ రాజశేఖర్‌రెడ్డి కూడా తమ పార్టీలోకి వస్తేరాజ్యసభ ఇస్తామని చెప్పిగా అందుకు ఆయన దాన్ని కూడా సున్నితంగా తిరస్కరించినట్లు విశ్వస నీయసమాచారం. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నామ దారేటు అనే చర్చ బలంగా జరుగుతుంది. ఒక వేళ టిఆర్ యస్‌లో చేరాలంటే తుమ్మల అంగీకరించక పోవచ్చు. కాంగ్రెస్‌లో కూడా రేణుకాచౌదరి నామా లాంటి బలమైన తన సామాజిక వర్గం నేతపైగా స్థానికుణ్ణి అంగీకరి స్తుందా? అనే సందేహాలు కూడా లేకపోవలేదు. అయితే నామా ఏ పార్టీలో చేరినా ఆపార్టీకి ప్లాస్ పాయింట్‌గానే ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి. నామ చేరికను అటు కాంగ్రెస్‌లోనూ ఇటు టిఆర్‌యస్‌లోనూ వ్యతిరేకించే వాళ్ళు ఉన్నా రాజకీయ అవసరాల రిత్యా ఏచిన్న ఆవకాశాన్ని ఇటు టిఆర్‌యస్ కాని అటు కాంగ్రెస్ కాని వదలుకోక పోవచ్చు. నామ టిఆర్‌యస్‌లో చేరితే ఎంపిగా టిక్కెట్ ఇస్తారా? ఇస్తే ఇప్పుడున్న పొంగులేటి పరిస్థితి ఏమిటి? అయితే పొంగులేటికి ముఖ్యమంత్రి కేసీఆర్ వైకాపా నుంచి టిఆర్‌యస్‌లో చేరే సందర్భంగానే తిరిగి ఖమ్మం పార్లమెంట్ టిక్కెట్ హామి ఇచ్చినందున నామ టిఆర్‌యస్‌లో చేరే చాన్సు తక్కువే. రాజకీయాల్లో ఎప్పుడు ఏమి జరుగుతుందో చెప్పలేని పరిస్థితి . ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ఏమి జరుగుతుందనే ది వేచిచూడాల్సిందే.

జాన్‌విల్సన్‌కు మందకృష్ణమాదిగ సన్మానం

సూర్యాపేటరూరల్,మేజర్‌న్యూస్: ఈనెల 3న హన్మకొండలో సావిత్రిభాయి పూలే అవార్డు సన్మానగ్రహిత యంఈఎఫ్ రాష్ట్రఉపాధ్యాక్షులు చింతజాన్ విల్సన్‌మాదిగను ఆదివారం ఉస్మానియాయూనివర్సీటిలో యంఈఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రొఫెసర్, డా,, యం. క్రిష్ణయ్య అధ్యక్షతన యంఆర్‌పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణమాదిగ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాన్‌విల్సన్ విద్యార్థి దశ నుండి సమాజం, జాతి కోసం పనిచేస్తున్నారని కొనియాడారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర స్టీరింగ్‌కమిటి మెంబర్ కె. అంజయ్య, యంఈఎఫ్ నల్గొండ అధ్యక్షులు మల్లెపాక వెంకన్న, సూర్యాపేట జిల్లా వర్కింగ్ అధ్యక్షులు ఉట్కూరి జానకిరాములు, ఓయు విద్యార్థి, యంఎస్‌ఎఫ్ ఇంచార్జ్ పల్లెల సుధాకర్, కోమ్ము శేఖర్, అంధ్రప్రదేశ్ అధ్యక్షులు డి. బ్రహ్మయ్యమాదిగ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

భానుపురి, మేజర్‌న్యూస్: ప్రైవేట్ టీచర్లకి ఉద్యోగ భద్రత కల్పించాలి తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వళికి రమేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆ సంఘ కార్యాలయంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫెడరేషన్ అనేది ప్రైవేట్ టీచర్‌లకొరకు ఏర్పడిందన్నారు. రాష్ట్రం ప్రభుత్వం జీవోనెం 1ను అమలు చేయాలని ఒక సంవత్సరముతో కూడిన వేతనంతో పాటు ఉద్యోగం, ఆరోగ్యభద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చే శారు. అదనపు పని గంటలు తగ్గించాలని, ప్రైవేట్ ఉపాద్యాయుల పిల్లలకి ఉచిత విద్య అందించాలని కోరారు. అన్ని విద్యాసంస్థలలో ప్రైవేట్ టీచర్లకు హెత్త్ కార్డులు, వర్క్‌షాపులను పాఠశాల పనిదినాలలో మాత్రమే నిర్వహించాలని అదనపు పనిగంటలకు టిఏడిఏ ఇవ్వాలని కోరారు. ఈసమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి దొసపాటి వీరు, కోడూరి ఉపేందర్, జిల్లా ఉపాద్యాక్షులు షేక్ ఇమ్రాన్, కె. శశిధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పౌల్, మండల అధ్యక్షులు కాసర్ల సునీల్‌రెడ్డి, ప్రవీణ్, వెంకట్‌రెడ్డి, షాబుద్దీన్, గంగయ్య, వివిధ మండల అధ్యక్ష,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రాక్షస ప్రభుత్వం కాదు... రైతు సంక్షేమ ప్రభుత్వం

- చెరకు ఫ్యాక్టరీలు ప్రారంభించాలని రైతులు కోరడం లేదు
- నిజాంచక్కెర ఫ్యాక్టరీలు ప్రారంభిస్తే ఉత్సవ విగ్రహాలుగా నిలుస్తాయి
- ఫ్యాక్టరీలపై కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది
- రాబోయో ఎన్నికల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్లు దక్కవు
- ముఖ్యమంత్రిని విమర్శించే అర్హత రేవంత్‌రెడ్డికి లేదు
- అవినీతికి అడ్రస్ రేవంత్‌రెడ్డి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి




కరీంనగర్ –సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో రాక్షస ప్రభుత్వం కొనసాగడం లేదని కొంత మంది కాంగ్రెస్ రాక్షసులకు తమ పాలన రాక్షస పాలన లాగా కనిపిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎద్దేవ చేశారు. ఆదివారం జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణం రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు సబ్సిడిపై అందించే వ్యవసాయ యంత్రాలను ఆయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతల అభ్యున్నతి కోసం వ్యవసాయ రంగానికి ప్రతి బడ్జెట్‌లో కోట్లాది రూపాయాలను కేటాయించడం జరుగుతుందని అన్నారు. అవినీతి పరులు తమ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకే విమర్శలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రాక్షస ప్రభుత్వం నడుస్తుందని రేవంత్‌రెడ్డి విమర్శించడం సమంజసం కాదని తెలిపారు. రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసులో కోట్లు తీసుకుని పట్టుబడ్డ అవినీతి పరుడని అన్నారు. అలాంటి అవినీతి పరునికి రాష్ట్రంలో మంచి ప్రభుత్వం ఉన్న ఆయన కళ్లకు ఆ విధంగానే కనిస్తుందని తెలిపారు. చక్కెర కర్మాగారాలను తెరిపించాలని రైతులు కోరడం లేదని కొందరు ఫ్యాక్టరీలను రాజకీయం చేసి వారి లబ్దికోసమే రాదంతం చేస్తున్నారన్నారు. నిజాం చక్కెర కర్మాగారాలను తెరిపిస్తే ఉత్సవ మూర్తుల్లాగా నిలుస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి వ్యవసాయాదారునికి లబ్ది చేకురేలా అనేక సంక్షేమపథకాలను ప్రవేశపెట్టిందన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతులకు ఎకరానికి రూ.4వేల చొప్పున పెట్టుబడి ఉచితంగా అందిస్తుందని అన్నారు. అదే విధంగా రైతు పండించే పంట పెట్టుబడి నుండి పండించిన పంట కొనుగోలు వరకు రాష్ట్ర ప్రభుత్వం భాధ్యతగా తీసుకొని మద్దతు ధర చెల్లించి కోనుగోలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో రైతు సమన్వయ కమిటిలను ఏర్పాటు చేసి భాధ్యతతో రైతులకు అన్ని పథకాలు అందెలా కృషి చేస్తుందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఆదర్శ రైతులను ఎంపిక చేసిన విధంలో వారి వారి కారు డ్రైవర్లకు కావల్సిన వాళ్లను ఎంపిక చేసి నెలకు రూ.వెయ్యిచొప్పున అందించిన ఘనత ఆ ప్రభుత్వాలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం రైతు సమన్వయ కమిటి సభ్యులకు ఎలాంటి ఉపకార వేతనం అందించకుండా జవాబుదారితనంతో రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, రైతుల మధ్య వారదిగా నిలుస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం భూ సందరీకరణ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు శ్రీకారం చుట్టారని తెలిపారు. తద్వారా రాష్ట్రంలోని అన్నదాతల భూ సమస్యలు పరిష్కార దిశకు వచ్చాయన్నారు. మార్చి 11న రైతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా వారి వారి భూములకు సంబంధించిన సమాచారంతో పాసుబుక్కులను పంపిణి చేస్తుందని తెలిపారు. దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం నెంబర్ 1 గా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న సంక్షేమాన్ని చూసి దేశంతో పాటు విదేశి ప్రతినిధులు అర్పిస్తున్నారని అన్నారు. అలాంటి కేసిఆర్‌పై అవినీతిపరుడైన రేవంత్‌రెడ్డికి విమర్శలు చేసే అర్హత లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు రాష్ట్రంలో డిపాజిట్లు దక్కవని జోస్యం చెప్పారు.గతంలో కాంగ్రెస్ పతనం అంచుల్లో ఉండగా తాజాగా రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఐరన్‌లెగ్ పెట్టడంతో ఆ పార్టీ కాస్త పాతలంలోకి వెళ్లిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, రాష్ట్రమార్క్‌ఫేడ్ చైర్మేన్ లోకబాపురెడ్డి, మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి,జడ్పిటిసి సాయిరెడ్డి, మెట్‌పల్లి టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బర్ల సాయన్న, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, తెరాసా నాయకులు, కార్యకర్తలు పలుశాఖల అధికారులు తదితరులు పాల్గోన్నారు.

బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంఎల్‌ఎ



జాజిరెడ్డిగూడెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కోమ్మాల గ్రామంలో ఆదివారం ఎంఎల్‌ఎ గాదరి కిషోర్ కుమార్ హాజరై బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాసర్లపహాడ్ గ్రామంలోచిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి మాట్లాడుతూ 0-5లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, తెలంగాణ రాష్ట్రంలో పోలియో బారిన పడకుండా పూర్తి చిన్నారులను రక్షించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో టిఆర్‌ఎస్ జిల్లా నాయకులు దావుల వీరప్రసాద్, టిఆర్‌ఎస్ మండల నాయకులు అధ్యక్షులు కుంట్ల సురేందర్‌రెడ్డి, యంపిపి దావుల మనీషా, సర్పంచ్ లు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్టంలో ప్రతి తండాకు ఏజెన్సీ హొదా కల్పించాలి



భానుపురి,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో 500 మంది జనాభా కల్గిన తండాలను రెవిన్యూ పంచాయతీలుగా గుర్తించాల ని ప్రతి తండాకు ఎజెన్సీహోదా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ గౌరవ అధ్యక్షులు ధరావత్ ప్రేమ్‌చంద్ నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని జీవివి ఫంక్షన్‌హాల్ నిర్వహించిన సేవాలాల్ సేన జిల్లా మహాసభకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. గిరిజన జనాభా దమాషాప్రకారం 10శాతం రిజ్వరేషన్ కల్పించాలన్నారు. ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ వేడుకలను రాష్ట ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని జిల్లా కేంద్రంలో భారీగా నిర్వహిస్తున్నట్లు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా సేవాలాల్ సేన వ్యవస్థాపక భూక్యా సంజీవ్‌నాయక్ హాజరౌతారని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘురాంరాథోడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిండెంట్ బానోత్ కిషన్‌నాయక్, ఉద్యోగ సంఘం రాష్ట్రనాయక్‌లు పాండు నాయక్, లూనావత్ రవీందర్‌నాయక్, బానోత్ బాలునాయక్, మహిళ అధ్యక్షురాలు అచ్చమ్మ, పద్మబాయి, అమ్మిబాయి, శోభన్, శ్రీనివాస్, రవినాయక్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా క్రీడ సామాగ్రి పంపిణీ



సూర్యాపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని 2వ వార్డులో స్వర్గీయ గండూరి సత్య నారాయణ జయంతి సందర్బంగా ఆదివారం "జీ షాపింగ్‌మాల్" అధినేత గండూరి కృపాకర్‌ఆద్వర్యంలో ఉచిత క్రీడ పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, కౌన్సిలర్ పావనికృపాకర్ చేతులమీదుగా 150మంది యువతకు, చిన్నారులకు రూ. 45వేల వ్యయంతో క్రీడ ఆటవస్తులను ఉచితం గా పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో టిఆర్‌ఎస్ జిల్లా నాయకులు గండూరి ప్రకాష్, గండూరి కృపాకర్, బూరబాల సైదులుగౌడ్, గండూరి సుధీర్, చల్లా లక్ష్మికాంత్, శ్రీనివాస్, సుదర్శన్, బి. సైదులు, కె. శ్రీనివాస్, సాలయ్య, వెంకటేష్, రాచకొండ శ్రీనివాస్, గోపగాని రమేష్, ఇస్మాయిల్, రమేష్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రేస్ ప్రార్ధన మందిరానికి శంకుస్థాపన



భానుపురి,మేజర్‌న్యూస్: పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో గల గ్రేస్ ప్రార్ధన మందిరానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్నిప్రాంతాలకు, మతాలకు పెద్దపీఠవేస్తుందని, జిల్లా కేంద్రంలోని ప్రజలందరు శాంతియుతంగా మెలగాని, సర్వమతాలకు నిలయంగా ఉంటుందన్నారు. గ్రేస్ ప్రార్దన మందిరానికి చెందిన సభ్యుల కృషి అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు గండూరి పావనికృపాకర్, గాజుల రాంబాయమ్మ, కల్లెపల్లి మహేశ్వరి, టిఆర్‌ఎస్‌నాయకులు గండూరి ప్రకాశ్, బూరబాల సైదులుగౌడ్, కల్లేపల్లి దశరథ, సందీప్, నాగరాజు, శేఖర్, గ్రేస్ చర్చి సంఘకాపరి ఏసురత్నం, పాస్టర్లు సామ్యేల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లకురుమలు విద్య ప్రాధాన్యతను గుర్తించాలి

షాద్‌నగర్ ఎమ్మెల్యే ఎల్లనమోని అంజయ్యయాదవ్



ఆమనగల్లు (మాడ్గుల), మేజర్ న్యూస్ : విద్యా ప్రాధాన్యతను గొల్ల కురు మలంతా గ్రహించి తమ పిల్లలను విద్యావంతులుగా చేసేందుకు ముందుకు రావాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జి. జైపాల్‌యాదవ్‌లు పిలుపునిచ్చారు. సంస్కృతీలోనే ఎనలేని పేదరికం అనుభవిస్తున్న గొల్లకురుమల తమలాగే తమ పిల్లలను అడవులు, గుట్టల వెంట గొర్రెలు, మేకలు, బర్రెల కాపరులుగా పంపవద్దని వారు కోరారు. మాడ్గుల మండల కేంద్రంలోని వాసవి కళ్యాణమండపంలో ఆదివారం గొల్లకురుమ నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో గొల్లకురుమల ఆత్మీయ సమ్మేళనం, ఆలోచన పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. నవనిర్మాణ సమితి నియోజకవర్గ కన్వీనర్ ఎమ్మె శివరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మేళనానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, అఖిల భారత యాదవసంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, తలకొండపల్లి మాజీ ఎంపిపి సి.ఎల్ శ్రీనివాస్‌యాదవ్, గొల్లకురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి. నాగేష్‌యాదవ్, ఉస్మానియా యూనివర్సిటి ప్రొఫెసర్ రామ్ షఫర్డ్, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు లాలుయాదవ్‌లతో పాటు మాడ్గుల ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్, ఎంపిటిసిలు అంబల్ల జంగయ్యగౌడ్,గౌని లాలయ్యగౌడ్, నిరంజన్‌జీ, టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు సూధిని కొండల్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభ ప్రారంభ సమయంలో గొల్లకురుమల ఆత్మీయసమ్మేళనంలో ఇతర సామాజికవర్గాల నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరుకావడం పట్ల సభ నిర్వాహణను కొందరు గొల్లకురుమ సంఘం నాయకులు అడ్డుకొన్నారు. దీంతో సభనుండి మాడ్గుల ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్, ఎంపిటిసిలు అంబల్ల జంగయ్యగౌడ్,గౌని లాలయ్యగౌడ్, నిరంజన్‌జీ, టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు సూధిని కొండల్‌రెడ్డిలు వేదిక వద్ద నుండి ఫంక్షన్‌హాల్ బయటకు వెళుతుండగా మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గొల్లకురుమలకు నచ్చజెప్పి తిరిగి ఆయా నాయకులు, ప్రజాప్రతినిధులను వేధికపైకి ఆహ్వానించారు.రాబోవు ఎన్నికల్లో గొల్లకురుమలంతా అధిక సంఖ్యలో బరిలో నిల్చి తమ సామాజికవర్గానికి చెందిన నేతలను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవనిర్మాణ సమితి నియోజకవర్గకన్వీనర్ ఎమ్మె శివరాజ్ కురుమ, నాయకులు బన్నె వరుణ్‌కురుమ, బైకని వెంకటయ్యయాదవ్, బి. నాగయ్య, వంగూరు తిరుపతయ్య, పెద్దయ్యయాదవ్, జె. రమేష్‌యాదవ్, మల్లేష్, మహేష్, అంజయ్యయాదవ్, రాము, నర్సింహ్మా, బీరయ్య, సత్యనారాయణ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో బ్రహ్మకుమారీల యూనిర్శల్ పీస్ రిట్రీట్ సెంటర్ శంకుస్థాపన

విజయవాడ, సూర్య బ్యూరో : రాజయోగసాధన ద్వారా వ్యసనాలు, దురలవాట్లకు దూరం అవ్వటమే కాకుండా సమాజానికి మేలు చేకూర్చే దిశగా సేవలు అందించి సుఖశాంతి, ఆనందాలతో కూడిన నూతన ప్రపంచ శాంతికి పాటుపడుతున్న బ్రహ్మకుమారీల యూనివర్సల్ పీస్ రిట్రీట్ సెంటర్‌ను అమరావతిలో నెలకొల్పేందుకు కృషి చేస్తున్నామని ఆ సంస్థ ప్రతినిధులు రాధా, పద్మజ, సబిత, భారతిలు తెలిపారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారీ సంస్థ ప్రతినిధులు అమరావతిలో ఫిబ్రవరి ఒకటో తేదీన బ్రహ్మకుమారీల యూనిర్శల్ పీస్ రిట్రీట్ సెంటర్ శంకుస్థాపన వివరాలను అందించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రతినిధులు రాధా, పద్మజ, సబిత, భారతిలు మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటో తేదీ ఉదయం 10 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బ్రహ్మకుమారీల ముఖ్య అధినేత్రి దాదీ జానకీలు యూనివర్సల్ పీస్ రిట్రీట్ సెంటర్‌కు శంకుస్థాపన చేయనున్నారన్నారు.

బ్రహ్మకుమారీల సంస్థ ప్రపంచంలోనే పేరెన్నికగన్న ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ అని ఈ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం సంస్థ మానవాళికీ సుఖ, శాంతి ఆనందాలతో కూడి, విలువలతో కూడిన జీవనవిధానం చేకూరేలాగా చేయటం కోసం పనిచేస్తున్నామన్నారు. బ్రహ్మకుమారీల సేవలను గుర్తించి యూనిసెఫ్‌లో ప్రపంచ శాంతి స్థాపనకై గుర్తింపు ఇవ్వటం జరిగిందన్నారు. ప్రపంచ నలుమూలలా 8,500 కేంద్రాలుగా విస్తరించి మానవాళికి 82 సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. సంస్థ చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నూతన రాజధాని అమరావతిలో పది ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సల్ పీస్ రిట్రీట్ సెంటర్‌ను నెలకొల్పేందుకు అనుమతి ఇచ్చారన్నారు. అందుకు సంబంధించి శంకుస్థాపనర కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ప్రపంచం నలుమూలల నుండి బ్రహ్మకుమారీల సంస్థ ప్రతినిధులు పాల్గొంటారని వారు వివరించారు.

సూర్యారాధనతో పరిపూర్ణ ఆరోగ్యం

- ఉషోదయ రాష్ట్రంగా నవ్యాంధ్రప్రదేశ్ ఎదగాలి
- ప్రజా శ్రేయస్సుకే సూర్య ఆరాధనకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి
- సూర్య నమస్కారాల ద్వారా మానసిక శక్తి పెరుగుతుంది
- జవహర్ నవోదయ పాఠశాలలో సూర్య నమస్కారాల ప్రదర్శన
- అబ్బుర పరిచిన చిన్నారుల యోగాసనాలు
- సూర్యారాధనను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు
- ఆసనాలు వేసిన మంత్రి శిద్ధా, జేసీ నాగలక్ష్మీ, అధికారులు



సూర్య ప్రతినిధి, ఒంగోలు : సూర్య నమస్కారాల ద్వారా శారీరక, మానసికశక్తి పెరుగుతాయని తద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖామంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు.

ఆదివారం ఉదయం నగరంలోని జవహర్ నవోదయ పాఠశాలలో జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన సూర్య నమస్కార ప్రదర్శన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూర్య ఆరాధన అనే కార్యక్రమంను నూతనంగా చేపట్టిందన్నారు. సూర్యారాధన చేస్తే ఆరోగ్యంగా ఉంటామని, మానసిక శాంతిని పొందవచ్చని ఆయన అన్నారు. ప్రతీ సంవత్సరం సూర్య ఆరాధన కార్యక్రమాన్ని జరుపుకోవాలని మంత్రి సూచించారు. నవ్యాంధ్రప్రదేశ్‌ను ఉషోదయ రాష్ట్రంగా (సన్‌రైజ్ స్టేట్) నామకరణం చేసుకున్నామన్నారు. ప్రజలు, విద్యార్థులు ఉత్సాహంతో సూర్యుని ఆరాధిస్తే మంచి ఫలితాలు పొందవచ్చని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ప్రజల సహకారం అవసరం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టే మంచి కార్యక్రమాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని మంత్రి కోరారు. నవ్యాంధ్రప్రదేశ్ ఉషోదయ రాష్ట్రంగా ఎదగాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయం అని మంత్రి అన్నారు. వివేకానంద హఠయోగ కేంద్రం ప్రతినిధి ఎన్ రామారావు, ప్రకృతి యునాని డా వై కోటిరెడ్డి తదితరులు ఆధ్వర్యంలో జవహర్ నవోదయ పాఠవాల విద్యార్థినీ విద్యార్థులు ఇతర పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల చేత సూర్య నమస్కార ప్రదర్శన నిర్వహించారు. తిమ్మన పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులచే వ్యాయామ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. సూర్య ఆరాధన కోసం ప్రత్యేకంగా రూపొందించిన గీతాన్ని కార్యక్రమంలో భాగంగా వినిపించారు.

జవహర్ నవోదయ పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ఎస్ చంద్రశేఖర్ సూర్య ఆరాధన వలన కలుగు ప్రయోజనాలపై వివరించారు. సూర్య నమస్కారాల వలన శారీరక రుగ్మతలు తొలిగిపోతాయని, కుండలిని శక్తి జాగృతం అవుతుందని, ఊరిపిరితిత్తులు ఆరోగ్యవంతంగా ఉంటాయని, శారీరక, మానసిక శక్తి పెంపొందింపబడతాయన్నారు. సూర్యారాధన వలన పురాణాల్లో ధర్మరాజు సూర్యునిచే అక్షయపాత్ర పొందారని, సూర్య శతకం ద్వారా కుష్ఠువ్యాధి నిర్మూలన జరిగినట్లు ఆయన వివరించారు. సూర్య నమస్కారాల కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు, సంయుక్త కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, జేసీ-2 డి మార్కేండేయులు, ఒంగోలు రెవెన్యూ డివిజన్ అధికారి కె శ్రీనివాసరావు, ముఖ్య ప్రణాళికాధికారి కెటి వెంకయ్య, డిఆర్‌డీఏ డ్వామా, గృహ నిర్మాణ శాఖ పీడి మురళీ, పోలప్ప, శ్రీనివాసరావు, స్టెప్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి డా బి రవి, డిఎస్‌డీవో యతిరాజ్, ఆయూష్ ఇన్‌చార్జ్ ఆర్‌డీడీడా బి జనార్ధన్ జిల్లా విద్యాశాఖాధికారి సుబ్బారావు, సర్వశిక్షా అభియాన్ పీవో వెంకటేశ్వరరావు, వ్యవసాయ సంయుక్త సంచాలకులు మురళీ కృష్ణ, డిఎస్‌వో వెంకటేశ్వర్లు, జవహర్ నవోదయ పాఠశాలతో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. సూర్యారాధన కార్యక్రమంపై వ్యాస రచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు మంత్రి చేతుల మీదగా జాపికలు అందజేయడం జరిగింది. సరస్వతి, వైష్ణవి విద్యార్థినులచే వేణుగాన సమ్మోహనం నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. మంత్రి వీరివురిని జాపికలు అందించి అభినందించారు.

తొలుతగా రాష్ట్ర మంత్రి, జేసీ, జేసీ-2, ఆర్డీవో, డీఎస్‌డీవో, సీపీవోలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సూర్య భగవానుని చిత్ర పటానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు. వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ ప్రిన్సిపల్ టి జయశ్రీని జాపికతో సత్కరించారు.

రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి : సీఎం



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే మహాసంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రతి ఏడాది పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆదివారం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సూర్యారాధన కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కేంద్రంలో ముఖ్యమంత్రి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్రాన్ని పోలి యో రహిత రాష్ట్రంగా చేయడంతో పాటు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా తీసుకు వెళ్లాలంటే రేపటి భవిష్యత్తుకు ఈ చిన్నారులే దిక్సూచిలా నిలుస్తారన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూర్యారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

చిన్నారుల నిండు జీవితానికి పోలియో చుక్కలు తప్పనిసరి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : చిన్నారుల నిండు జీవితానికి పోలియో చుక్కలు శ్రేయస్కరమని రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు.


- ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి తల్లిదండ్రులు వేయించాలి
- జిల్లాలో 'పల్స్ పోలియో'ను నూరు శాతం విజయవంతం చేయాలి
- నగరంలో ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియోను ప్రారంభించిన మంత్రి శిద్ధా రాఘవరావు
- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన మంత్రి శిద్ధా, దామచర్ల

పోలియో పల్స్ కార్యక్రమాన్ని ఆదివారం నగరంలోని మంగమూరు డొంక ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పాల్గొని పల్స్ పోలియో తొలి విడత కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శిద్ధా, దామచర్ల మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాల వయస్సు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం ఆరోగ్యానికి ఎంతో మేలన్నారు. జిల్లాలో మూడు లక్షల 50 వేల మంది చిన్నారులు ఉన్నారన్నారు. వారందరికీ పోలియో చుక్కలు వేసేందుకు ప్రజల సౌకర్యం కోసం అన్నీ గ్రామ, మండల, నగర పంచాయితీలు, మున్సిపాలటీలు, పాఠశాలలు, మురికివాడలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో కూడా పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి చెప్పారు.

నూటికి నూరు శాతం ప్రతీ చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలన్నారు. అంతేకాకుండా ఈనెల 29, 30 తేదీల్లో కూడా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ వస్తారని, ఎవ్వరైనా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించకుంటే బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. అలాగే రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, కూలి పనులు చేసే ప్రాంతాల్లో పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎస్ నాలక్ష్మి, జేసీ-2 డి మార్కండేయులు, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారిణీ డా రాజ్యలోక్ష్మ, డీఐవో డా సరళ, వైద్య ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

పల్స్‌పోలియోను ప్రారంభించిన జెఈవో



తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట ఆది వారం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని జెఈవో కె.ఎస్.శ్రీనివాస రాజు ప్రారం భించారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులు, స్థానికుల సౌకర్యార్థం తిరుమలలో ఆదివారం నుంచి మూడు రోజుల పాటు పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 7.00 నుండి సాయంత్రం 6.00 గంటల వరకు శిబిరాల్లో పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు. ఇందుకోసం తిరుమలలో శ్రీవారి ఆలయంలో 1, భక్తుల కోసం వివిధ ప్రాంతాల్లో 20, స్థానికుల కోసం 4 కలిపి మొత్తం 25 శిబిరాలను ఏర్పాటుచేశామన్నారు. వైద్యసిబ్బంది, ఎన్‌సిసి క్యాడెట్లు, ఇతర సిబ్బందికి కలిపి 200 మంది సేవలందిస్తున్నట్టు తెలిపారు. మార్చి 11న మలివిడత పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి ముఖ్య వైద్యాధికారి డాక్టర్ నాగేశ్వరరావు, ఎస్‌ఎంఓ డాక్టర్ మురళీధర్, అశ్విని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నర్మద పాల్గొన్నారు.

నేడు టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో 20 టెలి మెడిసిన్ సెంటర్లు ప్రారంభం

విజయవాడ, సూర్య బ్యూరో : ఈ నెల 29న ఉదయం 9 గంటలకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు టాటాట్రస్ట్ వారు అందరికి ఆరోగ్యం అందించే విధంగా పార్లమెంట్ పరిధిలోని గ్రామీణ మండల కేంద్రాలలో మరియు ముఖ్య ప్రాంతాలలో సుమారు 20 టెలి మెడిసిన్ సెంటర్లు ప్రారంభించబడతాయి. ఈ సందర్భంగా నగరంలోని టాటాట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టాటాట్రస్ట్ సౌత్ జోన్ హెడ్డ ఆర్.పవిత్రకుమార్, ఏపీ రీజనల్ మేనేజర్ రాజేంద్రబాబులు మాట్లాడుతూ వీటి ద్వారా నేరుగా ప్రజలకు వైద్య పరీక్షలు టెలి మెడిసిన్ సెంటర్ ద్వారా నిర్వహించి అవసరమైన మందులు ఇవ్వబడతాయన్నారు. రాష్ట్రంలో 265 గ్రామాలలో వెయ్యింటిలో మోడల్ అంగన్వాడీ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

హెల్త్ యూనిట్ పైలట్ యూనిట్స్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్, ఫిషర్స్ ఆదాయానికి డెవలప్‌మెంట్ కృషి, రూరల్ సెల్ఫ్ ఆదాయ డెవలప్‌మెంట్, న్యూట్రిషన్‌లో డబుల్ ఫార్టీఫైడ్డ సాల్ట్‌ను అందుబాటులోకి తేవడానికి కృషి, శానిటేషన్, బహిరంగ మలవిసర్జన నిషేధంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం, గ్రామాలాభివృద్ధి, ఇంటర్నెట్ సాథీ, స్వచ్ఛఆంధ్రా, గ్రామీణాభివృద్ధి, స్వస్థ కుటుంబంటాటా హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ తదితర సేవా కార్యక్రమాలు ప్రభుత్వంతో టాటా ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి యనమల రామకష్ణుడు, విశిష్ట అతిథులుగా రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖా మాత్యులు దేవినేని ఉమామహేశ్వరరావు, గౌరవ అతిథులుగా శాసనమండలి సభ్యులు టి.డి.జనార్దన్, నందిగామ శాసన సభ్యులు తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, మాజీ మంత్రివర్యులు నెట్టెం రఘురామ్, తిరువూరు మాజీ శాసన సభ్యులు నల్లగట్ల స్వామిదాసు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు తదితరులు పాల్గొంటారన్నారు. పార్లమెంట్ పరిధిలోని గ్రామాలాభివద్ధికి ప్రధాన కారణమైన టాటాట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.వెంకటరామన్, టాటాట్రస్ట్ సౌత్ హెడ్డ ఆర్.పవిత్ర కుమార్, స్టార్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుందరేశన్, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్, దేవస్థానాల చైర్మన్లు, అన్ని గ్రామా పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, ఎంపీపీలు, టాటాట్రస్ట్ ఫెసిలిటేటర్లు, కోఆర్డినేటర్లు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం మేనేజర్ రమేష్‌బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్ట్ పనులపై కమిషనర్ పరిశీలన



విజయవాడ, సూర్య బ్యూరో : అమరావతి రాజధాని నగరంలో చేపట్టిన ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టుల పనులను ఎపీసీఆర్‌డీఎ కమీషనర్ చెరుకూరి శ్రీధర్ పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును సమీక్షించి కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులకు తగిన సూచనలు చేశారు. నిర్ణీత లక్ష్యం మేరకు పనులు చేయాలని ఆదేశించారు. పైల్ ఫౌండేషన్ పనులు జరుగుతున్న ఆయా ప్రాకేజీల ప్రాంతాలను పరిశీలించిన కమీషనర్ నాణ్యతలో రాజీలేకుండా సంబంధిత అధికారులు తగిన పర్యవేక్షణ జరపాలన్నారు. రాయపూడి సమీపంలో ప్యాకేజీ1 చేపట్టిన ఎమ్మెల్యేలు, ఆలిండియా సర్వీసు అధికారుల నివాసాల ప్రాజెక్టు పనులను పరిశీలించిన కమీషనర్ సంబంధిత సంస్థ ఎస్‌సీసీ ప్రతినిధులకు తగు సూచనలు చేశారు. 12 ఫ్లోర్లతో 18 టవర్లు నిర్మాణానికి సంబంధించి పనుల విరవాలను తెలుసుకున్నారు. వీటిలో ఎమ్మెల్యేలకు 12 టవర్లలో 288 ప్లాట్లు, ఎఐఎస్ అధికారులకు 6 టవర్లలో 144 ప్లాట్లు మొత్తం 432 ప్లాట్లు నిర్మాణాలకు సంబంధించిన లక్ష్యాలను గుర్తు చేశారు. నేలపాడు సమీపంలో ప్యాకేజీ2లో ఎల్ అండ్ టి చేపట్టిన ఎన్‌జీవోల నివాసాలకు సంబంధించి ఒక్కో క్లస్టర్‌లో రెండు టవర్లు చొప్పున 12 ఫ్లోర్లతో 22 టవర్లలో 1968 అపార్ట్‌మెంట్ల నిర్మాణ పనులను పరిశీలించారు. సంబంధిత ప్యాకేజీల డిజైన్లను పరిశీలించి ఆ మేరకు పనులు ప్రణాళికబద్ధంగా జరిగే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

నేడు వృద్ధులు, దివ్యాంగులకు, రేపు చంటిపిల్లల తల్లిదండ్రులకు శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం



తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : ఎక్కువ మంది వయోవద్ధులు, దివ్యాంగులకు, 5 సంవత్సరాలలోపు చంటి పిల్లలకు, వారి తల్లిదండ్రులకు శ్రీవారి దర్శనం కల్పించాలన్న ఉన్నతాశయంతో టిటిడి ప్రతి నెలా రెండు సామాన్య దినాలలో వీరికి ప్రత్యేక దర్శనాలను కల్పిస్తోంది. ఇందులో భాగంగా నేడు వయోవద్ధులు(65 సంవత్సరాలు పైబడినవారు), దివ్యాంగులకు 4 వేల టోకెన్లను టిటిడి జారీ చేయనుంది. ఉదయం 10 గంటల స్లాట్‌కు వెయ్యి, మధ్యాహ్నం 2 గంటలకు 2 వేల టోకెన్లు, 3.00 గంటల స్లాట్‌కు వెయ్యి టోకెన్లు జారీ చేస్తారు. వద్ధులు, దివ్యాంగులకు ప్రతిరోజూ ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్యేక క్యూలైన్ ద్వారా స్వామివారి దర్శనం కల్పిస్తున్న విషయం విదితమే. భక్తుల కోరిక మేరకు మరింత మందికి స్వామివారి దర్శనం కల్పించేందుకు నెలలో రెండు రోజులపాటు టిటిడి అదనంగా దర్శన టోకెన్లు జారీ చేస్తోంది. వద్ధులు, దివ్యాంగులు రద్దీ రోజుల్లో తిరుమలకు వచ్చి ఇబ్బందులు పడకుండా, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టిటిడి కోరుతోంది. 5 సంవత్సరాలలోపు చంటి పిల్లలను, వారి తల్లిదండ్రులను ఈ నెల 30వ తేదీన ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సుపథం ద్వారా దర్శనానికి అనుమతిస్తారు. సాధారణ రోజుల్లో ఒక సంవత్సరం లోపు చంటిపిల్లలకు, వారి తల్లిదండ్రులకు సుపథం మార్గం ద్వారా ప్రవేశం కల్పిస్తారు. భక్తుల కోరిక మేరకు ఐదేళ్లలోపు చంటిపిల్లలను, వారి తల్లిదండ్రులను ఈ రెండు రోజుల్లో సుపథం మార్గం ద్వారా అనుమతిస్తారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి సద్వినియోగం చేసుకోవాలని టిటిడి కోరుతోంది.


హోమియో వైద్యంతోనే మానవాళి మనుగడ

మునిసిపల్ కమిషనర్ జె.నివాస్



విజయవాడ, సూర్య బ్యూరో : ఎటువంటి సైడు ఎఫెక్ట్‌లు లేకుండా దీర్ఘకాలిక వ్యాధులతో పాటు ప్రకృతిపరంగా భౌగోళిక మార్పులతో వచ్చే రుగ్మతులను సైతం పూర్తిగా తగ్గించగలిగే హోమియో వైద్యంతోనే మానవాళి మనగలుగుతుందని మున్సిపల్ కమీషనర్ జె.నివాస్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న ఉచిత హోమియో వైద్యశాల సప్తమ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన వార్షికోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జె.నివాస్ మాట్లాడుతూ భారత దేశంలో సంస్కృతి పరంగా వంద ఏళ్ళ నాటి నుండి ఆయుర్వేద, హోమియో వైద్యం చలామణీలో ఉండేవని, ప్రకృతి సిద్ధమైన వనమూలికలతో కూడిన చూర్ణాలు, మందులు వాడకం వలన ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించే వారని చెప్పారు. తదనంతర కాలంలో అల్లోపతి (ఇంగ్లీషు వైద్యం) ప్రవేశించిందని, ప్రజలు ఈ మందుల వాడకానికి అలవాటు పడిన తరువాత సైడ్ఢ ఎఫెక్ట్‌లతో మరిన్ని వ్యాధులు ప్రబలుతున్నాయని చెప్పారు. దేశవాళీ వైద్యమైన హోమియో, ఆయుర్వేదం పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలన్నారు. ఈ క్రమంలోనే కమ్యూనిస్టు పార్టీ కేవలం ప్రజా పోరాటాలకే పరిమితం కాకుండా ఇటువంటి సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావడం, హోమియో వైద్యానికి ఆదరణ పెంపొందింప చేసి ప్రజలకు సేవలందించడం అభినందనీయమన్నారు. బిడ్డలు కన్నవారిని గౌరవించి వారి శేష జీవితాన్ని ఆనందమయంగా గడిపే సౌలభ్యం కల్పించినట్లయితే ఈ వృద్ధాశ్రమాలు భవిష్యత్ లో కనుమరుగౌతాయని, ఈ దిశగా ప్రతి బిడ్డ బాధ్యతతో ఆలోచించాలని కోరారు. అనంతరం వితంతువులైన మహిళలకు కుట్టు మిషన్లు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ.నాయకులు కెవి.భాస్కరరావు, ఎస్.కె.బాషా, హోమియో వైద్యులు ఒవిడి.ప్రసాద్, ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం, పావులర్ షూమార్ట్ గ్రూప్ సంస్థల నుండి చుక్కపల్లి రాకేష్, సి.పి.ఐ.నగర సహాయ కార్యదర్శి జి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బిసి నాయకులపై అక్రమ కేసులు సరికాదు




విజయవాడ, సూర్య బ్యూరో : బిసిల హక్కుల సాధనకై పోరాటం చేస్తూ, బడుగు బలహీన వర్గాలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల కొరకు ఉద్యమిస్తే మా న్యాయపోరాటాల ప్రభుత్వం స్పందించి డిమాండ్లను పరిష్కరిస్తే, అధికారం లో వున్నామని కొందరు ప్రజా ప్రతినిధులు ఓర్వలేక తమ పరపతి పోతుందని తమపై అక్రమ కేసులు పెట్టి నా పోరాటం ఆపాలని ఇబ్బందులకు గురిచేస్తు న్నారని నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర ఎపి బిసి సంఘం అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా దేరంగుల మాట్లాడుతూ తనతోపాటు మైనార్టీ విభాగంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ బూబ్ భాషా, బిసి సంఘం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఇ.సురేష్‌గౌడ్లపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. కేసు బనాయించిన తేదీనాడు వేరే ఊరిలో తన కుటుంబంతోపాటు తమ బంధువుల పెళ్ళిలో పాల్గొనడంతోపాటు అదే రోజు ఓ కారు కొనడానికి జరిగిందని వీటికి సంబంధించిన సాక్ష్యాలను రాష్ట్ర డిజిపి, అనంతపురం ఎస్‌పికి చూపించడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి హోమ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, హెచ్‌ఆర్‌సి, సీఎం, స్పీకర్‌లకు తమ వినతిపత్రాన్ని అందజేశామన్నారు. అసత్య ఆరోపణలు తగవన్నారు. ఇప్పటికైనా నిష్పక్షపాతంగా ఆ ప్రజా ప్రతినిధులపై విచారణ జరిపి రాజ్యాంగం కల్పించిన అధికారాలు దుర్వినియోగం చేస్తున్న ఆ ప్రజా ప్రతినిధులని బర్తరఫ్ చేసి తగిన చర్యలు తీసుకోని తమకు తగిన న్యాయం చేయాలని, ఇలాంటి వారి వల్ల ప్రభుత్వం అభాసుపాలు కాకుండా చూడాలని ప్రజలకు ప్రభుత్వంపై, ప్రజా ప్రతినిధులపై నమ్మకం పోకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో తమ సంఘం తరవున న్యాయపోరాటాని కి సిద్ధంగా వున్నామన్నారు.

అంతేకాకుండా మహిళ లకు రాష్ట్రంలో తీవ్ర అన్యాయం జరుగుతుంది. మహి ళ హక్కులని హరిస్తు న్నారు. బిసి మహిళ హక్కుల సాధనకై రాష్ట్రస్థాయి భారీ బహిరంగ సభను కర్నూలు జిల్లాలో త్వరలో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి చక్రవర్తి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో ఘనంగా అరుణ పారాయణం

తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : శ్రీవారి ఆలయంలో ఆదివారం ఉదయం ఆరుణ పారాయణం ఘనంగా జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలువును అందుకున్న టిటిడి ఈ మేరకు విమాన ప్రాకారంలో విమాన వేంకటేశ్వరస్వామివారి సమక్షంలో సమస్త జీవకోటికి ప్రాణాధారమైన సూర్యభగవానుడికి కతజ్ఞత తెలిపేలా అరుణ పారాయణం చేపట్టింది. అరుణపారాయణం ద్వారా యజ్ఞఫలం లభిస్తుందని కష్ణయజుర్వేదం ద్వారా తెలుస్తోంది. అరుణ అంటే ఎరువు. ఇది సూర్యునికి గుర్తు. శివకేశవ శక్తి గణపతుల పూజా విధానానికి కేంద్రబిందువు సూర్యమండలం. ఇక్కడ సమస్తదేవతలు కొలువై ఉంటారు. సూర్యభగవానుడు ప్రత్యక్ష దైవంగా భాసిస్తున్నాడు. విష్ణువు అలంకారప్రియుడు, శివుడు అభిషేకప్రియుడైతే సూర్యభగవానుడు నమస్కార ప్రియుడు. "ఆరోగ్యం భాస్కరాదిత్చేత్" అన్న విధంగా భాస్కరుడు జీవకోటికి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాడు. సూర్యునికి ప్రీతికరమైనరోజు ఆదివారం. ఈ రోజున సూర్యప్రార్థనతో పాటు సూర్యనామావళి జపిస్తే సమస్త దోషాలు తొలగిపోతాయి. తిరుమల జెఈవో కె.ఎస్.శ్రీనివాసరాజు ఆదేశాల మేరకు శ్రీవారి ఆలయంలో వేదపారాయణందారులు శ్రీనివాసన్, గౌరిశంకర్ ఉదయం 7 నుంచి 10 గంటల వరకు సూర్యనమస్కారాలు, సూర్యనామావళి, ఆరుణ పారాయణం చేశారు. శ్రీవారి ఆలయ ఓఎస్‌డి పాల శేషాద్రి, పేష్కార్ రమేష్, పార్‌పత్తేదార్ శశిధర్ ఈ కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



వేదపాఠశాలలో ఘనంగా సూర్యప్రభ వాహనసేవ, ఆదిత్యహృదయ పారాయణం. రాష్ట్ర ప్రభుత్వ పిలువుమేరకు తిరుమలలోని ధర్మగిరి వేద పాఠశాలలో ఆదివారం మాదిరి సూర్యప్రభ వాహనసేవ, ఆదిత్యహృదయ పారాయణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయుధమూర్తి అయిన శ్రీ సూర్యనారాయణమూర్తిని మాదిరి సూర్యప్రభ వాహనంపై పాఠశాల వీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా పాంచర్త్రా ఆగమ పండితులు వేంకటదీక్షితులు, కష్ణయజుర్వేద పండితులు జొన్నవిత్తుల వెంకటరామశర్మ మాట్లాడుతూ శాంతి, సంపద, గాయత్రి(కాంతి), వుష్టి, ఆనందం, ప్రజ్ఞ, కీర్తి, సంతానం, ఆయుర్దాయం, ఆరోగ్యం తదితరాలను సర్వజీవులకు ప్రసాదించే దేవతాశ్రేష్టుడు సూర్యభగవానుడని తెలిపారు. ఆదిత్యహృదయ పారాయణం వల్ల సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేద పాఠశాల అధ్యాపకులు, వేద విద్యార్థులు పాల్గొన్నారు



అద్భుత సాగర మాలతో ఆంధ్రాకి కాసుల వర్షం

మనకు ఉన్న అపారమైన కోస్తా తీరంకి మహర్ధశ పట్టనుంది. కోస్తా తీరాన్ని గ్లోబల్ 3 మాన్యుఫ్యాక్చరింగ్ సప్లై చైన్‌గా తీర్చిదిద్దటానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇచ్ఛాపురం నుంచి తడ వరకు 9 జిల్లాలలో 974 కిలో మీటర్ల సముద్రతీర ప్రాంతం ఉంది. సముద్రంలో అంతులేని జలరాశి ఉన్నట్లే తీరం వెంట అంతులేని ఆర్థికాభివృద్ధికి అవకాశం ఉంది. మన నౌకాశ్రయాలు తూర్పు ఆసియా, ఆగ్నేయాసియా దేశాలను అనుసంధానంగా నిలుస్తూ, ఆయా దేశాలతో వాణిజ్య సంబంధాలకు అత్యంత అనుకూలంగా ఉన్నాయి. ఏపికి తూర్పు తీర ముఖద్వారంగా అభివర్ణిస్తూ. దీనిని అభివృద్ధి చేయటంతో పాటు సముద్ర విజ్ఞానాన్ని రాష్ట్ర విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు వచ్చి, తీర ప్రాంతాలను అభివృద్ధి పరచాలన్న కృతనిశ్చయంతో ఎపి ప్రభుత్వం ఉంది. ముఖ్యంగా గ్రీన్ ఫీల్డ్ బీచ్ కారిడార్లు ఏర్పాటు చేసి, తీర ప్రాంత పర్యాటక రంగం అభివృద్ధి కి దోహదం కాగలదు. అలాగే సముద్రాన్ని, తీర ప్రాంతాన్ని అన్ని విధాల, అవకాశం ఉన్న మేరకు వినియోగించుకొని ఉత్పత్తి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని, జల రవాణాను పునరుద్ధరించే ఆలోచనలకు రూపకల్పన పూర్తి కావస్తోంది.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి జలరవాణా ముఖ్య చోదకశక్తిగా మారనుంది. విభజన నేపథ్యంలో అంది వచ్చే అన్ని అవకాశాలను అంది వుచ్చుకొని ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి పాటు పడాల్సిన గురుతర బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. ఆ కోణంలో పరిశీలించినప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'సాగరమాల' ఒక అవకాశంగా పరిగణిచవచ్చు. ప్రస్తుతం ఉన్న విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, కృష్ణపట్నం ఓడరేవులకు తోడు నూతనంగా నిర్మించడానికి కేంద్ర ప్రభు త్వం సూత్రప్రాయంగా ఆమోదించిన బందరు, దుగ్గరాజపట్నం లేదా రామయపట్నం ఓడరేవులను, మిగి లిన చిన్నచిన్న ఓడరేవులను సద్వినియోగం చేసుకొని జల రవాణాను అభివృద్ధి చేసుకొంటే చౌకగా రవాణా సౌకర్యాలు లభిస్తాయి. రాష్ట్రంలో కొత్త పోర్టులు ఏర్పాటు, ప్రస్తుతం ఉన్న పోర్టులను అభివృాఎద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. అలాగే రాష్ట్రంలో మొదటి సారిగా మెరైన్ బోర్డును కూడా నెలకొల్పాలని ప్రభుత్వం భావిస్తోంది.

ప్రస్తుతం మహారాష్ట్రలో మాత్రమే ఇటువంటి బోర్డు ఉంది. ఆ రాష్ట్రంలో 720 కిలోమీటర్ల సముద్రతీరం ఉంది. 1996లో మహారాష్ట్ర మారిటైమ్ బోర్డును ఏర్పాటు చేశారు. సముద్రతీర ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన, ఓడరేవుల నిర్వహణ, వాటి అభివృద్ధి, హార్బర్లలో ట్రాఫిక్ నియంత్రణ, సముద్ర జలాలకు సంబంధించిన వ్యవహారాలను ఈ బోర్డు చూసుకుంటుంటుంది. మన రాష్ట్రంలో కూడా అటువంటి బోర్డును ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు మారిటైమ్ బిల్లుని ఆమోదించారు. ఇండియన్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా సహాయంతో ఆంధ్రప్రదేశ్ నాలుగు జాతీయ జలమార్గాలకు చెందిన ప్రాజెక్టులు చేపడుతోంది. సాగరమాల పథకంలో రాష్ట్రం ప్రధాన భాగస్వామి కానుంది. ఆసియా దేశా లలోనే తొలిసారిగా తూర్పుగోదావరి జిల్లా అంర్వేదిలో డ్రెడ్జింగ్ హార్బర్ ఏర్పాటు కానుంది. కేంద్ర జాతీయ జలరవాణా మార్గాల అభివృద్ధిలో భాగంగా 888 కిలోమీటర్ల కాకినాడ-పుదుచ్చేరి జలరవా ణా మార్గాన్ని అభివృద్ధి చేయనున్నారు. ఇండియన్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐడబ్ల్యూ ఏఐ)తో ఈ రకమైన ఒప్పందం చేసుకున్న తొలి రాష్ట్రంగా ఏపి నిలిచింది. అలాగే తమిళనాడు-ఏపి రెండు దక్షిణాది రాష్ట్రాలకు అనుసంధానంగా విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (విసిఐసి) శ్రీకాకుళం జిల్లా పైడి భీమవరం నుంచి తమిళనాడులోని చెన్నై వరకు ఏర్పాటు కానుంది. ఇది భవిష్యత్ లో ఈస్ట్ ఎకనామిక్ కారిడార్ గా కీలకం కానుంది.

లక్ష కోట్ల రూపా యలతో దేశంలో తొలిసారిగా ఏర్పాటు కానున్న ఈ సాగరతీర కారి డార్ వల్ల దాదాపు 50వేల మందికి ఉద్యోగా లు లభించే అవకాశం ఉంది. ఈ కారిడార్ కు ఆసియా డవలప్ మెంట్ బ్యాంకు రుణం కూడా ప్రకటించింది. అంతే కాకుండా విశాఖపట్నం జిల్లా రాంబిల్లిలో 5వేల కోట్ల రూపాయలతో నౌకా నిర్మాణ కేంద్రం నిర్మిస్తానని రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీ ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒక ఒప్పందం కూడా చేసుకున్నారు.

తీర ప్రాంతాన్ని వినియోగించుకొని పోర్టుల ఆధారిత అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. నౌకాశ్రయాలను అభివృద్ధి చేయడం ద్వారా తీర ప్రాంత ఆర్థికాభివృాఎద్ధి వ్యూహాన్ని ప్రభుత్వం సిద్ధం చేసింది. ఉత్తర భారతదేశానికి కార్గో కంటెయినర్లను పంపించేదుకు అనువుగా రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా పోర్టులను మలుచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. పోటీ తత్వాన్ని పెంచేందుకు ప్రైవేటు రంగం ద్వారా పోర్టుల అభివృద్ధి చేస్తున్నారు. మచిలీపట్నం పోర్టు 2018 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. ఇప్పటికే మచిలీపట్నం ప్రాంత అభివృద్ధి అథారిటీని కూడా ఏర్పాటు చేశారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో మచిలీపట్నం, భావనపాడు నౌకాశ్రయాలను అభివృద్ధిపరుస్తారు. విశాఖ, కృష్ణపట్నం, కాకినాడలలో లాజిస్టిక్ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. విశాఖలో 98 ఎకరాలలో, కృష్ణపట్నంలో 142 ఎకరా లలో, కాకినాడలో 89 ఎకరాలలో ఈ పార్కులను నెలకొల్పుతారు. రెండేళ్లలో వీటిని ప్రారంభిస్తారు. కాకినాడ నుంచి భోగాపురం వరకు గ్రీన్ ఫీల్డ్ బీచ్ రోడ్డు నిర్మిస్తారు. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా బీచ్ కారిడార్ ఏర్పాటు చేస్తారు. ఈ బీచ్ కారిడార్ ఏర్పాటు కోసం బిడ్స్ నిర్వహణకు ప్రభుత్వం ఇన్ క్యాప్ కు అనుమతి కూడా ఇచ్చింది.





ఓడ రేవుల నుంచి రాష్ట్రంలోని ప్రధాన రహదారులను కలుపుతూ రోడ్లు వేయడానికి రోడ్డు గ్రిడ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్రం నుంచి దేశమంతటికి రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతోపాటు తీరప్రాం తా పర్యాటక రంగం అభివృద్ధికి కూడా ఈ రోడ్డు గ్రిడ్ ఉపయోగపడుతుంది. మచిలీపట్నం పోర్టు నుంచే గాక మంగినపూడి బీచ్ నుంచి నాలుగు వరుసల రహదారిని జాతీయ రహదారికి కలిపే ప్రయ త్నం మొదలైంది. యానాం నుండి కాకినాడ మీదుగా చెన్నయ్, పుదుచ్చేరి వరకు జల రవాణా సౌకర్యాలను అమలులోకి తీసుకురాగలిగితే రోడ్డు, రైలు మార్గాలపై దినదినానికి పెరుగుతున్న రద్దీ తగ్గుతుంది. తద్వారా పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గుతుంది. లారీల ద్వారా సరుకు రవాణాకు రు. 100 ఖర్చు అవుతుందనుకొంటే అవే సరుకులు రైలు మార్గంలో రవాణాకు రు. 55, జల రవాణా ద్వారా అయితే కేవలం రు. 25 ఖర్చు అవుతుందని నిపుణుల అంచనా. అంటే జల రవాణా చౌక. అంతే కాదు భద్రత, పర్యావరణ కోణంలో కూడా మెరుగైనది కూడా.

మరోపక్క రాష్ట్రంలోని అన్ని ఓడరేవులను జాతీయ రహదారులకు అనుసంధానం చేస్తూ కొత్త మార్గాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. క్రమంలోనే దేశం లోనే తొలి డ్రెడ్జింగ్ హార్బర్! 1890 కోట్ల రూపాయల విలువైన ఆ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్‌లోని కాకి నాడ వద్ద గల అంతర్వేదిలో నిర్మించేందుకు కేంద్రం అంగీకరించింది. అంతేకాదు.. ఈ హార్బర్ ద్వారా సాగర మాల ప్రాజెక్టుకు ఏపీ నుంచే తొలి అడుగు వేసింది. రాష్ట్రానికి ఉన్న విశాల కోస్తా తీరాన్ని ఉపయో గించుకోవాలన్న ముఖ్యమంత్రి ఆలోచనకు చేయూతను ఇచ్చింది. ముంబై, మంగళూరులలో ఏర్పాటు చేయాలని ఆయా రాష్ట్రాల నుంచి ఒత్తిడి వచ్చినా.. కేంద్రం ఏపీ వైపే మొగ్గింది. అధికారులను సిఎం అప్రమత్తం చేసి.. తగిన సమయంలో స్థలాన్ని కేటాయించడంతో రాష్ట్రం చేతికి ఈ ప్రాజెక్టు వచ్చింది. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ) ఆధ్వర్యంలో.. రూ. 1890 కోట్ల వ్యయంతో ఈ హార్బర్‌ను నిర్మించనున్నారు. అలాగే మెరైన్ రంగంలో ఏపికి సంపూర్ణ సహాయ సహకారాలు అందజేసేందుకు రష్యాకు చెందిన యునైటె డ్ షిప్బిల్లింగ్ కార్పొరేషన్ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఏపిలో ఉన్న సుదీర్ఘ సముద్రతీరం, సముద్ర యాన కార్యకలాపాల్లో రాష్ట్రానికి ఉన్న ప్రత్యేకతలను ఆ కార్పోరేషన్ గుర్తించింది. ఈ విషయంలో ఏపీని ప్రధాన కేంద్రంగా పరిగణనలోకి తీసుకుంటామని ఆ కార్పొరేషన్ అధ్యక్షుడు అలెక్సీ ఎల్ రఖ్మ నోవ్ తెలిపారు. రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సముద్ర వైజ్ఞానికి విశ్వవిద్యా లయం(మెరైన్ యూనివర్సిటీ) ఏర్పాటుకు రష్యాలోని సెయింట్ పీటర్సస్బర్గ్ లో ఉన్న స్టేట్ మెరైన్ టెక్నికల్ యూనివర్సిటీ సహకారం అందించేందుకు ముందకొచ్చింది. అంతేకాకుండా సీఎం పర్యటనలో భాగంగా ఒక ఒప్పందం కూడా జరిగింది. విశ్వవిద్యాలయ ఏర్పాటుకు సహకరించేందుకు యునైటెడ్ షిప్బిల్లింగ్ కార్పొరేషన్ సంసిద్ధత వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే చర్యల ద్వారా రాష్ట్రంలోని సముద్రతీర ప్రాంత ముఖ చిత్రం మారిపోనుంది. నేడున్న పోర్టులను అభివృాఎద్ధి చేసుకోవడం, ప్రతిపాదిత్ కొత్త పోర్టులను త్వరితగతిన్ నిర్మించుకోగలిగితే ఉపాధి అవకాశాలు మెరుగవు తాయి. తీరప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన, ఓడరేవుల అభివృద్ధి, హార్బర్లు, విశ్వవిద్యాలయం ఏర్పాటు, బీచ్ కారిడార్ అభివృద్ధి ద్వారా ఉత్పత్తి, ఉపాధి అవకాశాలతోపాలు రాష్ట్ర ఆర్థికాభివృద్ధి గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.



జాతీయ జలమార్గం- 4

జాతీయ జలమార్గం- 4గా గుర్తించిన బకింగ్‌హామ్ కెనాల్‌పై జలరవాణా వునరుద్ధ రణ కు సంబం ధించిన సర్వే పూర్తయింది. సీతానగరం (ప్రకాశం బ్యారేజీ) నుంచి చినగం జాం వరకు 112 కి.మీ మేర సర్వే పూర్తిచేసి నివేదిక రూపొందించారు. ఈ నివేదికను ఆమోదం కోసం కేంద్ర డిజైన్ల సంస్థ (సీడీవో)కు పంపారు. నివేదికలో జలరవాణా వునరుద్ధరణకు సంబంధించి పలు అంశాలను పొం దుపరిచారు. వీటి ప్రకారం జలరవాణా వునరుద్ధరణకు 654 ఎకరాల ప్రైవేట్ భూమి సేకరించా ల్సి వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే బకింగ్‌హామ్ కెనాల్ కింద 2615 ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నట్లు గుర్తించారు. ఇవి పోను 654 ఎకరాలు మాత్రమే జలరవాణా ప్రాజెక్టు కోసం సేకరించాల్సి వస్తుందని భావిస్తున్నారు. కాకినాడ నుంచి వుదుచ్చేరి వరకు జాతీయ జలరవాణా మార్గం- 4గా గుర్తించిన ఈ మార్గంలో కాకినాడ కెనాల్, ఏలూరు కెనాల్, కొమ్మమూరు కెనాల్, నార్త్ బకింగ్‌హామ్ కెనాల్, సౌత్ బకింగ్ హామ్ కెనాల్, గోదావరి, కృష్ణా నదులు ఉన్నాయి. ఈ మార్గం నిడివి 971 కి.మీగా ఉంది. ఇందులో 887 కి.మీ. ఆంధ్రప్రదేశ్‌లో, 84 కి.మీ. తమిళనాడులో విస్తరించి ఉం ది. కాకినాడ నుంచి వుదుచ్చేరి వరకు 1078 కి.మీ.గా ఉన్నట్లు గుర్తించారు. కాకినాడ పోర్టు నుంచి కృష్ణపట్నం రేవు వరకు జల రవాణా ద్వారా అనుసంధానం చేయనున్నారు. ముఖ్యమైన ఈ రెండు పోర్టులను అనుసంధానం చేయడం ద్వారా జలరవాణా వునరుద్ధరణకు వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం వెయ్యి మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి తగ్గకుండా జల రవాణాను ప్రవేశపెట్ట నున్నారు. దీంతో కాల్వలను, లాకులను వెడల్పు చేయాల్సిన అవసరం ఉంటుంది కేంద్ర డిజైన్ల సంస్థ నుంచి ఆమోదం రాగానే ప్రాజెక్టు పనులను చేపట్టే అవకాశం ఉంది.



పాటలు ప్లే చేసి చూడు



మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన చిత్రం 'టచ్ చేసి చూడు'. బేబీ భవ్య సమర్పణలో లక్ష్మీ నరసింహ ప్రొడక్షన్స్ పతాకంపై నల్లమలువు శ్రీనివాస్ (బుజ్జి) , వల్లభనేని వంశీ సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది. విక్రమ్ సిరికొండ ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్నారు. రాశీఖన్నా, సీరత్ కపూర్ నాయికలు. ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని యు/ఎ సర్టిఫికేట్‌ను పొందింది. ఫిబ్రవరి 2న చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీ రిలీజ్ వేడుకలో వి.వి.వినాయక్ ఆడియో సీడీలను విడుదల చేశారు.

అనంతరం...రవితేజ మాట్లాడుతూ– 'జామ్ 8 వండర్‌ఫుల్ మ్యూజిక్‌ను అందించారు. రామ్ లక్ష్మణ్, వెంకట్, రవివర్మ, అన్బు అరివు, పీటర్ హెయిన్స్ అందరూ మంచి యాక్షన్స్ సీన్స్ కంపోజ్ చేశారు. రాశీ ఖన్నా, సీరత్ కపూర్ ఎంత అందంగా ఉంటారో, అంతే అందమైన నడవడిక ఉన్నవారు. ఈ సినిమా పెద్ద సక్సెస్ సాధించి నా నిర్మాతలు బుజ్జి, వల్లభనేనిలకు బాగా డబ్బులు రావాలి. మిరపకాయ్ నుండి విక్రమ్‌తో నాకు మంచి పరిచయం ఉంది. మంచి క్లారిటీ ఉన్న డైరెక్టర్. సినిమాను అద్భుతంగా తీశాడు. వక్కంతం చాలా మంచి కథను అందించాడు. ఈ సినిమాతో మనకు మంచి డైరెక్టర్ రాబోతున్నాడు. ఈ సినిమా హిట్ అయితే, ఆ క్రెడిట్ అంతా విక్రమ్‌దే' అన్నారు.

దర్శకుడు విక్రమ్ సిరికొండ మాట్లాడుతూ – 'వినాయక్‌గారు నాకు ఫిల్మ్ గురు. చాలా మంచి విషయాలను ఆయన్నుండి నేర్చుకున్నాను. నా సినిమాలు బావుండాలని కోరుకోవడం సహజం. అలాగే నా తల్లిదండ్రులు సహా నా కుటుంబ సభ్యులకు థాంక్స్. నా స్నేహితులు నా సినిమా కోసం ఎంతో సపోర్ట్ చేశారు. నల్లమలువు బుజ్జి, వల్లభనేని వంశీగారికి థాంక్స్. బుజ్జిగారు, వక్కంతం వంశీ అద్భుతమైన కథను అందించారు. సంగీతం అందించిన జామ్ 8, నేపథ్య సంగీతం అందించిన మణిశర్మగారికి థాంక్స్. ఛోటాగారు నన్నెంతో ఇన్‌స్పైర్ చేశారు. డాలీ, హరీష్‌లకు థాంక్స్. రాశి, సీరత్‌లు గ్లామర్‌తోనే కాదు, నటనతో కూడా మెప్పించారు. ఎనర్జీని ఆయన తన నుండి మరొకరికి కూడా ఇచ్చే వ్యక్తి రవితేజగారు. మనిషి లైఫ్‌లో అద్భుతాలు జరుగుతుంటాయి. నా లైఫ్‌లో జరిగిన అద్భుతం మాస్ మహారాజ్. అలాంటి హీరోతో నేను డైరెక్టర్‌గా పరిచయం కావడం నా అదృష్టం. ఈ టైటిల్‌లో ఎలాంటి పవర్ ఉంటుందో, సినిమాలో కూడా అంతే పవర్ ఉంటుంది. మీరు డిసప్పాయింట్ కారు. మంచి మెసేజ్ కూడా ఉంది. సినిమా చాలా అద్భుతంగా వచ్చిందివండర్‌ఫుల్ సపోర్ట్ అందించారు. సినిమాకు పనిచేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్' అన్నారు.

వి.వి.వినాయక్ మాట్లాడుతూ – 'నిర్మాతలు బుజ్జి, వల్లభనేని వంశీతో నాకు మంచి అనుబంధం ఉంది. ఈ సినిమా డైరెక్టర్ విక్రమ్ నాతో కలిసి పనిచేశాడు. సినిమాలో రెండు రీళ్లు చూశాను. సినిమాను విక్రమ్ ఎంతో అద్భుతంగా తీశాడు. చోటన్న, గౌతంరాజు సహా అందరికీ కంగ్రాట్స్. బావ(రవితేజ)కి రోజురోజుకీ వయసు తగ్గుతూ వస్తుంది. విక్రమార్కుడు సినిమా చూసి ఎలా ఫీలయ్యామో, ఈ సినిమా చూసినప్పుడు కూడా అలాగే ఫీల్ అవుతాం. రవి చాలా ఎనర్జీతో, టఫ్‌గా చేశాడు. యూనిట్ అందరికీ శుభాకాంక్షలు' అన్నారు. వక్కంతం వంశీ మాట్లాడుతూ 'ఈ దర్శకుడు పెద్ద హిట్ కొట్టాలి. ఎన్నాళ్లుగానో ఈ అవకాశం కోసం ఎదురుచూశారాయన. సినిమా పెద్ద హిట్ కావాలి' అని తెలిపారు.

ఇంటిలిజెంట్ ఇంటిల్లిపాదీ చూడాలి

ఫస్ట్ సాంగ్ లాంచ్‌లో యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్



సుప్రీమ్ హీరో సాయిధరమ్ తేజ్, లావణ్య త్రిపాఠి హీరో హీరోయిన్లుగా సి.కె. ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. పతాకంపై సెన్సేషనల్ డైరెక్టర్ వి.వి.వినాయక్ దర్శకత్వంలో సి.కళ్యాణ్ నిర్మిస్తున్న చిత్రం 'ఇంటిలిజెంట్'. టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. భారీగా వ్యూస్ సాధిస్తూ ట్రెండింగ్ అవుతోంది. 'ఇక మీదట పేదోడికి ప్లాట్‌ఫామ్... ధర్మాభాయ్ డాట్‌కామ్' అంటూ సాయిధరమ్ తేజ్ చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్‌తోనే సినిమా ఏ రేంజ్‌లో వుంటుందో అర్థం అవుతోంది. సంచలన సంగీత దర్శకుడు ఎస్.ఎస్.థమన్ సారథ్యంలో రూపొందిన ఈ చిత్రంలోని ఫస్ట్‌సాంగ్‌ని యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్ జనవరి 28 సాయంత్రం 4 గంటలకు రిలీజ్ చేశారు. 'లెట్స్ డు' అంటూ వచ్చే ఈ పాటని చంద్రబోస్ రాశారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 9న వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ అవుతుంది.

యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్ మాట్లాడుతూ – "సాంగ్ లాంచ్ చెయ్యాలని వినాయక్‌గారు మొహమాటపడుతూ పిలిచారు. ఆయన ఒక మెసేజ్ చేస్తే చాలు ఏ ఫంక్షన్‌కైనా, ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాను. నా లైఫ్‌లో 'యోగి' సినిమాకి చేసినంత ఎంజాయ్ ఏ సినిమాకి చెయ్యలేదు. రాజమౌళిగారితో చెప్పాను. వినాయక్‌గారు బాగా సుఖపెట్టేస్తారు అని. ఆయన సుఖ పెట్టకూడదు. మేం ఇంకా చాలా కష్టపడాలి. తేజ్ 'సాహో' షూటింగ్‌కి వచ్చాడు. వినాయక్‌గారితో చేయడం చాలా లక్కీ అని చెప్పాను. ఈ సినిమాలో నా మోస్ట్ ఫేవరేట్ 'చమకు చమకు ఛాం' సాంగ్. చిరంజీవిగారి పాటల్లో ది బెస్ట్ సాంగ్ అది. ఆ సాంగ్ చిరంజీవిగారు సూపర్బ్‌గా చేశారు. తేజు ఎలా చేశాడో అని ఆతృతగా ఎదురు చూస్తున్నాను. వినాయక్‌గారు బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌తో వస్తున్నారు. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. ఈ చిత్రం బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నా" అన్నారు.

సెన్సేషనల్ డైరెక్టర్ వి.వి.వినాయక్ మాట్లాడుతూ – "ప్రభాస్ అంటే స్నేహానికి నిలువెత్తు రూపం. హార్ట్‌ఫుల్‌గా ఫ్రెండ్స్ వుంటే చాలు అనుకునే మనిషి. ఇలాంటి మనిషి సినిమా ఇండస్ట్రీలో వుండటం చాలా అరుదు. నేను ఎప్పుడూ ఎవర్నీ ఏమీ అడగను. ఎవర్ని ఏ ఫంక్షన్‌కి పిలవను. సరదాగా ప్రభాస్‌కి ఫోన్ చేసి సాంగ్ రిలీజ్ చెయ్యాలి వస్తావా అన్నాను. ఏయ్ డార్లింగ్ ఎక్కడికి రమ్మంటావ్ చెప్పు. అక్కడికి వస్తా అని చెప్పాడు. నాకు చాలా ఆనందం కల్గింది. ప్రభాస్ ఎక్కువమందిని కలవడు. వున్నవారితో చాలా ఆత్మీయంగా వుంటాడు. చిన్న చిన్న విషయాలకు కూడా ఆనందపడుతుంటాడు. అదే ఆనందాన్ని మాకు పంచి ఇవ్వడానికి వచ్చాడు. మా టీమ్ తరవున ప్రభాస్‌కి కృతజ్ఞతలు. టీజర్‌లో తేజు చిరంజీవిగారిలా వున్నాడని అంటుంటే చాలా సంతోషంగా వుంది. ఈ చిత్రంలో తేజు ఇరగదీశాడు. లావణ్య ఫస్ట్‌టైమ్ కమర్షియల్ హీరోయిన్ క్యారెక్టర్‌లో నటించింది. ఈ సినిమా తనకి చాలా మంచి పేరు వస్తుంది. శివ ఆకుల కాంబినేషన్‌లో వచ్చిన మా సినిమాలు అన్నీ పెద్ద హిట్ అయ్యాయి. ఈ చిత్రాన్ని కూడా పెద్ద హిట్ చెయ్యాలని కోరుకుంటున్నా" అన్నారు.

సుప్రీమ్ హీరో సాయిధరమ్ తేజ్ మాట్లాడుతూ – "ప్రభాస్ అన్నను మా ఇంట్లో ఒక ఫ్యామిలీ మెంబర్‌లా ఫీలవుతాం. మా చిత్రంలోని ఫస్ట్ సాంగ్‌ని లాంచ్ చేసినందుకు ప్రభాస్ అన్నకు చాలా థాంక్స్. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ వినాయక్, ప్రొడ్యూసర్ కళ్యాణ్‌గారికి ధన్యవాదాలు. లావణ్య మంచి క్యారెక్టర్ చేసింది. అందరం కలిసి మంచి సినిమా చేశాం. ఫిబ్రవరి 9న సినిమా చూసి మమ్మల్ని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నా" అన్నారు.

చిత్ర నిర్మాత సి.కళ్యాణ్ మాట్లాడుతూ – "మా సి.కె. ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. బేనర్‌లో నిర్మించిన 'ఇంటిలిజెంట్' చిత్రంలోని మొదటి పాటని రిలీజ్ చేసిన యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్ గారికి కృతజ్ఞతలు. ఆయన మనసు ఎలాంటిదో కృష్ణంరాజు గారిని చూస్తే తెలుస్తుంది. ఆయన ఎప్పుడూ నవ్వుతూ వుంటారు. అందుకే ఆయన్ని నవ్వుల రాజు అంటుంటాం. ప్రతి ఒక్కరూ లైఫ్‌లో హ్యాపీగా, ఆనందంగా వుండాలని కోరుకునే బ్లడ్ వారిది. అలాంటి మంచి వ్యక్తి ప్రభాస్ చేతులమీదుగా చంద్రబోస్ రాసిన 'లెట్స్ డు' పాటని రిలీజ్ చేయడం చాలా ఆనందంగా వుంది. ఈ చిత్రంలో మొత్తం నాలుగు పాటలున్నాయి. ఈరోజు నుండి ప్రతి నాలుగు గంటలకొకసారి ఒక పాటని రిలీజ్ చేస్తాం. భాస్కరభట్ల, వరికుప్పల యాదగిరి రాసిన పాటలు కూడా బాగా వచ్చాయి. మా హీరో సాయిధరమ్ తేజ్ అన్ని పాటలకి డ్యాన్స్‌లు ఇరగదీశాడు. లావణ్య త్రిపాఠి కూడా డ్యాన్స్ మూవ్‌మెంట్స్‌ని చాలా టిపికల్‌గా చేసింది. ఈ సినిమాతో లావణ్యకి ఎక్కువ లవ్ కాల్స్ వస్తాయి. ఫిబ్రవరి 9న ఈ చిత్రం వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ అవుతుంది. ఈ సినిమా సక్సెస్ గురించి 10న మాట్లాడతాం. మా మీద అభిమానంతో వచ్చి మా 'ఇంటిలిజెంట్'లోని ఫస్ట్ సాంగ్‌ని రిలీజ్ చేసి మా టీమ్‌ని బ్లెస్ చేసిన ప్రభాస్‌గారికి మా టీమ్ అందరి తరఫున కృతజ్ఞతలు" అన్నారు.

దీర్ఘాయుష్మాన్ భవ అంటూ దీవించిన పూరి జగన్నాథ్



వింగ్స్ మూవీ మేకర్స్ బేనర్‌పై కార్తీక్‌రాజు, మిస్తి చక్రవర్తి జంటగా జి.ప్రతిమ "దీర్ఘాయుష్మాన్ భవ" చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సోషియో ఫాంటసీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి పూర్ణానంద్.ఎం దర్శకుడు. మోషన్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకులు పూరీ జగన్నాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూరీ జగన్నాథ్ మాట్లాడుతూ.. "కార్తీక్ రాజ్ నాకు చాలాకాలంగా తెలుసు. టైటిల్, పోస్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి. ఈ సినిమాతో కార్తీక్ రాజ్‌కి హీరోగా మంచి గుర్తింపు లభించాలని ఆశిస్తున్నాను" అన్నారు. చిత్ర కథానాయకుడు కార్తీక్ రాజు మాట్లాడుతూ.. "డైరెక్టర్ పూర్ణానంద్‌గారు ఓ గమ్మత్తైన ప్రేమకథగా రూపొందిస్తున్నారు. పూరీ జగన్నాథ్ గారు మా సినిమా మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది" అన్నారు. దర్శకుడు ఎం.పూర్ణానంద్ మాట్లాడుతూ.. "ఇప్పటివరకు వచ్చిన ప్రేమకథా చిత్రాలకు భిన్నంగా తీస్తున్న సోషియో ఫాంటసీ ఎంటర్‌టైనర్ "దీర్ఘాయుష్మాన్ భవ". సినిమా ఆద్యంతం ఫ్రెష్ లుక్‌తో ఉంటుంది. సీనియర్ నటులు కైకాల సత్యనారాయణగారు చాలాకాలం తర్వాత యముడిగా కనిపించనున్నారు. ఆయన పాత్ర సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ప్రస్తుతం గ్రాఫిక్స్ వర్క్ జరుగుతోంది. మార్చిలో సినిమాను విడుదల చెయనున్నాము. "దీర్ఘాయుష్మాన్ భవ" అని టైటిల్ మా సినిమాకు పర్‌ఫెక్ట్ అని సినిమా చూసినవాళ్లే అంటారు" అన్నారు.

కథే హీరోగా...



కొవెర క్రియేషన్స్ బ్యానర్‌పై నూతన దర్శకుడు కొవెర దర్శకత్వం వహిస్తున్న U "కథే హీరో" చిత్ర మోషన్ పోస్టర్‌ను క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా సుకుమార్ మాట్లాడుతూ 'ఈ సినిమా లైన్ వినగానే చాలా ఎగ్జైటింగ్‌గా అనిపించింది. మోషన్ పోస్టర్‌ని కూడా కథానుగుణంగా చాలా వినూత్నంగా డిజైన్ చేశారు. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను". దర్శకుడు కొవెరా మాట్లాడుతూ "నేను విజయేంద్ర ప్రసాద్ గారి దగ్గర వర్క్ చేసాను. కొన్ని సినిమాలకి రైటర్‌గా కూడా చేసి, మొదటి ప్రయత్నంగా U మూవీని డైరెక్షన్ చేస్తున్నాను. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని, పోస్ట్ ప్రొడక్షన్ జరుపుకుంటోంది' అన్నారు!

ఎస్.డి. చక్రవర్తి దర్శకత్వంలో..



రొటీన్‌కు భిన్నంగా వైవిధ్యమైన కథ – కథనాలను ఎంచుకుంటూ కథానాయకుడిగా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకొన్న నారా రోహిత్ తాజాగా ఇ.ఎం.వి.ఇ. స్టూడియోస్ సంస్థలో సినిమా సైన్ చేశాడు. ప్రొడక్షన్ నెం.3గా ఇ.ఎం.వి.ఇ. స్టూడియోస్ సంస్థ నిర్మించనున్న ఈ చిత్రం ద్వారా ఎస్.డి.చక్రవర్తి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. వైవిధ్యమైన కథతో విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతున్న ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ మార్చి నుంచి మొదలవ్వనుంది. వడ్డేవ్ల సత్యనారాయణ సమర్పణలో రూపొందనున్న ఈ చిత్రంలో నారా రోహిత్ క్యారెక్టరైజేషన్, గెటప్ చాలా టిపికల్‌గా ఉండబోతున్నాయి.

ప్రస్తుతం తమ ప్రొడక్షన్‌లో రూపొందిన "హౌరా బ్రిడ్జి" విడుదలలో బిజీగా ఉన్న నిర్మాణ బృందం.. సినిమా రిలీజవ్వగానే నారా రోహిత్ సినిమాకి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను వెల్లడించనున్నారు.

ఎందుకో ఏమో



మహేశ్వర క్రియేషన్స్ పతాకంపై నందు, నోయల్, పునర్నవి హీరో హీరోయిన్లుగా కోటి వద్దినేని దర్శకత్వంలో మాలతి వద్దినేని నిర్మిస్తోన్న చిత్రం 'ఎందుకో ఏమో'. ఈ చిత్రం టీజర్ స్టార్ డైరక్టర్ వి.వి.వినాయక్ చేతుల మీదుగా విడుదలైంది. ఈ సందర్భంగా వి.వి.వినాయక్ మాట్లాడుతూ... 'ఎందుకో ఏమో' టైటిల్‌లాగే టీజర్ కూడా చాలా ట్రెండీగా, ఇంట్రస్టింగ్‌గా ఉంది. ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్న కోటికి మంచి పేరు, నిర్మాతకు లాభాలు రావాలనీ మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఇందులో నటించిన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు నా శుభాకాంక్షలు' అన్నారు. దర్శకుడు కోటి వద్దినేని మాట్లాడుతూ...'ఇదొక ట్రయాంగిల్ లవ్ స్టోరి. మా నిర్మాత ఎక్కడా రాజీ పడకుండా, పూర్తి స్వేచ్ఛనివ్వడంతో అనుకున్నట్టుగా సినిమా తీయగలిగాం. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన సెన్సార్ పనులు జరుగుతున్నాయి. ఫిబ్రవరి మొదటివారంలో ఆడియో విడుదల చేసి, అదే నెలలో సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అన్నారు. నిర్మాత మాలతి వద్దినేని మాట్లాడుతూ... 'మంచి లవ్ స్టోరీతో పాటు కమర్షియల్ హంగులు కూడా సినిమాలో ఉన్నాయి. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే సినిమా అవుతుంది. మా యూనిట్ అంతా పూర్తి సహాయ సహకారాలు అందించడంతో సినిమాను అనుకున్నవిధంగా పూర్తి చేయగలిగాం' అన్నారు.

చెన్నై చిన్నోడి సిత్రాలు చూడాల్సిందే



జి.వి ప్రకాష్ కుమార్, నిక్కీ గల్రానీ జంటగా నటించిన ఓ తమిళ చిత్రాన్ని తెలుగులో 'చెన్నై చిన్నోడు'. 'వీడి లవ్‌లో అన్నీ చిక్కులే' అనే ఉప శీర్షిక టైటిల్‌తో శూలిని దుర్గా ప్రొడక్షన్స్ పతాకంపై వి.జయంత్ కుమార్ (బి.టెక్) తెలుగులో అనువదిస్తున్నారు. యశ్వంత్ సాయికుమార్ సమర్పకుడు. ఎం. రాజేశ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా టీజర్, ఫస్టు లుక్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఉదయం హైదరాబాద్ ఫిలిం ఛాంబర్‌లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన నిర్మాత కె.వి.సత్యనారాయణ టీజర్, ఫస్టు లుక్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 'తమిళ్‌లో పెద్ద హిట్ అయిన సినిమా ఇది. తెలుగులో చక్కని క్యాచీ టైటిల్‌తో జయంత్ అనువదిస్తున్నాడు. ఈ చిత్రం విజయం సాధించి నిర్మాతకు మంచి లాభాలు తీసుకురావాలి' అని అన్నారు. నిర్మాత వి.జయంత్ కుమార్ మాట్లాడుతూ, 'ఇలాంటి మంచి సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించాలన్న ఉద్దేశంతో చేస్తున్న ప్రయత్నమిది. ఆద్యంతం కడుపుబ్బ నవ్వించే చక్కని కామెడీ ఎంటర్ టైనర్ ఇది. అందమైన ఫారెన్ లోకేషన్లలో పాటలు చిత్రీకరించారు. ఆ పాటల్లో కూడా వినోదం పడటం హైలైట్ అవుతుంది. నా తొలి ప్రయత్నాన్ని తెలుగు ప్రేక్షకులంతా ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నా' అని అన్నారు.

మంచి లక్షణాలు లేని అమ్మాయి (ఎం.ఎల్.ఎ)



గతేడాది 'ఖైదీ నంబర్ 150, నేనే రాజు నేనే మంత్రి' చిత్రాలతో తన ఫ్యాన్స్‌ని అలరించిన కాజల్.. ఈ ఏడాది 'మంచి లక్షణాలు కల అబ్బాయి' (ఎం.ఎల్.ఏ) చిత్రంతోపాటు మరో రెండు మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాజల్ కెరీర్ క్లైమాక్స్‌కి వచ్చేసిందని అందరూ ఫిక్స్ అయిపోయిన తరుణంలో 'జనతా గ్యారేజ్'లో నేను పక్కా లోకల్ అనే ఐటమ్ సాంగ్‌తో ఉర్రూతలూగించి, తన సొగసుల సత్తా చాటి లైమ్ లైట్‌లోకి వచ్చేసింది. ఇకపోతే కాజల్ నటించిన తాజా చిత్రం 'ఎం.ఎల్.ఏ'లో ఈ అమ్మడు తన అందాలు మరింత ఉదారంగా ఆరబోసిందని సమాచారం!!

భాగమతి బంగ్లా తరహాలో..



ఏకే 9 స్టూడియోస్ ఫిలిమ్స్ సమర్పణలో అజయ్ కౌండిన్య, సంధ్య, అనూష హీరో, హీరోయిన్‌లుగా తెరకెక్కిన చిత్రం 'ఎన్ హెచ్ 47లో 'బూత్ బంగ్లా'. ఈ చిత్రం ఆడియో కార్యక్రమం ఫిలిం ఛాంబర్‌లో జరిగింది. ఠాగూర్ బాలాజీ సింగ్ (టిఆర్ఎస్‌నేత), వి.ఆంజనేయు (బీజేపీ లీడర్)లు అతిథులుగా విచ్చేసి సీడీలను ఆవిష్కరించారు. అనంతరం ఠాగూర్ బాలాజీసింగ్ మాట్లాడుతూ.. సినిమా చేయాలంటే ఎంత ఇష్టం ఉంటుందో అంత కష్టం కూడా ఉంటుంది. అజయ్ కౌండిన్య ఆ కష్టాలు అన్నీ పడ్డారు. ఈ టీజర్ చాలా బాగుంది అన్నారు. వి. ఆంజనేయులు మాట్లాడుతూ.. అజయ్‌ని మా చిన్ననాటి స్నేహితుడు. ఈ సినిమాతో ఆయన పెద్ద దర్శకుడి స్థాయికి చేరాలని కోరుకుంటున్నా అన్నారు. దర్శకుడు అజయ్ కౌండిన్య మాట్లాడుతూ. ఇప్పటి వరకు 3 సినిమాలను నిర్మించాను. సంగీత దర్శకుడు చైతన్యరాజ మంచి పాటలు ఇచ్చారు అన్నారు. నిర్మాత అరుణాచలం మాట్లాడుతూ. అజయ్ పట్టుదలే ఈ సినిమాను ఇక్కడ దాకా తీసుకువచ్చింది. ఓ మంచి సినిమాకు కావాల్సిన అన్నీ సమకూర్చాం. తప్పకుండా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది అన్నారు. సంగీత దర్శకుడు చైతన్యరాజ మాట్లాడుతూ... ఈ చిత్రం 4 పాటలు ఉన్నాయి, మెలోడీ, మాస్‌ను తలపిస్తాయి. కామెడీ హారర్ జోనర్ కావడంతో నాకు మంచి సంగీతం ఇవ్వడానికి స్కోప్ ఎక్కువగా దొరికింది. సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నా అన్నారు. అరుణాచలం, సంధ్య, అనూష, శ్రీధర్ వర్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అభినందనలను తెలియ చేసారు..



చందమామ 31న ఎర్రమామగా మారిపోనున్నాడు

- ఆకాశంలో మరో అద్భుతం!
- అదే రోజున చంద్ర గ్రహణం
- ఆ సమయంలో చోటు చేసుకునే మార్పులతో రంగుల్లో తేడా
- పదేళ్లకోసారి కనిపించే ప్రత్యేక ఆకర్షణ

న్యూఢిల్లీ : తేటతెలుపుదనంతో ప్రకాశమంతంగా నిత్యం రాత్రి వేళల్లో ఈ లోకానికి వెలుగునిచ్చే చందమామ ఈ నెల 31న మాత్రం ఎర్రగా మారిపోనున్నాడు. అంతే కాదు. మామూలు కంటే ఎక్కువ సైజులో సూపర్ మూన్‌గా కనిపిస్తాడు. ఈ నెల 31న పౌర్ణమి. అదే రోజు చంద్ర గ్రహణం సంభవించనుంది. పౌర్ణమి రోజున సాధారణ పరిమాణం కంటే 14 శాతం అధిక పరిమాణంలో సూర్యుడు కనిపించనున్నాడు. ఇంతకీ 31న చంద్రుడు ఎర్రగా కనిపించడానికి కారణం ఏమిటంటే... గ్రహణ సమయంలో చంద్రుడు భూమి నీడలోకి వెళతాడు. దాంతో సూర్యుడి నుంచి వచ్చే కాంతి ముందుగా భూమిపై పడుతుంది. అక్కడి నుంచి అది చంద్రుడుడిపైకి ప్రకాశించడంతో చందమామ ఎర్రటి వర్ణంలో కనిపిస్తాడు. సూపర్ మూన్ ఎర్రగా ఉండాలనేమీ లేదు. తెలుపు, నారింజ, బంగారు వర్ణంలోనూ కనిపించవచ్చు. బ్లూమూన్ అని కూడా ఉంది. ఒకే నెలలో రెండు పౌర్ణమి సందర్భాలు వస్తే రెండో పౌర్ణమి నాడు కనిపించే చంద్రుడిని బ్లూమూన్ అంటారు. మరి ఈ నెల 31న సూపర్ మూన్‌తో పాటు బ్లూమూన్ రూపంలోనూ చంద్రుడు కనిపిస్తాడు. ఇలా పదేళ్లకోసారి జరుగుతుంది. ఈ నెల 31న సాయంత్రం 6.21 గంటల నుంచి 7.37 గంటల మధ్య చందమామను కొత్తగా దర్శించుకోవచ్చు.

ఢిల్లీని కమ్ముకొంది కాలుష్యం

దూరం చేసేందుకు కావాలి రూ. వెయ్యి కోట్లు

న్యూఢిల్లీ : ఢిల్లీలో కాలుష్యంపై సుప్రీం కోర్టు కనబరిచిన శ్రద్ధ, ఆందోళన ఈ ఏడాది దేశ ప్రజలకు ప్రత్యక్షంగా తెలిసి వచ్చింది. దేశ రాజధానిలో వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోవడంతో కొన్ని రోజుల పాటు ఆకాశాన్ని ముసురు పట్టేసింది. ఫలితంగా జన జీవనం స్తంభించే పరిస్థితి తలెత్తింది. దీంతో ప్రభుత్వం ఒక్కసారిగా అప్రమత్తమైంది. దేశ రాజధానికి పొంచి ఉన్న కాలుష్య ముప్పును ఎదుర్కొనేందుకు కేంద్ర బడ్జెట్‌లో అదనపు కేటాయింపులు ఉండవచ్చని ఇప్పుడు నిపుణులు అంచనా వేస్తున్నారు. కాలుష్యంపై సమర్థంగా పోరాడేందుకు దాదాపు రూ. 1,000 కోట్లను కేటాయించవచ్చని భావిస్తున్నారు. ఢిల్లీలో ప్రతి నిత్యం విపరీతంగా వచ్చే చెత్తను సుదూర ప్రాంతానికి తరలించాలంటే వ్యయ ప్రయాసలతో కూడిన పని. అందుకని ఏమి చేసేవారంటే ఆ చెత్తను కాల్చేవారు. ఇక పంజాబ్, హర్యానాల్లోని రైతులు కూడా తమ పొలాల్లోని వ్యర్థాలను తీసి పారేయకుండా అక్కడే మంట పెట్టేవారు. పెద్ద సంఖ్యలో వాహనాల వాడకంతో పాటూ, ఈ పరిణామాలన్నీ తీవ్రమైన వాయు కాలుష్యానికి దారి తీశాయి. చివరకు ఢిల్లీ ప్రజలు ఊపిరి తీసుకోలేని స్థితికి చేర్చాయి. పచ్చని ప్రకృతికి జరిగిన నష్టాన్ని, దేశ రాజధానికి వస్తున్న చెడ్డ పేరును దూరం చేసేందుకు మోడ ప్రభుత్వం ఈసారి భారీగా నిధులు కేటాయిస్తుందని ప్రజలు, పర్యావరణ వేత్తలు, రాజకీయ నాయకులు ఆశిస్తున్నారు. అదే జరిగితే చెత్తను దహనం చేయకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించేందుకు ఈ నిధులను వినియోగిస్తారు. పంజాబ్, ఢిల్లీలో రైతులకు సబ్సిడీపై హ్యాపీ సీడర్, రోటోవేటర్ యంత్రాలను అందజేస్తామని, ఫలితంగా వారు పొలాల్లోని చెత్తను దహనం చేయకుండా వేరే మార్గాల్లో వినియోగించుకొనే అవకాశం కలుగుతుందని, దాదాపు రూ. 1000 కోట్ల వరకు కేంద్రం దీనికి కేటాయించవచ్చు అని అదనపు సొలిసిటర్ జనరల్ ఎన్ఎస్ నాద్‌కర్ణి ఇటీవల సుప్రీం ధర్మాసనానికి తెలిపారు. దీనిపై కేంద్రమూ మరో నివేదికను సుప్రీంకు సమర్పించింది. దీనిలో ఉన్నత స్థాయి టాస్క్‌ఫోర్స్ ఇచ్చిన సూచనలు కూడా ఉన్నాయి. బడ్జెట్‌కు రెండు రోజుల ముందు సోమవారం న్యాయస్థానం దీనిపై విచారణ జరపనుంది. పొలాల్లో చెత్తను దహనం చేయకుండా భూమిలో కలిపేందుకు సాయం చేసే యంత్రాలను వ్యక్తిగతంగా కొనుగోలు చేసే రైతులకు 50 శాతం, సంఘాలుగా ఏర్పడి కొనుగోలు చేసే వారికి 75 శాతం రాయితీ ఇచ్చే అవకాశం ఉంది. డంపింగ్ యార్డులలో వ్యర్థాలను దహనం చేయకుండా రీసైక్లింగ్ చేసి విద్యుత్తును ఉత్పత్తి చేసే కర్మాగారాలను నెలకొల్పేందుకూ ప్రభుత్వం ప్రోత్సాహకాలను ప్రకటించే అవకాశం ఉంది.




అట్టుడుకుతున్న యూపీ



లక్నో : తిరంగా బైక్ ర్యాలీని విశ్వ హిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ విద్యార్థి సంఘం సంయుక్తంగా చేపట్టిన తరువాత ఏర్పడిన మత కలహాలు, ఆపై ఓ యువకుడి మరణంతో ఉత్తర ప్రదేశ్ అట్టుడికిపోతోంది. తిరంగా ర్యాలీలో 'పాకిస్తాన్ జిందాబాద్' అన్న నినాదాలు వినిపించడంతో గొడవ ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఆపై చెలరేగిన అల్లర్ల లో చందన్ గుప్తా (22) మరణించగా, పలువురికి గాయాలు అయ్యాయి. వారికి బులెట్ గాయాలు అయ్యాయని తెలియడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగుతున్నాయి. ముఖ్యంగా కాస్‌గంజ్ జిల్లా అట్టుడుకుతోంది. పట్టణంలోని మార్కెట్‌ను ఓ వర్గం వారు పూర్తిగా దగ్ధం చేశారు. రోడ్డుపై కనిపించిన వాహనాలను తగులబెట్టారు. అల్లర్లను అదుపు చేసేందుకు భారీ ఎత్తున బలగాలను రంగంలోకి దించిన రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. పరిస్థితిని సమీక్షించిన ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ అల్లర్లకు పాల్పడిన వాళ్లపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అల్లర్లు చేస్తున్న వారిలో 49 మందిని అరెస్ట్ చేసినట్లు కాస్‌గంజ్ జిల్లా కలెక్టర్ ఆర్పీ సింగ్ తెలిపారు. 144 సెక్షన్ విధించామని అన్నారు. డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టామని, సున్నిత ప్రాంతాలకు అదనపు బలగాలను తరలించామని అన్నారు.

'నేను సన్యాసిని నాకు అవార్డులు ఎందుకు?'



బెంగళూరు : కేంద్ర ప్రభుత్వం తనకు ప్రకటించిన పద్మశ్రీ అవార్డును కర్నాటక రాష్ట్రంలోని విజయ్‌పురకు చెందిన జ్ఞాన యోగాశ్రమ స్వామీజీ, ఆధ్యాత్మికవేత్త సిద్ధేశ్వర్ సున్నితంగా తిరస్కరించారు. ఏ అవార్డులు, గౌరవాలూ తనకు అక్కరలేదని ప్రకటించారు. 'నేనొక సన్యాసి. నాకు ఏ అవార్డు కానీ, గౌరవం కానీ అవసరం లేదు. చాలా మంది వ్యక్తులు ఉన్నారు. ఈ అవార్డులతో వారిని గౌరవించండి' అని సూచించారు. ఈ మేరకు సిద్ధేశ్వర్ ప్రధానికి ఓ లేఖ కూడా రాశారు. 'ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును నాకు ఇవ్వాలని నిర్ణయించినందుకు భారత ప్రభుత్వానికి ఎంతో కృతజ్ఞతలు. మీ పట్ల, భారత ప్రభుత్వం పట్ల ఎంతో గౌరవంతో అవార్డును స్వీకరించలేనని తెలియజేస్తున్నాను. మీరు నా నిర్ణయాన్ని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను' అని సిద్ధేశ్వర్ తన లేఖలో ప్రధానికి రాశారు. తాను గతంలోనూ ఏ అవార్డూ స్వీకరించలేదని సిద్ధేశ్వర్ స్పష్టం చేశారు. ధార్వాడ్ యూనివర్సిటీ తనకు గౌరవ డాక్టరేట్‌ను కొన్నేళ్ల క్రితం ఇవ్వగా, గౌరవపూర్వకంగా దాన్ని తిరిగి ఇచ్చేసినట్లు తెలియజేశారు.

చైనాకు చెక్ పెట్టిన భారత తీరు చూసి ఆశ్చర్యపోయిన అమెరికా

- డోక్లాంకు సమీపంలో ఆఘమేఘాల మీద రన్‌వే
- 40 యుద్ధ విమానాల మోహరింపు
- వెంటనే హాసీమర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌కు సుఖోయ్, బ్రహ్మోస్‌లు
- గమనించిన అమెరికా నిఘా శాటిలైట్లు



వాషింగ్టన్ : భారత్, చైనా, టిబెట్ సరిహద్దు ప్రాంతమైన డోక్లాంకు అతి దగ్గరగా చైనా యుద్ధ విమానాలు మోహరించిన తరవాత భారత్ తీసుకున్న చర్యలు, స్పందించిన తీరు అమెరికాను ఆశ్చర్యపరిచాయి. డోక్లాంకు సమీపంలోని తన దేశ పరిధిలో ఆగమేఘాల మీద ఓ రన్‌వేను నిర్మించి దాదాపు 40 యుద్ధ విమానాలను చైనా అక్కడికి పంపింది. చైనా కుయుక్తులను పసిగట్టిన భారత్ వారి పన్నాగానికి చెక్ పెట్టేలా కీలక నిర్ణయం తీసుకుంది. డోక్లాంకు దగ్గర్లోనే పశ్చిమ బెంగాల్‌లో ఉన్న హాసీమర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌ను భారీగా అభివృద్ధి చేసింది. సుఖోయ్ యుద్ధ విమానాలను అక్కడ మోహరించింది. దాదాపు 30 విమానాలను అక్కడికి పంపింది. సుఖోయ్‌లతో పాటు బ్రహ్మోస్ క్షిపణులనూ చేర్చింది. దీంతో వెనక్కు తగ్గిన చైనా తన బేస్‌లోని యుద్ధ విమానాలను వెనక్కు తీసుకోక తప్పలేదు. ఈ మొత్తం వ్యవహారాన్ని అమెరికా నిఘా శాటిలైట్లు గమనించాయి. చైనాకు చెక్ పెట్టిన తీరును, దూకుడును అడ్డుకున్న విధానం అమెరికాను సర్‌ప్రైజ్ చేశాయి. చైనా చర్యకు దీటైన ప్రతిచర్యను చూపడంతో పాటు, భారత్ సంయమనంగా వ్యవహరించిందని అమెరికా అధికారులు వ్యాఖ్యానించారు.

కేరళలోని ఓ కాలేజీలో కలకలం

గొడ్డుమాంసంతో చేసిన స్నాక్స్ వడ్డించారని ఆరోపణ

తిరువనంతపురం : కేరళలోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో ఓ సెమినార్‌లో భాగంగా వడ్డించిన స్నాక్స్ గొడ్డుమాంసంతో చేసినవంటూ కొందరు ఉత్తరాది విద్యార్థులు ఆరోపణలు చేశారు. తమకు వడ్డించిన కట్‌లెట్‌ను తిన్న తరువాతే అది గొడ్డుమాంసంతో చేసిన విషయం తమకు తెలిసిందన్నారు. కాలేజీ యాజమాన్యం తమను తప్పుదోవ పట్టించిందని, ఇది తమ మత మనోభావాలను, ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసిందని ఆరోపించారు. దీనిపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేయనున్నట్టు ప్రకటించారు. కేరళలోని కుట్టనాడ్‌లో ఉన్న కొచ్చిన్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం డిజిటల్ బ్యాంకింగ్‌పై జరిగిన సదస్సు సందర్భంగా ఇది చోటు చేసుకుంది. 'స్నాక్స్ వడ్డించినప్పుడు అవి శాకాహారమేనా? లేక మాంసాహారమా అని అడిగాం. అవి శాకాహారమేనన్న సమాధానం వచ్చింది. కొన్ని నిమిషాల తరువాత వాటిని తిన్న మలయాళీ విద్యార్థులు అవి గొడ్డుమాంసంతో చేసినట్టు గుర్తించారు. గొడ్డుమాంసం తినని శాకాహార విద్యార్థులు సైతం వాటిని తిన్నారు' అని ఓ విద్యార్థి తెలిపాడు. అయితే, ఈ సదస్సును నిర్వహించిన బ్యాంకు అధికారులే స్నాక్స్‌ను సమకూర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సునీల్ కుమార్ తెలిపారు.

తగ్గిపోయిన ట్యాంక్ విధ్వంసక క్షిపణి నిల్వలు

- ఆందోళనలో ఇండియన్ ఆర్మీ
- శత్రు దేశాల ట్యాంకులను అడ్డుకోవడంలో ఏటీజీఎంలు కీలకం
- ఇజ్రాయెల్‌తో కుదుర్చుకున్న ఒప్పందం రద్దు
- నిల్వలు తగ్గిపోతున్న విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన ఆర్మీ

న్యూఢిల్లీ : భారత్ అమ్ముల పొదిలో అత్యంత కీలకమైన యాంటీ-ట్యాంక్ గైడెడ్ మిసైల్స్ (ఏటీజీఎం)ల నిల్వలు తగ్గిపోతుండడంతో ఇండియన్ ఆర్మీ ఆందోళన వ్యక్తం చేసింది. విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి అత్యవసరంగా కొన్నింటిని సమకూర్చాలని కోరింది. ఈ క్షిపణులను డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) అభివృద్ధి చేస్తోంది. 68 వేల ఏటీజీఎంలు, వివిధ రకాలకు చెందిన 850 లాంచర్లు తక్కువగా ఉన్నట్లు ఆర్మీ పేర్కొంది. శత్రు దేశాల ట్యాంకులను అడ్డుకోవడానికి ఇవి చాలా అవసరమని, పదాతి దళాలకు ఇవి అత్యంత ముఖ్యమైన ఆయుధాలని పేర్కొంది. భారత్- పాక్ సరిహద్దులో ఇవి ఎప్పటికీ అందుబాటులో ఉండాల్సిన క్షిపణులని వివరించింది. ఆర్మీ ఇప్పటికిప్పుడు భుజంపై నుంచి ప్రయోగించే 2500 ఏటీజీఎంలు, 96 లాంచర్లను సిద్ధం చేసుకునే వెసులుబాటు ఉందని అధికారులు చెబుతున్నారు. గత ఏడాది చివర్లో ఇజ్రాయెల్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకుంది. మొత్తం 8,356 మీడియం రేంజ్ స్పైక్ ఏటీజీఎంలు, 321 లాంచర్లు, 15 సిమ్యులేటర్ల కోసం రూ. 3200 కోట్లు విలువ చేసే ఒప్పందం కుదుర్చుకుంది. అయితే, గత ఏడాది చివరల్లో అనూహ్యంగా ఈ ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకుంది.



పాక్ చేతికి ప్రమాదకర ఆయుధం

- భారత్ ఆందోళన
- పాక్ వద్ద 'వింగ్ లూాంగ్' డ్రోన్
- 5 వేల కిమీ వెళ్లి బాంబులు వేసే సత్తా
- ఇండియా వద్ద లేని ఆ తరహా డ్రోన్



న్యూఢిల్లీ : పాకిస్తాన్ దేశపు అమ్ముల పొదిలోకి కొత్తగా ఓ అస్త్రం వచ్చి చేరగా, అది భారత్‌కు ఆందోళన కలిగిస్తోంది. చైనా తయారు చేసిన 'వింగ్ లూాంగ్' మానవ రహిత విమానాలు ఇప్పుడు పాక్ దగ్గరకు కూడా చేరాయి. ఈ విమానాలు వాటంతట అవే వెళుతూ శత్రు స్థావరాలపై బాంబు దాడులు కూడా చేసి వెనక్కు వచ్చేంత సామర్థ్యాన్ని కలిగి ఉండడమే భారత్‌ను కలవరపెడుతున్న అంశం. బేస్ నుంచి 280 కిలో మీటర్ల వేగంతో సుమారు 5 వేల కిలో మీటర్ల దూరాన్ని ఇవి ప్రయాణించగలవు. రాడార్లకు చిక్కుండా తక్కువ ఎత్తులోనే వెళ్లే వీటిని కనుగొని ప్రతి దాడి చేయాలన్నా కష్టమే. సుమారు 14 మీటర్ల పొడవు ఉండే ఈ డ్రోన్ విమానాలు ఏకధాటిగా 20 గంటల పాటు ప్రయాణం చేస్తాయి. సుమారు 200 కిలోల బరువైన బాంబులను మోసుకుంటూ వెళతాయి. తేలికపాటి మిసైల్స్‌ను కూడా వీటికి అనుసంధానించి దాడులు చేయవచ్చు. చైనా వీటిని పాక్‌కు అందించిందన్న సమాచారం తమ వద్ద ఉన్నదని భారత సైనికాధికారి ఒకరు వెల్లడించారు. ఈ తరహా డ్రోన్‌లు ఇంకా ఇండియా సైన్యం వద్ద లేవని ఆయన అన్నారు. కాగా, చైనా వింగ్ లూాంగ్ సీరీస్‌లో ప్రస్తుతం నాలుగో తరం డ్రోన్‌లను తయారు చేస్తోంది.

ఓ యువకుడి ఉద్యోగం పోగొట్టిన టాటూ ట్రెండ్

- కొత్త ఉద్యోగం నుంచి ఒక్కరోజులోనే తొలగింపు
- శరీరంపై టాటూ కారణంగా ఎయిర్‌మన్ ఉద్యోగం పోయింది
- ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నిర్ణయాన్ని సమర్థించిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ : ట్రెండ్ మోజులో పడి కష్టపడి సంపాదించుకున్న మంచి ఉద్యోగాన్ని ఒకే ఒక్క రోజులో పోగొట్టుకున్నాడు ఆ కుర్రాడు. ఉద్యోగం పోగొట్టుకునేంత పని ఏమి చేశాడనే అనుమానం ఎవరికైనా తలెత్తక మానదు. దానికంతటికీ కారణం అతని శరీరంపై ఉన్న టాటూ. ఇది తమ నియమ నిబంధనలకు విరుద్ధమంటూ అతన్ని ఉద్యోగం నుంచి ఇండియన్ ఎయిర్స్ ఫోర్స్ తొలగించేసింది. దీనిని సవాల్ చేస్తూ, సదరు బాధితుడు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో ఎయిర్‌మన్ ఉద్యోగం నిమిత్తం అతను 2016లో దరఖాస్తు చేశాడు. అర్హత పరీక్షలన్నింటిలో నెగ్గుకొచ్చిన అతను 2017 డిసెంబర్ 24న



ఉద్యోగంలో చేరాలని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నుంచి అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకున్నాడు. ఉత్సాహంతో వెళ్లి ఉద్యోగంలో చేరాడు. అయితే, ఆ మరునాడే ఉద్యోగం నుంచి తొలగిస్తూ ఓ లెటర్‌ను అతని చేతిలో పెట్టారు. దీనితో ఆశ్చర్యపోయిన అతను దీనిని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించాడు. అతని పిటిషన్‌ను జస్టిస్ హిమా కోహ్లీ, రేఖా పాలీలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ తీసుకున్న నిర్ణయం వారి నిబంధనలకు లోబడి ఉందని, తిరిగి ఉద్యోగం ఇవ్వడం కుదరని పేర్కొంది. కాగా, ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన వారి శరీరాలపై ఎటువంటి టాటూలను అంగీకరించదు. కానీ, దీని నుంచి గిరిజనులకు మాత్రమే మినహాయింపు ఉంది. ఎందుకంటే, వారి సంస్కృతీ సంప్రదాయాల దృష్ట్యా గిరిజనులకు ఈ నిబంధనలు వర్తించవు.

భారత సైన్యంపై హత్య కేసు



శ్రీనగర్ : భారత సైన్యంపై హత్య కేసు నమోదు చేసినట్లు జమ్మూ కాశ్మీర్ పోలీసులు ఆదివారం తెలిపారు. దక్షిణ కాశ్మీర్‌లోని షోపియాన్‌లో శనివారం ఇద్దరు సాధారణ పౌరుల హత్య నేపథ్యంలో ఎఫ్ఐఆర్ నమోదైందని పేర్కొన్నారు. గణపొర గ్రామంలో నిరసనకారులపై సైన్యం కాల్పులు జరిపినప్పుడు జావిద్ భట్, సుహెయిల్ లోనె మరణించినట్లు తెలిపారు. 10 గఢ్వాల్ రైఫిల్స్‌పై షోపియాన్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైనట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. ఐపీసీ సెక్షన్ 302 (హత్య), సెక్షన్ 307 (హత్యా యత్నం), సెక్షన్ 336 (ప్రాణాలకు హాని కలిగించడం) ప్రకారం కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. దీనిపై సైన్యం స్పందిస్తూ తమ కాన్వాయ్‌పై భారీ సంఖ్యలో గ్రామస్థులు దాడి చేశారని, ఆత్మ రక్షణ కోసమే తాము కాల్పులు జరిపామని తెలిపింది.

ట్రంప్‌కు 200 ఏళ్లు జీవించే శక్తి ఉందట!

- వ్యక్తిగత వైద్యుడు చెబుతున్న జన్యు రహస్యం
- ట్రంప్ శరీరంలో అద్భుతమైన జన్యువులు
- ఆయన మానసికంగా, శారీరకంగా ఫిట్‌గా ఉన్నారు

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు 200 ఏళ్ల పాటు జీవించే అనుకూలతలు ఉన్నాయంటే నమ్మడానికి ఆశ్చర్యంగానే ఉంటుంది. కానీ, అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ వైద్యుడు రోనీ జాక్సన్ మాత్రం ఇదే చెబుతున్నారు. ట్రంప్ శరీరంలో అద్భుతమైన జన్యువులు ఉన్నాయన్నది ఆయన నివేదిక. ట్రంప్ ఆహార మెనూనూ మెరుగ్గా మార్చి ఉంటే 200 ఏళ్ల పాటు నిక్షేపంలా జీవించేందుకు అవకాశం ఉండేదని ఆయన ఆరోగ్యాన్ని విశ్లేషించారు. ట్రంప్ అధ్యక్షుడైన తరువాత మొదటిసారిగా జాక్సన్ ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శారీరకంగా, మానసికంగా తన బాధ్యతల నిర్వహణకు ట్రంప్ ఫిట్‌గా ఉన్నారని నిర్ధారించారు. మానసిక పరీక్షలో భాగంగా కాగ్నిటివ్‌ను పరీక్షించగా 30కు 30 మార్కులు వచ్చాయి. అయితే, కొంత మేర మేధస్సు క్షీణత మొదలైందని తెలిసింది. దీన్నే అల్జీమర్స్‌గానూ పేర్కొంటారు. అయితే, ట్రంప్ ఎంతో చురుకైన వారని, ఆయన ఆలోచనా శక్తి విషయంలో తనకుఎటువంటి సందేహమూ లేదని జాక్సన్ నివేదికలో పేర్కొన్నారు. ట్రంప్‌కు కాగ్నిటివ్ టెస్ట్ చేసే ఆలోచేన తనకు లేదని, కాకపోతే ట్రంప్ కోరిన మీదటే చేశానని చెప్పారు.



భారత్‌పై మలాలా మక్కువ



దావోస్ : భారతీయులు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు నోబెల్ గ్రహీత మలాలా యూసఫ్ జాయ్ (20) ముగ్ధురాలయ్యారు. తాను భారతదేశాన్ని సందర్శించాలనుకుంటున్నట్లు తెలి పారు. అంతే కాకుండా భారతీయ బాలికల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్ గురించి తాను చాలా తెలుసుకున్నానని, ఆ దేశపు సినిమాలకు తాను చాలా పెద్ద ఫ్యాన్‌నని, ఆ సంస్కృతి, విలువల గురించి ఇంకా మరింత నేర్చుకోవాలనుకుంటున్నానని తెలిపారు. ఈ నెల 22 నుంచి 26 వరకు జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చాలా మంది ప్రపంచ నేతలు, సీఈఓలతో మాట్లాడారు. బాలికా విద్యకు సహకరించాలని వారిని కోరారు. మలాలా ఫండ్‌కు ఆమె సహ వ్యవస్థాపకురాలు. ప్రపంచవ్యాప్తంగా బాలికా విద్యకు ఈ సంస్థ కృషి చేస్తోంది.

పని మనిషిని అవమానించిన ఢిల్లీ వైద్యురాలు

- వైరల్ అయిన ఫోటో వెనుక వాస్తవం ఇది
- రైలులో కింద కూర్చున్న ఆయమ్మ
- ఫోటో తీసి ప్రచురించిన 'ది ప్రింట్ ఇండియా'
- నిజాలు తెలుసుకోకుండా ఈ రాతలేమిటి?
- రిపోర్టర్ సన్యా ధింగ్రాపై మహిళా డాక్టర్ ఆగ్రహం

న్యూఢిల్లీ : గత మూడు రోజులుగా సోషల్ మీడియాలో హల్‌చల్ చేసిందో చిత్రం. తన బిడ్డ ఆలన పాలన చూసుకునే పనిమనిషిపై ఓ ధనవంతురాలికి ఎంతమాత్రమూ దయ లేదని, రైలులో ఖాళీగా సీట్లు ఉన్నప్పటికీ, ఆమెను కింద కూర్చోబెట్టిందని పేర్కొంటూ 'ది ప్రింట్ ఇండియా' రిపోర్టర్ సన్యా ధింగ్రా తనకు ఢిల్లీ మెట్రోలో కనిపించిన ఓ దృశ్యాన్ని పత్రికలో ప్రచురించింది. ఇది వైరల్ కావడంతో ఆ మహిళపై విమర్శలు వెల్లువెత్తాయి. కనీసం తన పనిమనిషిని కూర్చోమని కూడా చెప్పలేదు అంటూ సన్యా దింగ్రా ప్రచురించిన చిత్రంపై



సదరు మహిళ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, నిజానిజాలు తెలుసుకోకుండా అభాండాలు వేస్తున్నారంటూ తన బ్లాగ్‌లో వివరణ ఇచ్చారు. తాను ఓ వైద్యురాలినని, అపోలో ఆసుపత్రిలో పని చేస్తానని చెబుతూ అసలేమి జరిగిందో వివరించారు. తాను, తన బిడ్డ, ఆయమ్మతో కలసి మెట్రో రైలులో ఇంటికి బయలుదేరామని, అప్పటికే తమ వద్ద చాలా లగేజీ ఉండగా, రైలు ఎక్కిన సమయంలో చాలా మంది ప్రయాణికులు ఉన్నారని, ఎంతో మంది అమ్మాయిలు కింద కూర్చుని ఉన్నారని చెప్పుకొచ్చారు. కాసేపు తన బిడ్డను ఇద్దరమూ కలసి ఆడించామని, మరో మహిళ తనకు సీట్ ఇచ్చి కిందకు దిగిపోగా, ఆ సమయంలో సన్య తమ కోచ్‌లోకి వచ్చిందని అన్నారు. అప్పటికే అలసిపోయిన తమ ఆయా కింద కూర్చోగా, కాసేపటికి మరో సీటు ఖాళీ అయినా ఆమె కింద కూర్చోవడమే బాగుందని చెప్పిందని తెలిపారు. చివరకు తాము ఎంజీ రోడ్డు స్టేషన్‌లో దిగిపోయామని, సన్య తమకు చెప్పకుండానే ఆ ఫోటో తీసిందని ఆరోపించారు. ఓ డాక్టర్‌గా ప్రజలకు సేవ చేయడమే తనకు తెలుసునని, తన ఇంటిలో చాలా రోజుల నుంచి ఆయా పని చేస్తూ, తమతోనే ఉంటోందని గుర్తు చేసుకున్న ఆమె, తన అనుమతి లేకుండా ఆమె ఓ ఫోటో తీయడం, వాస్తవాలు తెలుసుకోకుండా మరో జర్నలిస్ట్ కథనం రాయడం సరి కాదని మండిపడ్డారు.

బీజేపీకి వోటు వేయం



ఇటార్సీ : బీజేపీకి వోటు వేయబో మని విద్యార్థులతో ఉపాధ్యాయులు ప్రమాణం చేయించిన ఘటన మధ్య ప్రదేశ్‌లో చోటు చేసుకుంది. ఇటార్సీ లోని విజయలక్ష్మి ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ఉపాధ్యాయులు ఆన్‌లైన్ పరీక్షలను నిలిపివేసే వరకూ రానున్న లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి వోటు వేయబోమని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. దీనికి సంబంధించిన వీడియో రాష్ట్రంలో పెను దుమారం రేపింది. బీజేపీ కార్యకర్తలు, వాలంటీర్లకు ఏ రకంగానూ సహకరించబోమని, రానున్న 24 గంటల్లో ప్రతి ఒక్కరూ మరో ముగ్గురితో ఇలాంటి ప్రతిజ్ఞ చేయిం చాలని ఈ వీడియోలో విద్యార్థులు ప్రతిన బూనుతూ కనిపించడం గమనార్హం. ఈ నెల 26 రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుంది. కాగా, ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించడం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న క్రమంలో ఈ వీడియో బహిర్గతమైంది.

టీ20 సీరీస్‌కు భారత జట్టు ఎంపిక


ముంబై : దక్షిణాఫ్రికాతో జరగనున్న మూడు టీ20 మ్యాచ్‌ల సీరీస్‌కు భారత జట్టు ఎంపికైంది. చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ నేతృత్వంలో సమావేశమైన సెలక్షన్ కమిటీ ఈ మేరకు జట్టును ప్రకటించింది. ఫిబ్రవరి 18, 21, 24 తేదీల్లో మ్యాచ్‌లు జరగనున్నాయి. ఫిబ్రవర్ 1 నుంచి ఇరు జట్ల మధ్య ఆరు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. ఇందుకోసం వన్డే జట్టు ఇప్పటికే దక్షిణాఫ్రికా చేరుకుంది. మూడు టెస్టుల సిరీస్‌ను దక్షిణాఫ్రికా 2–1 తేడాతో గెలుపొందిన సంగతి తెలిసిందే. తొలి రెండు టెస్టుల్లోనూ పరాజయం పాలైన టీమిండియా.. మూడో టెస్టులో అన్ని రంగాల్లో ప్రతిభ కనబర్చి 63 పరుగుల తేడాతో ఆతిథ్య జట్టుపై గెలుపొందింది. వన్డే సిరీస్ ముందు ఈ విజయం టీమిండియాకు ఉత్సాన్నిచ్చింది తెలిసిందే.

భారత జట్టు వివరాలు : విరాట్ కోహ్లి (కెప్టెన్), రోహిత్‌శర్మ (వైస్ కెప్టెన్), శిఖర్ ధావన్, ధోని, కేఎల్ రాహుల్, సురేశ్ రైనా, దినేశ్ కార్తీక్, హార్దిక్ పాండ్యా, మనీష్ పాండే, అక్షర్ పటేల్, చాహల్, కుల్దీప్ యాదవ్, భువనేశ్వర్ కుమార్, జస్‌ప్రీత్ బుమ్రా, జయదేవ్ ఉనద్కత్, శార్దుల్ థాకూర్.



ఫెడరర్‌కే ఆస్ట్రేలియా ఓపెన్

మెల్‌బోర్న్ : స్విట్జర్లాండ్ టెన్నిస్ స్టార్, డిఫెండింగ్ చాంపియన్ రోజర్ ఫెడరర్ ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ కైవసం చేసుకున్నాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో క్రొయేషియాకు చెందిన ఆరోసీడ్ మారిన్ సిలిచ్‌పై 6–2, 6–7 (5/7), 6–3, 3–6, 6–1తో గెలిపొందాడు. హోరాహోరిగా సాగిన ఈ మ్యాచ్‌లో ఫెడరరే పైచేయి సాధించాడు. ఈ విజయంతో కెరీర్‌లో 20వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ గెలుచుకున్నాడు. ఇక 30వ గ్రాండ్ స్లామ్ ఫైనల్ ఆడిన ఫెడరర్ 6 ఆస్ట్రేలియా ఓపెన్ టైటిళ్లు గెలుచుకొని నోవాక్ జొకోవిక్, ఆస్ట్రేలియన్ గ్రేటర్ రాయ్ ఎమెర్సన్ల సరసన అగ్రస్థానంలో నిలిచాడు. సెమీఫైనల్లో ఫెడరర్ దక్షిణకొరియా ప్లేయర్ చుంగ్‌యాన్‌పై గెలిచి ఫైనల్‌కి చేరిన విషయం తెలిసిందే. ఈ విజయంతో ఫెదరర్ ఖాతాలో 20వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ వచ్చి చేరినట్లైంది. ఇప్పటి వరకు ఆరు ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్‌లను ఫెదరర్ గెలుచుకున్నాడు. అంతకు ముందు 2004, 2006, 2007, 2010, 2017 సీజన్లలో కూడా ఛాంపియన్‌గా నిలిచాడు.



అత్యధిక ధర పలికిన భారత ఆటగాడు

జయదేవ్ ఉనద్కట్

- ఈ సీజన్‌లో అత్యధిక రేట్ పొందిన రెండో ఆటగాడుగా రికార్డు
- అత్యధిక ధరకు అమ్ముడుపోయిన ఆటగాడు బెన్ స్టోక్స్



బెంగళూరు : రెండో రోజు ఐపీఎల్ వేలంలో భాగంగా... ఆదివారం జరిగిన వేలంలో జయదేవ్ ఉనద్కత్ ఇప్పటి వరకూ వేలంలో అత్యధిక ధర పలికిన భారత ఆటగాడిగా నిలిచాడు. ఉనద్కత్‌ను కొనుగోలు చేసేందుకు పంజాబ్, చెన్నై సూపర్ కింగ్స్ పోటీపడ్డాయి. కానీ చివరికి అతడిని రాజస్థాన్ రాయల్స్ రూ. 11.50కోట్లు వెచ్చించి కొనుగోలు చేసింది. ఉనద్కత్ ప్రారంభ ధర రూ. 1.50కోట్లు. ఇప్పటి వరకూ ఈ ఐపీఎల్ మొత్తంలో అత్యంత ధర పలికిన ఆటగాళ్లలో ఉనద్కత్ రెండో స్థానంలో నిలిచాడు. తొలి రోజు జరిగిన వేలంలో బెన్ స్టోక్స్ రూ. 12.50 కోట్లు పలికాడు. 16 ఏళ్ల అఫ్గాన్ స్పిన్నర్ ముజీబ్ జర్దాన్‌ను రూ. 4 కోట్లు పెట్టి కింగ్స్ ఎలెవన్ పంజాబ్ సొంతం చేసుకుంది. అతడి ప్రారంభ ధర రూ. 50 లక్షలు. ఇక హైదరాబాద్ కుర్రాడు మహమ్మద్ సిరాజ్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ రూ. 2.60 కోట్లకు కొనుగోలు చేసుకుంది. అతడి బేస్ ప్రైజ్ రూ. కోటి. సిరాజ్‌ను సొంతం చేసుకునేందుకు కోల్‌కతా, చెన్నై పోటీ పడినప్ప టికీ.. చివరికి ఆర్‌సీబీ సొంతం చేసుకుంది. ప్రజ్ఞాన్ ఓజాను కొనుగోలు చేసేందుకు ఏ ఫ్రాంచైజీ ముందుకు రాలేదు.

ఐపీఎల్‌కు ఎంపికైన నేపాల్ యువ సంచలనం

ఐపీఎల్ కాంట్రాక్టు దక్కించుకున్న నేపాల్ తొలి క్రికెటర్‌గా యువ ఆటగాడు సందీప్ లామిచానె రికార్డు దక్కించుకున్నాడు. రెండో రోజు జరుగుతున్న ఆటగాళ్ల వేలంలో కనీస ధర రూ. 20 లక్షలకు అతడిని ఢిల్లీ దక్కించు కుంది. 17 ఏళ్ల ఈ లెగ్ స్పిన్నర్ 2016 అండర్–19 ప్రపంచకప్‌లో తన సంచలన బౌలింగ్‌తో నేపాల్‌ను ఎనిమిదో స్థానంలో నిలిపాడు. 6 ఇన్నింగ్సుల్లో 17 సగటుతో 4.67 ఎకానమీతో 14 వికెట్లు తీశాడు. టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. అప్పుడు జరిగిన రెండు వార్మప్ మ్యాచుల్లో సందీప్ 5 వికెట్లు తీశాడు. ఇక న్యూజిలాండ్‌పై 32 పరుగుల తేడాతో విజయం సాధించిన జట్టులో అతడు సభ్యుడు. ఆ తర్వాత ఐర్లాండ్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో ఏకంగా హ్యాట్రిక్ సాధించి రాత్రికి రాత సంచలనంగా మారాడు. అండర్–19 ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ ఘనత సాధించిన ఐదో ఆటగాడిగా నిలిచాడు. మళ్లీ ఐర్లాండ్‌తోనే జరిగిన వర్గీకరణ పోరులో ఐదు వికెట్లు తీసి జట్టును గెలిపించాడు. సందీప్ ప్రదర్శనకు ముగ్ధుడైన ఆసీస్ మాజీ సారథి మైకేల్ క్లార్క్ అతడిని హాంకాంగ్ టీ20 బ్లిట్జ్‌లో కౌలూన్ కాంటూన్స్ తరవున ఆడించాడు. మళ్లీ ఆస్ట్రేలియాలో జరిగిన న్యూసౌత్ వేల్స్ ప్రీమియర్ క్రికెట్ సీజన్‌లో వెస్ట్రన్ సబర్బ్స్ జట్టులోకి ఆహ్వానించాడు. తండ్రి భారతీయ రైల్వేలో పనిచేసినప్పుడు సందీప్ రెండుమూడేళ్లు భారత్‌లో గడిపాడు.



షబాజ్ నదీమ్ 3.2కోట్లు

రెండో రోజు ఉత్కంఠగా ప్రారంభమైన ఐపీఎల్ 11వ సీజన్ కోసం నిర్వహించిన వేలంలో షబాజ్ నదీమ్‌ను ఢిల్లీ డేర్‌డెవిల్స్ రూ. 3.2కోట్ల వెచ్చింది అతడిని సొంతం చేసుకుంది. గతేడాది కూడా నదీమ్‌ను డేర్‌డెవిల్స్ కొనుగోలు చేసింది. అద్భుత ప్రదర్శనను దృష్టిలో ఉంచుకొని మళ్లీ అతడిని కొనుగోలు చేసేందుకు మొగ్గుచూపింది. సాయికిషోర్ రవి శ్రీనివాసన్, తేజన్ బరోకా, జే.సుచిత్‌ను కొనుగోలు చేసేందుకు ఎవరూ ఆసక్తి చూపించలేదు. ఇక గతేడాది ముంబయి తరవున ఆడిన 29ఏళ్ల గౌతమ్ కృష్ణప్ప మంచి ధర పలికాడు. రూ. 6.2కోట్లు వెచ్చించి రాజస్థాన్ అతడిని కొనుగోలు చేసింది. రైజింగ్ పూణె తరవున రవిచంద్రన్ అశ్విన్‌తో పాటు ఆడిన మురుగన్ అశ్విన్‌ను ఈ ఏడాది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ రూ. 2.2కోట్లకు సొంతం చేసుకుంది. అతడి ఆరంభ ధర రూ. 20లక్షలు. మరో ఆటగాడు ఎవిన్ లూయిస్‌ను ముంబయి ఇండియన్స్ రూ. 3.2కోట్లకు కొనుగోలు చేసింది. ముంబయి ఓపెనర్ సౌరభ్ తివారిని రూ. 80 లక్షలకు ముంబయి ఇండియన్స్ సొంతం చేసుకుంది.

అత్యధిక ధర పలికిన ఆటగాళ్ల జాబితా	
బెన్ స్టోక్స్	(రూ. 12.50కోట్లు)
జయదేవ్ ఉనద్కత్	(రూ. 11.50కోట్లు)
మనీష్ పాండే	(రూ. 11కోట్లు)
కేఎల్ రాహుల్	(రూ. 11కోట్లు)
క్రిస్ లిన్	(రూ. 9.60కోట్లు)
స్టార్క్	(రూ. 9.40కోట్లు)
మాక్స్‌వెల్	(రూ. 9కోట్లు)



నాకల నిజమైంది : వాషింగ్టన్ సుంధర్

మహేంద్రసింగ్ ధోని, కెప్టెన్ స్టీవ్‌స్మిత్‌లను మెప్పించిన తమిళ యువకెరటం, స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ ఈ ఏడు వేలంలో రూ. 3.3 కోట్లు పలికాడు. ఈ ధరకు రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు సుంధర్‌ను సొంతం చేసుకుంది. ఈ తరుణంలో కెప్టెన్ విరాట్ కోహ్లి, దక్షిణాఫ్రికా ఆటగాడు ఏబీ డివిలియర్స్‌తో కలిసి ఆడాలనే తన కల నేరవేరిందని ఈ యంగ్ క్రికెటర్ ఆనందం వ్యక్తం చేశాడు. "నన్ను ఆర్‌సీబీ ఎంచుకోవడం ఆనందం కలిగించింది. నేను విరాట్ కోహ్లికి, ఏబీ డివిలియర్స్‌కు పెద్ద అభిమానిని. గతేడాది రైజింగ్‌పుణే తరుపున ధోనితో కలిసి ఆడటం ఇప్పుడు ఈ లెజెండ్స్‌తో ఆడే అవకాశం రావడం వెలకట్టలేని అనుభవం" అని వాషింగ్టన్ సుందర్ తెలిపాడు. ధోని దగ్గర నేర్చుకున్న మెళుకువలు ఆర్సీబీ జట్టుకు ఎంపిక చేశాయని, ఈ జట్టులో సైతం సీనియర్ ప్లేయర్ల ఆటను దగ్గర నుంచి చూసి మరింత నేర్చుకుంటున్నాని ఈ 18 ఏళ్ల యువస్పిన్నర్ చెప్పుకొచ్చాడు. తన లక్ష్యం మాత్రం భారత జట్టులో చోటు సంపాదించుకోవడమేనని, ఇందుకోసం వచ్చిన ప్రతి అవకాశాన్నిసద్వినియోగం చేసుకుంటానన్నాడు. ఇక సుంధర్ అత్యధిక ధర పలకడంపై అతని తండ్రి ఆనందం వ్యక్తం చేశారు. యువక్రికెటర్లకు ఐపీఎల్ చక్కని వేదికని, సుంధర్‌లాంటి క్రికెటర్లకు తమ టాలెంట్ నిరూపించుకోవాడనికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

రన్నరప్‌గా సైనా

ప్రపంచ నంబర్-1 క్రీడాకారిణి తై జు యింగ్ చేతిలో ఓటమి



జకార్తా : ఇండోనేషియా ఓపెన్ ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ ఓటమి పాలైంది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్స్‌లో సైనా ప్రపంచ నంబర్‌వన్ తై జు యింగ్ చేతిలో 21–9, 21–13 తేడాతో ఓటమి పాలై టైటిల్‌ను చేజార్చుకుంది. తొలి గేమ్ నుంచి ఆధిక్యం ప్రదర్శించిన తై జు చివరి వరకూ అదే జోరును కొనసాగించింది. తై జు ఇండోనేషియా మాస్టర్స్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ టైటిల్‌ను గెలుచుకున్న తొలి చైనీస్ తైపే క్రీడాకారిణిగా తై జు నిలిచింది.

గుంటూరులో ఉత్సాహంగా 10కె వాక్

గుంటూరు, సూర్య బ్యూరో : గుంటూరు లో 10కె వాక్ ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగింది. 10కిలోమీటర్ల నడక పోటీలో వేలాదిమంది విద్యార్థులు, వాకర్లు, నేతలు, అధికారులు పాల్గొన్నారు. అశేష జనసందోహం మధ్య కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆరోగ్యం కోసం నడక పేరుతో ఏటా నిర్వహించే 10కె వాక్‌ను కలెక్టర్ కోన శశిధర్, తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ లాంచనంగా ప్రారంభించారు. విద్యానగర్‌లోని ఎన్‌ఆర్‌ఐ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల నుంచి ప్రారంభమైన వాక్ శంకర్ విలాస్ కూడలి, హిందూ కళాశాల, కలెక్టరేట్, కంకరగుంట బ్రిడ్జి, స్తంభాల గరువు, గుజ్జనగుండ్ల మీదుగా సాగింది. అంతకుముందు ప్రభుత్వం పిలుపుమేరకు వేలాదిమంది సూర్యారాధన చేశారు. శిక్షకుల సూచనల మేరకు వివిధ సూర్యాసనాలు వేశారు. సినీసంగీత దర్శకుడు శశిప్రీతమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత విభావరి కుర్రకారును హుషారెత్తించగా విద్యార్థినులు తమ ఆటపాటలతో సందడి చేశారు. జీవితంలో వ్యాయామం భాగం కావాలన్న కలెక్టర్ వాక్ ఫర్ గుంటూరులో వేలాదిమంది నగరవాసులు పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని హర్షం వ్యక్తం చేశారు.

కృష్ణానదిలో ఉత్సాహంగా ఈత పోటీలు



విజయవాడ, సూర్య బ్యూరో : విజయవాడ ప్రకాశం బ్యారేజిలో ఈత పోటీలు ఆదివారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఆక్వా డెవిల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ పోటిలను నర్సాపురం ఎంపీ గోకరాజు గంగరాజు, విజయవాడ నగర పోలీసు కమిషనర్ గౌతం సవాగ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీల్లో రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో క్రీడాకారులు తరలివచ్చారు. 5 నుంచి 81 సంవత్సరాల పైబడిన వారంతా ఈ పోటిల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. యువతలో క్రీడా స్పూర్తి నింపడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించేందకు ఆక్వాడెవిల్స్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందని ఎంపీ గోకరాజు గంగరాజు అన్నారు. ఈ పోటీలకు అన్ని రక్షణ చర్యలు తీసుకున్నట్లు పోలీసు కమిషనర్ గౌతం సవాంగ్ తెలిపారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

వేలం ముగిసింది

- ఆటగాళ్ల జాబితా ప్రకటించిన ఐపీఎల్ కౌన్సిల్
- రెండోరోజు అత్యధిక ధర పలికిన భారత ఆటగాడుగా ఉనద్కట్

బెంగుళూరు : దేశ ఐటీ రాజధాని బెంగు ళూరులో రెండు రోజుల పాటు జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 11వ సీజన్ వేలం ఆదివారంతో ముగిసింది. కోట్లాను కోట్లుగా సాగిన ఈ వేలంలో బెన్ స్టోక్స్ అత్యధిక ధర పలికిన ఆటగాడిగా నిలిచాడు. అతన్ని రూ. 12.5 కోట్లు వెచ్చించి రాజస్థాన్ రాయల్స్ సొంతం చేసు కుంది. వేలం పూర్తి కావడంతో ఐపీఎల్- 2018 (11వ సీజన్)లో పోటీ పడనున్న మొత్తం ఎనిమిది ఫ్రాంచైజీల ఆటగాళ్ల జాబితాను ఐపీఎల్ కౌన్సిల్ ప్రకటించింది.

ఢిల్లీ డేర్ డెవిల్స్

1. రిషాబ్ పంత్ (రూ. 8 కోట్లు)
2. క్రిస్ మోరిస్ (రూ. 7.1 కోట్లు)
3. శ్రేయస్ అయ్యర్ (రూ .7 కోట్లు)
4. గ్లెన్ మాక్స్‌వెల్ (రూ. 9 కోట్లు)
5. గౌతమ్ గంభీర్ (రూ 2.8 కోట్లు)
6. జాసన్ రాయ్ (1.5 కోట్లు)
7. కోలిన్ మున్రో (రూ 1.9 కోట్లు)
8. మహ్మద్ షమీ (రూ .3 కోట్లు)
9. కగిసో రబడ (రూ 4.2 కోట్లు)
10. అమిత్ మిశ్రా (4 కోట్లు)
11. పృథ్వీ షా (రూ 1.2 కోట్లు)
12. రాహుల్ టెవాషియా (రూ .3 కోట్లు)
13. విజయ్ శంకర్ (3.2 కోట్లు)
14. హర్షల్ పటేల్ (రూ. 20 లక్షలు)
15. అవేష్ ఖాన్ (రూ. 70 లక్షలు)
16. షాబాజ్ నదీమ్ (3.2 కోట్లు)
17. డానియల్ క్రిస్టియన్ (1.5 కోట్లు)
18. జయంత్ యాదవ్ (రూ. 50 లక్షలు)
19. గుర్‌కీరత్ మన్ (75 లక్షల)
20 ట్రెంట్ బౌల్ట్ (రూ 2.2 కోట్లు)
21. మంజోత్ కల్రా (రూ. 20 లక్షలు)
22. అభిషేక్ శర్మ (రూ. 55 లక్షలు)
23. సందీప్ లామితేన్ (రూ. 20 లక్షలు)
24. నమ్యాన్ ఓజా (రూ 1.4 కోట్లు)
25. సయాన్ ఘోష్ (రూ. 20 లక్షలు)

చెన్నై సూపర్ కింగ్స్

1. ఎంఎస్ ధోనీ (రూ. 15 కోట్లు)
2. సురేష్ రైనా (11 కోట్లు)
3. రవీంద్ర జడేజా (రూ .7 కోట్లు)
4. డుప్లెస్సిస్ (రూ. 1.6 కోట్లు)
5. హర్భజన్ సింగ్ (2 కోట్లు)
6. డ్వేన్ బ్రేవో (రూ 6.4 కోట్లు)
7. షేన్ వాట్సన్ (రూ .4 కోట్లు)
8. కేదార్ జాధవ్ (రూ .7.8 కోట్లు)
9. అంబటి రాయుడు (రూ 2.2 కోట్లు)
10. ఇమ్రాన్ తాహిర్ (రూ. 1 కోట్లు)
11. కరణ్ శర్మ (రూ .5 కోట్లు)
12. శార్దుల్ ఠాకూర్ (రూ 2.6 కోట్లు)
13. జగదీసన్ నారాయణ్ (రూ. 20 లక్షలు)
14. మిట్చెల్ సాన్నర్ (రూ. 50 లక్షలు)
15. దీపక్ చహర్ (రూ. 80 లక్షలు)
16. ఆసిఫ్ కెఎం (రూ. 40 లక్షలు)
17. లుంగీ ఎంగిడి (రూ. 50 లక్షలు)
18. కనిష్క్ సేథ్ (రూ. 20 లక్షలు)
19. ధ్రువ్ షోరీ (రూ. 20 లక్షలు)
20. మురళీ విజయ్ (రూ .2 కోట్లు)
21. సామ్ బిల్లింగ్స్ (రూ. 1 కోట్లు)
22. మార్క్ వుడ్ (1.5 కోట్లు)
23. షిటిజ్ శర్మ (రూ. 20 లక్షలు)
24. మవున్ సింగ్ (రూ. 20 లక్షలు)
25. చైతన్య బిష్ణోయి (రూ. 20 లక్షలు)

ముంబై ఇండియన్స్

1. రోహిత్ శర్మ (రూ. 15 కోట్లు)
2. హర్థిక్ పాండ్య (రూ 11 కోట్లు)
3. బుమ్రా (7 కోట్లు)
4. కిరోన్ పొలార్డ్ (5.4 కోట్లు)
5. ముస్తాఫిజుర్ రెహమాన్(2.2 కోట్లు)
6. పాట్ కమిన్స్ (రూ 5.4 కోట్లు)
7. సూర్య కుమార్ యాదవ్ (3.2 కోట్లు)
8. కృనాల్ పాండ్య (రూ .8.8 కోట్లు)
9. ఇషాన్ కిషన్ (రూ 6.2 కోట్లు)
10. రాహుల్ చహర్ (రూ 1.9 కోట్లు)
11. ఎవిన్ లెవిస్ (రూ 3.8 కోట్లు)
12. సౌరబ్ తివారీ (రూ. 80 లక్షలు)
13. బెన్ కట్టింగ్ (2.2 కోట్లు)
14. ప్రదీప్ సంగ్వాన్ (1.5 కోట్లు)
15. డుమిని (రూ. 1 కోట్లు)
16. జాసన్ బెహ్రెండోర్ఫ్ (రూ. 1.5 కోట్లు)
17. తాజిందర్ ధిల్లాన్ (రూ. 55 లక్షలు)
18. శరద్ లంబా (రూ. 20 లక్షలు)
19. సిద్దాష్ లాడ్ (రూ. 20 లక్షలు)
20. ఆదిత్య తారే (రూ. 20 లక్షలు)
21. మయంక్ మార్కండే (రూ. 20 లక్షలు)
22. అకిలా దానంజయ (రూ. 50 లక్షలు)
23. అనుకుల్ రాయ్ (రూ. 20 లక్షలు)
24. మొహ్సిన్ ఖాన్ (రూ. 20 లక్షలు)
25. నితీష్ దినేన్ (రూ. 20 లక్షలు)

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

1. విరాట్ కోహ్లీ (రూ .17 కోట్లు)
2. ఏబీ డివీలియర్స్ (రూ 11 కోట్లు)
3. సర్ఫరాజ్ ఖాన్ (రూ .1.75 కోట్లు)
4. బ్రెండన్ మెకలమ్ (రూ .3.6 కోట్లు)
5. క్రిస్ వోక్స్ (రూ 7.4 కోట్లు)
6. కోలిన్ గ్రాండ్హోమ్ (రూ. 2.2 కోట్లు)
7. మోయిన్ అలీ (రూ 1.7 కోట్లు)
8. డి కాక్ (రూ 2.8 కోట్లు)
9. ఉమేష్ యాదవ్ (రూ 4.2 కోట్లు)
10. చాహల్ (రూ .6 కోట్లు)
11. వోరా (రూ. 1.1 కోట్లు)
12. కుల్వంత్ ఖేజ్రోలియా (రూ. 85 లక్షలు)
13. అనుకేట్ చౌదరి (రూ. 30 లక్షలు)
14. నవదీప్ సైని (రూ .3 కోట్లు)
15. మురుగన్ అశ్విన్ (2.2 కోట్లు)
16. మండిప్ సింగ్ (రూ 1.4 కోట్లు)
17. వాషింగ్టన్ సుందర్ (3.2 కోట్లు)
18. పవన్ నేగీ (రూ. 1 కోట్లు)
19. మొహమ్మద్ సిరాజ్(2.6 కోట్లు)
20. నాథన్ కౌల్టర్ నైల్ (రూ 2.2 కోట్లు)
21. అనిరుధ్ జోషి (రూ. 20 లక్షలు)
22. పార్థివ్ పటేల్ (రూ 1.7 కోట్లు)
23. టిమ్ సౌథీ (రూ. 1 కోట్లు)
24. పవన్ దేశ్‌పాండే (రూ. 20 లక్షలు)

సన్‌రైజర్స్ హైదరాబాద్

1. డేవిడ్ వార్నర్ (రూ. 12 కోట్లు)
2. భువనేశ్వర్ కుమార్ (రూ. 8.5 కోట్లు)
3. శిఖర్ ధావన్ (రూ .5.2 కోట్లు)
4. షకీబ్ అల్ హసన్ (రూ .2 కోట్లు)
5. కేన్ విలియమ్సన్ (రూ .3 కోట్లు)
6. కార్లోస్ బ్రాత్‌వైట్ (రూ .2 కోట్లు)
7. యూసఫ్ పఠాన్ (రూ 1.9 కోట్లు)
8. మనీశ్ పాండే (రూ 11 కోట్లు)
9. వృాఎద్ధిమాన్ సాహా (రూ .5 కోట్లు)
10. రషీద్ ఖాన్ (రూ 9 కోట్లు)
11. రికీ భుయ్ (రూ. 20 లక్షలు)
12. దీపక్ హుడా (రూ .3 కోట్లు)
13. సిద్దార్థ్ కౌల్ (రూ 3.8 కోట్లు)
14. టి నటరాజన్ (రూ. 40 లక్షలు)
15. బాసిల్ థంపీ (రూ. 95 లక్షలు)
16. సయ్యద్ ఖలీల్ (రూ. 3 కోట్లు)
17. మహ్మద్ నబీ (రూ. 1 కోట్లు)
18. సందీప్ శర్మ (రూ .3 కోట్లు)
19. సచిన్ బేబీ (రూ. 20 లక్షలు)
20. క్రిస్ జోర్డాన్ (రూ. 1 కోట్లు)
21. బిల్లీ స్టాన్లేక్ (రూ. 50 లక్షలు)
22. తాన్మా అగర్వాల్ (రూ. 20 లక్షలు)
23. శ్రీవత్స్ గోస్వామి (రూ. 1 కోట్లు)
24. బిపుల్ శర్మ (రూ. 20 లక్షలు)
25. మొహిద్దీ హసన్ (రూ. 20 లక్షలు)

కోల్‌కతా నైట్ రైడర్స్

1. సునీల్ నరైన్ (రూ. 8.5 కోట్లు)
2. రస్సెల్ (రూ .7 కోట్లు)
3. మిచెల్ స్టార్క్ (రూ 9.4 కోట్లు)
4. క్రిస్ లిన్ (రూ 9.6 కోట్లు)
5. దినేష్ కార్తీక్ (రూ 7.4 కోట్లు)
6. రాబిన్ ఉతప్ప (రూ. 6.4 కోట్లు)
7. పియుష్ చావ్లా (రూ. 4.2 కోట్లు)
8. కుల్దీప్ యాదవ్ (రూ. 5.8 కోట్లు)
9. షబ్మాన్ గిల్ (రూ 1.8 కోట్లు)
10. ఇషాంగ్ జగ్గి (రూ. 20 లక్షలు)
11. నితీష్ రాణా (3.4 కోట్లు)
12. కమలేష్ నగర్‌కోటి (3.2 కోట్లు)
13. వినయ్ కుమార్ (రూ. 1 కోట్లు)
14. అపూర్వ వాంఖడే (రూ. 20 లక్షలు)
15. రింకు సింగ్ (రూ. 80 లక్షలు)
16. శివమ్ మావి (రూ .3 కోట్లు)
17. కామెరాన్ డెల్పోర్ట్ (రూ. 30 లక్షలు)
18. మిచెల్ జాన్సన్ (రూ .2 కోట్లు)
19. జావోన్ సీర్లెస్ (రూ. 30 లక్షలు)

రాజస్థాన్ రాయల్స్

1. స్టీవ్ స్మిత్ (రూ. 12 కోట్లు)
2. బెన్ స్టోక్స్ (రూ .12.5 కోట్లు)
3. అజింక్య రహానే (రూ. 4 కోట్లు)
4. స్టువర్ట్ బిన్నీ (రూ .50 లక్షలు)
5. సంజు శాంసన్ (రూ 8 కోట్లు)
6. జోస్ బట్లర్ (రూ 4.4 కోట్లు)
7. రాహుల్ త్రిపాఠి (రూ. 3.4 కోట్లు)
8. డి'ఆర్సీ షార్ట్ (రూ. 4 కోట్లు)
9. జోఫ్రా ఆర్చర్ (రూ. 7.2 కోట్లు)
10. గౌతం కృష్ణప్ప (రూ. 6.2 కోట్లు)
11. ధవల్ కులకర్ణి (రూ. 75 లక్షలు)
12. జయదేవ్ ఉనాద్కట్ (రూ. 11.5 కోట్లు)
13. అంకిత్ శర్మ (రూ. 20 లక్షలు)
14. అయూరీత్ సింగ్ (రూ. 30 లక్షలు)
15. జహీర్ ఖాన్ పాకిన్(రూ. 60 లక్షలు)
16. శ్రేయస్ గోపాల్ (రూ. 20 లక్షలు)
17. ప్రశాంత్ చోప్రా (రూ. 20 లక్షలు)
18. బెన్ లాఫ్లిన్ (రూ. 50 లక్షలు)
19. మహీపాల్ లోమ్రోర్ (రూ. 20 లక్షలు)
20. జతిన్ సక్సేనా (రూ. 20 లక్షలు)
21. ఆర్యమన్ విక్రమ్ (రూ. 30 లక్షలు)
22. ధ్మంట చమేరా (రూ. 50 లక్షలు)
23. సుధేషన్ మిధూన్(రూ. 20 లక్షలు)

కింగ్స్ ఎలెవన్ పంజాబ్

1. అక్షర్ పటేల్ (రూ. 12.5 కోట్లు)
2. అశ్విన్ (రూ 7.6 కోట్లు)
3. యువరాజ్ సింగ్ (రూ. 2 కోట్లు)
4. కరుణ్ నాయర్ (రూ. 5.6 కోట్లు)
5. కేఎల్ రాహుల్ (రూ. 11 కోట్లు)
6. డేవిడ్ మిల్లర్ (రూ. 3 కోట్లు)
7. ఆరోన్ ఫించ్ (రూ. 6.2 కోట్లు)
8. మార్కస్ స్టోనియస్ (రూ .6.2 కోట్లు)
9. మయంక్ అగర్వాల్(రూ. 1 కోట్లు)
10. అంకిత్ సింగ్ రాజ్‌పుత్ (రూ .3 కోట్లు)
11. మనోజ్ తివారీ (రూ. 1 కోట్లు)
12. మోహిత్ శర్మ (రూ. 2.4 కోట్లు)
13. ముజీబ్ జద్రన్ (రూ. 4 కోట్లు)
14. బరీందర్ శ్రాన్ (రూ 2.2 కోట్లు)
15. ఆంద్రూ టై (రూ .7.2 కోట్లు)
16. ఆకాష్దీప్ నాథ్ (రూ. 1 కోట్లు)
17. బెన్ ద్వార్షుయిస్ (రూ 1.4 కోట్లు)
18. పర్దీప్ సాహు (రూ. 20 లక్షలు)
19. మయంక్ దగర్ (రూ. 20 లక్షలు)
20. క్రిస్ గేల్ (రూ .2 కోట్లు)
21. మంజూర్ ధర్ (రూ. 20 లక్షలు)

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.